www.andhrajyothy.com

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY

కరీంనగర్

16

సోమవారం ○ 21-8-2017





'జిల్లా అభివృద్ధికి ప్రణాళికలు రూపొందిస్తున్నాం.. విద్యా, వైద్య, .పరిశ్రమల రంగాల్లో ప్రగతి సాధిస్తాం.. జిల్లా ప్రధాన ఆసుపత్రిలో డీఎన్‌బీ (పీజీ) కోర్సును త్వరలో ప్రారంభించనున్నాం.. మానేరు రివర్ ఫ్రంట్ వద్ద ఐటీ టవర్ నిర్మించి ఇంక్యుబేషన్ సెంటర్‌ను నెలకొల్పుతాం... ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వం రూ. 25 కోట్ల ప్రతిపాదనలకు ఆమోదం తెలిపింది.. రుక్మాపూర్‌లోని ప్రభుత్వ స్థలంలో వ్యవసాయాధారిత పరిశ్రమలు నెలకొల్పుతాం.. ఎల్ఎండీలోని కేంద్రీయ విద్యాలయంలోని ఖాళీలను భర్తీ చేస్తాం'... అని కరీంనగర్ ఎంపీ బి వినోద్‌కుమార్ అన్నారు.. ఆయన 'ఆంధ్రజ్యోతి'తో మాట్లాడుతూ పలు విషయాలు వెల్లడించారు..

అభివృద్ధికి బాటలు..

- రూ. 1.33 కోట్లతో ఆయుష్ భవన నిర్మాణం
- కరీంనగర్ ఆసుపత్రిలో త్వరలో డీఎన్‌బీ కోర్సు మంజూరు
- సిరిసిల్లలో సీఎంతో అపరల్ పార్కుకు శంకుస్థాపన
- నర్మాలలో ఫుడ్ ప్రాసెసింగ్ కేంద్రం
- ఐటీ పార్కుకోసం అమెరికా వెళ్తున్నాం
- రుక్మాపూర్‌లో వ్యవసాయాధారిత పరిశ్రమలు
- 'ఆంధ్రజ్యోతి'తో ఎంపీ బి వినోద్ కుమార్

- ఆంధ్రజ్యోతి ప్రతినిధి,కరీంనగర్

6

విద్యార్థులు సామాజిక శాస్త్రవేత్తలుగా ఎదగాలి..

- 'పది'లో జిల్లాను ప్రథమ స్థానంలో నిలుపాలి
- సివిల్ సర్వీసెస్ వైపు అడుగులు వేయాలి
- రాష్ట్ర ఆర్థిక, పౌర సరఫరాల శాఖ మంత్రి ఈటల రాజేందర్

-కరీంనగర్ టౌన్




విద్యార్థినికి ప్రశంసా పత్రం అందజేస్తున్న మంత్రి ఈటల రాజేందర్

16

కార్పొరేషన్ అభివృద్ధికి ముఖ్యమంత్రి మంజూరు చేసి వంద కోట్ల రూపాయల పనులను ప్రభుత్వం ఇతర శాఖలకు మళ్లించింది.. ఈ విషయంపై కార్పొరేటర్లు ఆగ్రహం వ్యక్తం చేశారు.. పార్టీలకతీతంగా ఒక్కతాటిపైకి వచ్చి సమావేశమై ప్రభుత్వానికి తమ నిరసన తెలపాలని నిర్ణయించారు.. ఈ ఐక్యత ఎన్నోరోజులు కొనసాగలేదు.. ఆదివారం టీఆర్ఎస్‌కు చెందిన కొందరు కార్పొరేటర్లు ఎంపీ, ఎమ్మెల్యేతో వేర్వేరుగా సమావేశమయ్యారు.. ఈ సమావేశాలకు ప్రతిపక్షాలకు చెందిన కార్పొరేటర్లు హాజరు కాలేదు.. దీంతో కార్పొరేటర్ల మధ్య సఖ్యత దెబ్బతిన్నది.. ఎమ్మెల్యేతో సమావేశమైన టీఆర్ఎస్ కార్పొరేటర్లు కూడా రెండు వర్గాలుగా చీలిపోయి వాగ్వాదానికి దిగినట్లు సమాచారం.

ఎవరికి వారే..



- మూన్నాళ్ల ముచ్చటగా కార్పొరేటర్ల ఐక్యత
- ఎంపీ, ఎమ్మెల్యేను కలిసిన టీఆర్ఎస్ కార్పొరేటర్లు
- కాంగ్రెస్, బీజేపీ కార్పొరేటర్ల దూరం
- భగ్గుమన్న విభేదాలు

- కరీంనగర్ టౌన్





2

బీజేవైఎం ఆధ్వర్యంలో

ఖేల్ భారత్ క్రీడా పోటీలు

- ప్రారంభించిన బీజేపీ జిల్లా అధ్యక్షుడు కొత్త శ్రీనివాస్‌రెడ్డి
- పాల్గొన్న 32 జట్లు

- కరీంనగర్ స్పోర్ట్స్



క్రీడాకారులతో కబడ్డీ ఆడుతున్న శ్రీనివాస్ రెడ్డి

2

ఎవరికి వారే..



కరీంనగర్ టౌన్: కరీంనగర్ నగర అభివృద్ధికి సీఎం కేసీఆర్ ప్రకటించిన వంద కోట్ల రూపాయలను కార్పొరేషన్‌కు ఇవ్వకుండా ఇతరశాఖలకు మళ్లించడాన్ని నిరసిస్తూ అన్ని పార్టీల ఎమ్మెల్యేలు ఏకమయ్యారు. కాని రెండు రోజులకే ఐక్యత దెబ్బతిన్నది.. ఎవరికి వారుగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అంతకుముందు జెండాలు, ఎజెండాలను పక్కన బెట్టి టీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ,ఎంఐఎం కార్పొరేటర్లు ఆత్మగౌరవ సమావేశాన్ని ఏర్పాటు చేసుకొని ప్రభుత్వ నిర్ణయంపై అసంతృప్తిని వ్యక్తం చేశారు.

● ఎంపీ, ఎమ్మెల్యేను కలిసిన టీఆర్ఎస్ కార్పొరేటర్లు

ఆదివారం ఉదయం టీఆర్ఎస్, ఎంఐఎం పార్టీలకు చెందిన 21 మంది కార్పొరేటర్లు, మహిళా కార్పొరేటర్ల భర్తలు, కుమారులు ఎంపీ వినోద్‌కుమార్‌ను ఆయన నివాసంలో కలిశారు. కార్పొరేషన్‌కు కేటాయించిన 20 కోట్ల రూపాయల టెండర్లను నిర్వహించిన తర్వాత వాటిని కూడా ఎలా మళ్లిస్తారని ప్రశ్నించారు. ఉద్యమ సమయంలోనే కాకుండా పార్టీకి వెన్నుదన్నుగా ఉంటూ ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తున్న తమతో కనీసం చర్చించకుండా 100 కోట్ల రూపాయలను ఇతర శాఖలకు మళ్లించడం తమ ఆత్మగౌరవాన్ని దెబ్బతీయడమేనని వారు తెలిపారు. 100 కోట్ల రూపాయలను తిరిగి కార్పొరేషన్‌కు మళ్లిస్తే ప్రజల్లో తమకు కొంతైనా గౌరవం పెరుగుతుందని, దీనితో పార్టీకి కూడా మేలు జరుగుతుందని అన్నారు. టెండర్లు నిర్వహించిన 20 కోట్లను కార్పొరేషన్‌కు ఇప్పిస్తానని, వచ్చే వంద కోట్ల రూపాయలను కార్పొరేషన్‌కు ఇప్పించి మీ ద్వారా పనులు చేయించేందుకు మంత్రి, ముఖ్యమంత్రిని ఒప్పిస్తానని ఎంపీ హామీ ఇచ్చినట్లు తెలిసింది. అనంతరం ఎమ్మెల్యే గంగుల కమలాకర్‌ను కలిసి విబేధాలు లేకుండా మేయర్‌తో కలిసి ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేయాలని కార్పొరేటర్లు కోరడంతో ఆయన సాయంత్రం మీసేవ కార్యాలయంలో మేయర్ సర్దార్ రవీందర్‌సింగ్‌తోపాటు అధికార పార్టీ కార్పొరేటర్లతో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు.

ఈ సందర్భంగా వంద కోట్ల రూపాయల మళ్లింపుతోపాటు, టెండర్లు నిర్వహించిన 20 కోట్లను కూడా రద్దు చేయించడంపై కొంతమంది కార్పొరేటర్లు అసంతృప్తిని వ్యక్తం చేసినట్లు తెలిసింది. కార్పొరేటర్ల గౌరవానికి భంగం కలుగకుండా చూస్తానని, టెండర్లు నిర్వహించిన 20 కోట్లను పనులు రద్దు కావని, వచ్చే 100 కోట్ల రూపాయలు కూడా నగరపాలక సంస్థతోపాటు ఇతరశాఖలకు అప్పగించినా కార్పొరేటర్ల భాగస్వామ్యంతో పనులు జరిగేలా చర్యలు తీసుకొని కార్పొరేటర్ల గౌరవాన్ని పెంచుతానని ఎమ్మెల్యే హామీ ఇచ్చినట్లు తెలిసింది. అభివృద్ధి పనులు పూర్తయితే ప్రతిపక్షాలకు తిరిగి స్థానం ఉండదనే భయంతో మన మధ్య చీలిక తెచ్చేందుకు చేసే ఉచ్చులో పడకూడదని, విబేధాలకు తావులేకుండా కలిసికట్టుగా నగర అభివృద్ధికి పాటుపడదామని ఎమ్మెల్యే, మేయర్‌లు సూచించినట్లు తెలిసింది.కాగా, ఎంపీ, ఎమ్మెల్యే, మేయర్ హామీతో కార్పొరేటర్లు కాస్తా ఊరట చెందారు.

● సగం మంది కార్పొరేటర్లు సమావేశాలకు దూరం

ఎంపీ వినోద్‌కుమార్‌ను కలిసేందుకు ఎంపీ, ఎమ్మెల్యే నివాసాలకు రావాలంటూ అధికార పార్టీకి చెందిన ఒకరిద్దరు కార్పొరేటర్లు టీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ, ఎంఐఎం కార్పొరేటర్లకు ఫోన్ చేసి ఆహ్వానించగా 50 మంది కార్పొరేటర్లలో కేవలం 21 మంది మాత్రమే ఎంపీ నివాసానికి చేరుకున్నారు. సాయంత్రం ఎమ్మెల్యే కార్యాలయం మీసేవలో ఏర్పాటు చేసిన సమావేశానికి 24 మంది టీఆర్ఎస్ కార్పొరేటర్లు మాత్రమే హాజరయ్యారు.ఎంపీ, ఎమ్మెల్యే నివాసానికి 50 మంది కార్పొరేటర్లలో సగం మంది కూడా రాకపోవడంపై వారి ఐక్యత మూన్నాళ్ళ ముచ్చటేనా అనే చర్చకు తావు ఇచ్చింది. శుక్రవారం రాత్రి నగరపాలక సంస్థ కార్యాలయంలో ఆల్‌పార్టీ కార్పొరేటర్లు ఏర్పాటు చేసుకున్న ఆత్మగౌరవ సమావేశానికి టీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ, ఎంఐఎం పార్టీలకు చెందిన 37 మంది కార్పొరేటర్లు, మహిళా కార్పొరేటర్ల భర్తలు, కొడుకులు హాజరయాయరు. ఎంపీ, ఎమ్మెల్యేలను అందరూ కలువాలని నిర్ణయించుకున్నప్పటికి కేవలం టీఆర్ఎస్ కార్పొరేటర్లు మాత్రమే ఎంపీ, ఎమ్మెల్యేలను కలువడంతో వారిలో సఖ్యత కొరవడిందని భావన వ్యక్తమవుతుంది. టీఆర్ఎస్ పార్టీకి చెందిన కార్పొరేటర్లను మాత్రమే ఎమ్మెల్యే ఆహ్వానించడంతో కాంగ్రెస్, బీజేపీ, ఇతర పార్టీ కార్పొరేటర్లు రాలేదని, టీఆర్ఎస్‌కు చెందిన కొంత మంది కార్పొరేటర్లు ఇతర కార్యక్రమాలతో హాజరుకాలేకపోయారని, కార్పొరేటర్ల మధ్య ఐక్యత ఉందని, అవసరమైనపుడు మళ్లీ ఒక్కటవుతామని ఒకరిద్దరు టీఆర్ఎస్ కార్పొరేటర్లు తెలిపారు.

ఎమ్మెల్యే 'గంగుల' సాక్షిగా భగ్గుమన్న విభేదాలు

-మేయర్, డిప్యూటీమేయర్ వర్గాల మధ్య వాగ్వాదం

వంద కోట్ల రూపాయల మళ్ళింపు వ్యవహారంపై చర్చించేందుకు ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ఆదివారం సాయంత్రం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన టీఆర్ఎస్ కార్పొరేటర్ల సమావేశంలో ఆపార్టీలోని రెండు వర్గాల మధ్య ఉన్న విభేదాలు ఒక్కసారిగా భగ్గుమన్నాయి. వంద కోట్ల రూపాయలు, నగర అభివృద్ధిపై చర్చించాల్సి ఉండగా ఎమ్మెల్యే కమలాకర్ ముందు మేయర్ రవీందర్‌సింగ్, డిప్యూటీ మేయర్ గుగ్గిళ్లపు రమేశ్ ఒకరిపై ఒకరు తీవ్రస్థాయిలో ఆరోపణలు గుప్పించుకున్నట్లు తెలిసింది. పాలకవర్గాన్ని సమన్వయం చేయకపోవడం వల్లనే ఇలాంటి విభేధాలు తలెత్తుతున్నాయంటూ వాగ్వాదానికి దిగడంతో కొద్దిసేపు ఉద్రిక వాతావరణం చోటుచేసుకుందని సమాచారం. ఎమ్మెల్యే గంగుల కమలాకర్ వెంటనే జోక్యం చేసుకొని తన సమక్షంలోనే ఇలా ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకుంటూ గతాన్ని తవ్వుకోవడమేంటని ఆగ్రహం వ్యక్తం చేసి వాగ్వాదానికి తెర దించినట్లు తెలిసింది.

ఆపరేషన్ నైట్ సేఫ్టీలో 60 మందికి కౌన్సెలింగ్



ఆపరేషన్ నైట్‌సేఫ్టీలో పట్టుబడిన వాహనదారులకు కౌన్సెలింగ్ నిర్వహిస్తున్న పోలీసులు

కరీంనగర్ క్రైం : కరీంనగర్ రెండవ ఠాణా పరిధిలో పోలీసులు శనివారం అర్ధరాత్రి ఆపరేషన్ నైట్ సేఫ్టీ నిర్వహించి అర్ధరాత్రి రోడ్లపై తిరుగుతున్న 60 మంది వాహనదారులను పోలీసులు పట్టుకున్నారు. అనంతరం ఆదివారం 60 మంది వాహనదారులతోపాటువారి కుటుంబ సభ్యులను కరీంనగర్ రెండో ఠాణాకు పిలిపించి సీఐ టి మహేష్ గౌడ్ కౌన్సెలింగ్ నిర్వహించారు. అర్ధరాత్రి సమయంలో అత్యవసర పనుల సందర్భంలోనే బయటకు వెళ్లాలని, ఏ పనిపాటా లేకుండా రోడ్లపై తిరిగితే చర్యలు తప్పవని హెచ్చరించారు. మళ్లీ ఇటువంటి ఘటనలు పునరావృతమైన చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని వాహనదారులను హెచ్చరించారు.ఈ కౌన్సెలింగ్‌కు 60 మంది వాహనదారులు, వారి కుటుంబ సభ్యులు హాజరయ్యారు. కౌన్సెలింగ్ అనంతరం వాహనాలను అప్పగించారు.

బీజేపీ మైనార్టీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడిగా సాజిద్

కరీంనగర్ టౌన్: భారతీయ జనతా పార్టీ మైనార్టీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడిగా కరీంనగర్‌కు చెందినమహ్మద్ సాజిద్‌ను నియమించినట్లు మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షుడు మహ్మద్ బషీరొద్దీన్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని మైనార్టీల సమస్యలపై స్పందిస్తూ పార్టీని, బూత్‌స్థాయిలో బలోపేతం చేసేందుకు కృషిచేయాలని సూచించారు.

ఘనంగా ఖేల్ భారత్ క్రీడా పోటీలు ప్రారంభం

● జిల్లా వ్యాప్తంగా 32 టీంలు హాజరు

కరీంనగర్ స్పోర్ట్స్: పండిత్ దీనదయాల్ ఉపాధ్యాయ శత జయంతి ఉత్సవాలలో భాగంగా ఆదివారం బీజేవైఎం ఆధ్వర్యంలో స్థానిక ఎస్సారార్ డిగ్రీ కళాశాలలో ఖేల్ భారత్ క్రీడా పోటీలు నిర్వహించారు. బీజెవైఎం జిల్లా అధ్యక్షుడు బోయినిపల్లి ప్రవీణ్‌రావు అధ్యక్షతన నిర్వహించిన క్రీడా పోటీలను బీజేపీ జిల్లా అధ్యక్షుడు కొత్త శ్రీనివాస్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈసందర్భంగా శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థి, యువతను క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించుకోవడానికి ఈ ఖేల్ భారత్ క్రీడా పోటీలు ఎంతోగానో ఉపయోగపడుతాయన్నారు. ఖేల్ భారత్ క్రీడా పోటీలు దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. బీజే వైఎం రాష్ట్ర ఉపాధ్యక్షుడు, కరీంనగర్ బీజెవైఎం జిల్లా ఇన్‌చార్జి రాజేశ్ మాట్లాడుతూ జిల్లాలో గెలిచిన జట్టును రాష్ట్రస్థాయిలో గెలిచిన కబడ్డీ జట్టును జోనల్ స్థాయి బెంగుళూర్‌లో గెలుపొందిన జట్టును ఢిల్లీలో నిర్వహించే పోటీలకు ఎంపికవుతారని పేర్కొన్నారు. ఈ పోటీలకు ముఖ్య అతిథులుగా దేశ ప్రధాని నరేంద్రమోడీ హాజరవుతారని, పోటీలో గెలుపొందిన వారికి ఆయన చేతుల మీదుగా బహుమతి ప్రదానం చేస్తారని తెలిపారు. ఈ క్రీడా పోటీలలో కరీంనగర్ జిల్లా జట్టు రాణించి జాతీయ స్థాయిలో మంచి గుర్తింపు తేవాలని అన్నారు. ఈ క్రీడా పోటీలకు జిల్లా వ్యాప్తంగా 32 జట్లు పాల్గొన్నాయి. బీజేవైఎం రాష్ట్ర స్పోర్ట్స్ కోమల మహేశ్, బీజేవైఎం ఫైనాన్స్ కమిటీ మెంబర్ నందగిరి మహేందర్‌రెడ్డి, బీజెవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి దురిశెట్టి సంపత్, బీజెవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు ఎండి ముజీబ్, రామరాజు, బీజె వైఎం కరీంనగర్ అధ్యక్షుడు కచ్చు రవి, చొప్పదండి అధ్యక్షుడు నరేందర్, చిగురుమామిడి మండల అధ్యక్షుడు సన్నిత్, గంగాధర మండల అధ్యక్షుడు చందు, కటకం లోకేష్, సంతోష్, మురళి, మహేశ్, శ్రీనివాస్, రాము, ప్రవీణ్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు కొత్త శ్రీనివాస్‌రెడ్డి



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు



కబడ్డీపోటీల్లో తలపడుతున్న విద్యానగర్, చొప్పదండి జట్లు

రాజన్న సన్నిధిలో రుద్రయాగం

● శ్రీస్వామివారికి ఘనంగా రుద్రాభిషేకం, మహాలింగార్చన

వేములవాడ : దక్షిణకాశీ వేములవాడ శ్రీరాజరాజేశ్వర క్షేత్రంలో ఆదివారం రుద్రయాగం ఘనంగా నిర్వహించారు.

శ్రావణ చతుర్ధశి, మాస శివరాత్రి సందర్భంగా ఆలయ స్థానాచార్యులు గోపన్నగారి శంకరయ్య నేతృత్వంలో 11 మంది రుత్విజులు, వేదపండితులు ఉదయం శ్రీరాజరాజేశ్వరస్వామివారికి మహన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం నిర్వ హించారు. అనంతరం శ్రావణమాస ప్రత్యేక పూజల సత్వర ఫలితం కోసం శ్రీస్వామివారి కల్యాణ మంట పంలో రుద్రయాగం నిర్వహించి పూర్ణాహుతి గావిం చారు. ఎనిమిది మంది వేద పండితులు నాగిరెడ్డి మండపంలో వేదపారాయణం గావించారు. సాయంత్రం గం.6-30లకు శ్రీస్వామివారికి మహాలింగార్చన నిర్వహించారు. ఈ సందర్భంగా 365 మట్టి లింగాలను రూపొందించి లింగాకారంలో అమర్చారు. 365 పిండి ప్రమిదలను లింగాకారంలో అమర్చి జ్యోతులు వెలిగించారు. ఆలయ ఈవో దూస రాజేశ్వర్, బిజెపి జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ, నగరపంచాయతీ చైర్‌పర్సన్ నామాల ఉమ, ఆలయ ఏఈవో ఉమారాణి, సిబ్బంది, భక్తులు ఈ సందర్భంగా శ్రీస్వా మివారిని దర్శించుకున్నారు.



రుద్రయాగం నిర్వహిస్తున్న అర్చకులు



మహాలింగార్చన నిర్వహిస్తున్న అర్చకులు

పాతకక్షలతోదాడి

సుల్తానాబాద్: మండలంలోని రేగడిమద్దికుంటలో పాతకక్షలతో దాడి జరిగి వ్యక్తి మృతిచెందాడు. పోలీసుల కథనం ప్రకారం గొల్లపల్లికి చెందిన బొడ్డు కొమురయ్యకు అదే గ్రామానికి చెందిన తమ్మళ్ల కొమురయ్య మధ్య వారి పిల్లల విషయంలో గొడవలు జరిగి పెద్దవయ్యాయి. 18న రాత్రి మృతుడు బొడ్డుకొమురయ్య అనుకోకుండా తమ్మళ్ల కొమురయ్య ఇంటి వద్ద నుంచి వెళ్తుండగా బొడ్డుకొమురయ్యపై కర్రతో దాడి చేయగా తలకు తీవ్రగాయమైంది. వెంటనే కుటుంబసభ్యులు హైదరాబాద్ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందతూ కొమురయ్య(60)ఆదివారం మృతిచెందాడు. మృతుని కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు తమ్మళ్ల కొమురయ్యతోపాటు మరో ఐదుగురిపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

తల్లి మందలించిందని ఇంటర్ విద్యార్థి ఆత్మహత్యాయత్నం

గొల్లపల్లి : గొల్లపల్లి మండలం లొత్తునూర్ గ్రామంలో బెత్తపు రాణి (16) అనే ఇంటర్ విద్యార్థిని తల్లి కళాశాలకు వెళ్లమని మందలించినందుకు క్రిమి సంహారక మందు తాగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన బెత్తపు యశోధ-శ్రీనివాస్ దంపతుల పెద్ద కూతురైన రాణి జగిత్యాల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరం చదువుతోంది. అయితే ఇటీవల కొంతకాలంగా కళాశాలకు వెళ్లకుండా ఇంటివద్దే ఉంటుంది. ఈ క్రమంలో తల్లి కళాశాలకు ఎందుకు వెళ్లడం లేదని మందలించింది. దీంతో క్షణికావేశానికిలోనైన విద్యార్థిని పురుగుల మందు అపస్మారక స్థితిలోకి వెళ్లగా గమనించిన కుటుంబ సభ్యులు వైద్య చికిత్సల నిమిత్తం జగిత్యాల జిల్లా ప్రధానాసుపత్రికి తరలించి వైద్యరకిత్సలు చేయిస్తున్నారు.

29న క్రీడా పోటీలు

కరీంనగర్ స్పోర్ట్స్: 29న జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లాలోని పాఠశాల విద్యార్థులకు, ఉపాధ్యాయులకు క్రీడా పోటీలను నిర్వహించాలని జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం(టీఎస్) తీర్మానించింది.

ఆదివారం స్థానిక అంబేద్కర్ స్టేడియంలో జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం సమావేశాన్ని నిర్వహించారు. సమావేశానికి హాజరైన ఎస్‌జీఎఫ్ జిల్లా కార్యదర్శి ఆర్ నర్సయ్య మాట్లాడుతూ పాఠశాలలో క్రీడా నిర్వహణకు క్రీడా రుసుం పెంపొందించుటకు జిల్లా విద్యాధికారి ద్వారా కృషి చేస్తానన్నారు. సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయులు మాట్లాడుతూ క్రీడా దినోత్సవాన్ని ప్రతి పాఠశాల్లో విధిగా నిర్వహించి క్రీడాకారులలో క్రీడా స్ఫూర్తిని నింపాలన్నారు.ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర బాధ్యులు జి లక్ష్మన్, సిహెచ్ సంపత్‌రావు, కె కృష్ణ, సమ్మిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

రైతులకు బేడీలు వేసినందుకే కేసీఆర్‌కు అవార్డు

● సీఎల్పీ ఉపనేత టి.జీవన్ రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న జీవన్ రెడ్డి

ఆంధ్రజ్యోతి, జగిత్యాల : ఖమ్మం జిల్లాలో రైతులకు బేడీలు వేసినందుకే తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు అవార్డు లభించిందని సీఎల్పీ ఉపనేత, జగిత్యాల ఎమ్మెల్యే టి.జీవన్ రెడ్డి ఆరోపించారు. జగిత్యాలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రాజెక్టల నిర్మాణం వల్ల తాము నష్టపోతున్నామని, రైతులు ఆందోళన చేస్తే కేసులు పెట్టడమే కాకుండా బేడీలు వేసి జైలుకు పంపిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ఉందన్నారు. ఆయనకు అవార్డు రావడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుందని పేర్కొన్నారు. పంట ఉత్పత్తులకు గిట్టుబాటు ధర రాని యెడల కనీస మద్ధతు ధరను అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వాలు కొంత బోనస్‌ను అందిస్తాయన్నారు. మన ముఖ్యమంత్రి కేంద్రంపైనే నెపం మోపి తప్పించుకున్నాడని అన్నారు. వరిధాన్యానికి క్వింటాల్‌కు రూ.3 వేలు, పసుపు, మిర్చి పంటలకు రూ.10 వేలు ఉండాలని, కేసీఆరే కేంద్రానికి నివేదికలు పంపారని అన్నారు. గిట్టుబాటు ధర రాకపోవడంతో రైతులు పంటలు తగులబెట్టుకున్నప్పటికీ ఒక్క రూపాయి కూడా బోనస్ ఇవ్వలేదని, ఆరోపించారు. రుణమాఫీ అనేది దేశంలో మొదటిసారి కాదని, ఎప్పుడైనా ఏకమొత్తంలోనే రుణామాఫీ జరిగిందని, కేసీఆర్ విడతలవారీ రుణమాఫీ వల్ల వడ్డీలకే ఆ డబ్బుల సరిపోయాయని అన్నారు. ఖరీఫ్ ప్రారం భమైన రెండున్నర మాసాలు గడిచిందని, ప్రభుత్వం ఎందుకు దృష్టి పెట్టడం లేదన్నారు. ఏ రాష్ట్రంలోనైనా ఖరీఫ్, రబీకి ముందు ముఖ్యమంత్రి స్వయంగా ఎస్ ఎల్‌బీసీ సమావేశాలు ఏర్పాటు చేసి బ్యాంకర్లకు టార్గెట్‌లు పెట్టడంతో పాటు వారికి విశ్వాసం కలిగిస్తారని, మన ముఖ్యమంత్రి ఇప్పటివరకు ఎల్‌బీసీ సమావేశాలకు హాజరు కాలేదని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్ధతు ధర రైతులకు గిట్టుబాటు కావడం లేదని, అవార్డు పొందిన సీఎం కేంద్రంపై ఒత్తిడి తెచ్చి రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని అన్నారు. రైతులను ఆదుకునేందుకు పార్టీల కతీతంగా కృషి చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో బల్దియా చైర్ పర్సన్ టి.విజయలక్ష్మి, మాజీ చైర్మన్ గిరి నాగభూషణం, వైస్ చైర్మన్ సిరాజొద్దీన్ మన్సూర్, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు బండ శంకర్, మండల పరిషత్ ఉపా .ధ్యక్షుడు గంగం మహేష్, కౌన్సిలర్లు కోర్టు శ్రీను, పుప్పాల అశోక్ కుమార్, రజనీకాంత్, ముఖేష్ కన్నా, రఘువీర్ గౌడ్, రియాజ్, రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

పెళ్లి రోజునే.. తిరిగిరాని లోకాలకు

● పురుగుల మందు తాగి వివాహిత ఆత్మహత్య

వేములవాడ టౌన్ : వరకట్న వేదింపులకు ఓ అబల బలైంది. కన్న బిడ్డను వేరే ఊరికిచ్చి పెళ్లి చేయలేక కళ్ల ముందే వుండాలనే ఆశతో కన్న కూతురిని సోంత ఊరిలోనే ఓ అబ్బాయితో గడిచిన సంత్సరం పెళ్లి చేసారు. వరకట్న వేదింపులకు భరించలేక సరిగ్గా వాళ్ల పెళ్లి రోజున్నే పురగుల మందు తాగి తిరిగిరాని లోకాలుకు వెళ్లిపోయింది. గ్రామస్థులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం వేములవాడ మండలం శాత్రాజుపల్లి గ్రామానికి చెందిన గుడిసే లింగయ్య కనుకమ్మ దంపతుల కూతురు ఆశ్విని (26)ను అదే గ్రామానికి చెందిన కొల్లపూర్ రాజయ్య బుచ్చవ్వ దంపతుల కూమారుడు రవి కుమార్‌కు రూ. 3 లక్షల కట్నం ఇచ్చి గడిచిన సంవత్సరం ఆగస్టు 19వ తేదిన వివాహం చేసారు. ఇస్తామన్నా రూ. 3 లక్షల వరకట్నం ముట్టిన ప్పటికి అదనపు వరకట్నం కోసం తరచు రవి వేదిస్తు కోడుతుండేవాడని, రవి కుమార్‌తో పాటు అత్త మామాలు కూడా అధిక వరకట్నం తీసుకురావాలని వేధించేవారిని స్థానికులు తెలిపారు. దీంతో తమ సమస్యను కన్న తల్లి దండ్రుకు చేప్పుకోలేక చేసేదేమి లేక శనివారం ఇంట్లో ఎవరు లేని సమయంలో పురుగుల మందు తాగి ఆత్మహాత్యకు ప్రయత్నించింది. దీంతో గమనించిన స్థానికులు కుటుంబ సభ్యులు కరీంనగర్ ఆసుపత్రికి తరలించారు. కాగా చికిత్స పోందుతు శనివారం మృతి చెందినట్లు తెలిపారు. మృతురాలు మృతదేహాన్ని డీఎస్పీ అవదాని చంద్రశేఖర్, టౌన్ సిఐ శ్రీనివాస్, ఎస్ఐ షేఫి పరిశీలించి మృతురాలు తండ్రి లింగయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు భర్త, అత్త, మామ, ఇద్దరు ఆడపడుచులు, మరిదిపై వరకట్న వేదింపుల కేసు నమోదు చేసి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మృతదేహాన్ని కరీంనగర్ తహసీల్దార్‌తో శవపంచానామ చేయించి కేసు పరిశీన చేస్తున్నట్లు డీఎస్పీ చంద్రశేఖర్ తెలిపారు.

26న సబ్ జూనియర్స్ జూడో జట్టు ఎంపిక పోటీలు

కరీంనగర్ స్పోర్ట్స్: జిల్లా జూడో సంఘం ఆధ్వర్యంలో 26న నగరంలోని మంకమ్మతో టలోని సాయిమానేరు పాఠశాలలో కరీంనగర్, రాజన్న సిరిసిల్ల, జగిత్యాల జిల్లాలకు సబ్‌జూనియర్స్ బాలబాలికల జూడో జట్టు ఎంపిక పోటీలను నిర్వహించనున్నట్లు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కడారు అనంతరెడ్డి, గసిరెడ్డి జనార్ధన్ రెడ్డిలు తెలి పారు. అండర్-11 నుంచి అండర్-15 వయస్సు మధ్య క్రీడాకారులు అర్హులని పేర్కొన్నారు.

25 కేజీలలోపు నుంచి 55 కేజీలలోపు విభాగంలో బాలబాలికలకు వేర్వేరుగా పోటీ లను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిలా స్థాయిలో రాణించిన క్రీడాకారులు సెప్టెంబర్ 1 నుంచి 3 వరకు పెద్దపల్లి జిల్లాలోని సుల్తానాబాద్‌లో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. ఆసక్తిగల క్రీడా కారులు వయస్సు ధృవీకరణ పత్రం, ఆధార్ కార్డులతో ఉదయం 11 గంటలకు సాయి మానేరు పాఠశాలలో రిపోర్టు చేయాలని, ఇతర వివరాలకు 9949830494 నెంబర్‌ను సంప్రదించాలన్నారు.

డెంగ్యూ వ్యాధి లక్షణాలతో వ్యక్తి మృతి

జమ్మికుంట రూరల్: మండలంలోని మచినపెల్లి గ్రామానికి చెందిన రోమాల సతీష్ (25) డెంగ్యూ వ్యాధి లక్షణాలతో మృతి చెందినట్లు గ్రామస్థులు తెలిపారు. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం మృతుడు పట్టణంలో హమాలీ పనిచేసేవాడు. గత 15 రోజుల క్రితం జ్వరం రాగా పట్టణంలోని ఓ ప్రైవేట్ హస్పిటల్‌లో చికిత్స తీసుకొని జ్వరం తగ్గకపోవడంతో హైద్రాబాద్‌లోని గాంధీ అస్పత్రిలో వారం రోజులుగా చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందినట్లు వారు పేర్కొన్నారు.

పత్తి మందు పిచికారి చేస్తూ వ్యక్తి మృతి

జమ్మికుంట రూరల్: మండలలోని కోరెపెల్లి గ్రామానికి చెందిన బౌతు యాదగిరి (45) పత్తి మందు కొడుతూ మృతి చెందినట్లు కుటుంబీకులు తెలిపారు. గ్రామస్థులు, కుటుంబీకులు తెలిపిన వివరాల ప్రకారం మృతుడు ఆదివారం ఉదయం పత్తి చేనుకు మందు పిచికారి చేస్తున్న సమయంలో తీవ్ర అస్వస్తతకు గురయ్యాడు.

గమనించిన కుటుంబీకులు హాస్పిటల్‌కు తరలిస్తున్న సమయంలో మార్గ మధ్యలో మృతి చెందాడు. మృతునికి భార్య భాగ్యలక్ష్మీ, ఇద్దరు పిల్లలున్నారు.

వృద్ధురాలి దారుణ హత్య



హత్యకు గురైన స్థలాన్ని పరిశీలిస్తున్న డీఎస్పీ సీఐ

కొడిమ్యాల : మండలంలోని తిర్మాలాపూర్ అనుబంధ గ్రామమైన దమ్మయ్యపేట గ్రామానికి చెందిన బొజ్జె రాజమల్లవ్వ(70) వృద్ధురాలిని గుర్తతెలియని వ్యక్తులు హత్య చేశారు. మంచంలో పడుకొని ఉన్న రాజమల్లవ్వ మెడపై ఆయుదంతో గుర్తు తెలియని వారు హత్య చేసినట్లు పోలీసులు తెలిపారు. మృతురాలికి ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారని, గ్రామస్థులు పోలీసులు తెలిపారు. హత్య సంఘటన స్థలాన్ని జగిత్యాల డీఎస్పీ కర్ణాకర్ పరిశీలించారు. మృతురాలి కూతురు తుపాకుల లక్ష్మీ పిర్యాదు మేరకు మల్యాల సీఐ కృపాకర్ ఆధ్వర్యంలో కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నమని ఎస్సై కిరణ్‌కుమార్ తెలిపారు.

ఆకతాయిపై కేసు నమోదు

ఓదెల: మండలంలోని పొత్కపల్లికి చెందిన సుస్మిత అనే వివాహిత పట్ల ఫోన్‌లో వేధింపులకు గురిచేస్తున్న పర్లపల్లి రమేష్‌పై కేసు నమోదు చేసినట్లు పొత్కపల్లి ఏఎస్ఐ ప్రసాద్‌రావు తెలిపారు. మహిళ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆమె తల్లిగారి గ్రామమైన వీణవంక మండలం కనపర్తికి చెందిన పర్లపల్లి రమేస్ తన స్మార్ట్ ఫోన్‌ద్వారా సుస్మిత వాట్సప్‌కు అలాగే భర్త రంజిత్ వాటప్స్‌కు అసభ్యమేసేజ్‌లు చేస్తూ భార్యభర్తలను వేధింపులకు గురిచేస్తున్నాడని తెలిపారు. ఈ మేరు బాధితురాలి ఫిర్యాదు మేరకు రమేష్‌పై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

పోస్టల్ పెన్షనర్ల సంఘం ఎన్నిక

టవర్‌సర్కిల్: పోస్టల్ పెన్షనర్ల నూతన సంఘాన్ని ఆదివారం నగరంలోని ప్రధాన కార్యాలయంలో జరిగిన పోస్టల్, ఆర్ఎంఎస్ పెన్షనర్ల సర్వసభ్య సమావేశంలో ఎన్నుకున్నారు. సంఘం అధ్యక్షుడిగా ఎం లక్ష్మీపతి, కార్యదర్శి ఎం రాజయ్య, కోశాధికారి పీవీ రావు, సంయుక్త కార్యదర్శి ఎ కొండయ్య, సలహాదారులుగా ఎ ఆశాలు, గోవిందం, రామేశం ఎన్నికైనారు. ఎన్నికల అధికారిగా ఎం మచ్చ య్య వ్యవహరించారు. ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే వి మోహన్‌రెడ్డి హాజరై మాట్లాడారు. పెన్షనర్ల సమస్యలను తీర్చడంలో తాను అన్ని రకాలుగా సహకరిస్తానన్నారు.

ఆటా ఇండియా అవార్డుకు వైరాగ్యం ఎంపిక



కరీంనగర్ కల్చరల్: ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఆటా ఇండియా వారు అందించే అవార్డుకు చామనపల్లి జడ్పీహెచ్ఎస్‌లో తెలుగు ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న వైరాగ్యం ప్రభాకర్ ఎంపికయ్యారు. ఈ మేరకు ఆటా జాతీయాధ్యక్షుడు బి శ్రీనివాసరావు ఒక ప్రకటన విడుదల చేశారు. కొన్నేళ్లుగా ఉపాధ్యాయరంగంతోపాటు వివిధ రంగాల్లో పనిచేస్తున్న వారికి ఈ అవార్డు ప్రదానం చేస్తున్నారు. అక్టోబర్ 8న ఖమ్మం జిల్లా భద్రాచలంలో వైరాగ్యం ఈ పురస్కారం అందుకోనున్నారు. ఈ సందర్భంగా కవులు, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బందితోపాటు డాక్టర్ నలిమెల భాస్కర్, అన్నవరం దేవేందర్, దాస్యం సేనాధిపతి, గాజోజు నాగభూషణం, బూర్ల వెంకటేశ్వర్లు, విలాసాగరం రవీందర్, డాక్టర్ కలువకుంట రామకృష్ణ, కొత్త అనిల్ కుమార్, గుర్రాల మాధవ్, గంప ఉమాపతి, ఆర్‌యూపీపీ రాష్ట్ర, జిల్లా బాధ్యులు, సభ్యులు వైరాగ్యంకు అభినందనలు తెలిపారు.

బజరంగ్‌దళ్ శక్తి సమ్మేళనానికి తరలిన కార్యకర్తలు



సమ్మేళనానికి వెళ్తున్న వీహెచ్‌పీ, బజరంగ్‌దళ్ నాయకులు

గణేశ్‌నగర్: హైదరాబాద్‌లో నిర్వహించే బజరంగ్‌దళ్ శక్తి సమ్మేళనానికి ఆదివారం తెలంగాణ చౌక్ నుంచి బయల్దేరి బజరంగ్‌దళ్, వీహెచ్‌పీ నాయకులు, కార్యకర్తలు తరలి వెళ్లారు. అఖిల భారత బజరంగ్ దళ్ సమావేశాలు హైదరాబాద్‌లో నిర్వహిస్తున్న సందర్భంగా మేడం అంజయ్య ఫంక్షన్‌హాల్‌లో సాయంత్రం 4 గంటలకు జరిగే బహిరంగ సభకు కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున బస్సులో వెళ్లారు.

పర్యావరణ పరిరక్షణకు 'ఐవీఎఫ్' కృషి

- రెండేళ్లుగా గణేశ్ మట్టి విగ్రహాల పంపిణీ
- ఈయేడు 1000 విగ్రహాల పంపిణీకి కార్యాచరణ



మట్టి వినాయకులను పంపిణీ చేస్తున్న యూత్ సభ్యులు(ఫైల్)

కరీంనగర్ టౌన్: పర్యావరణ పరిరక్షణకు ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ యువజన విభాగం తనవంతు ప్రయత్నం చేస్తున్నది. ఐవీఎఫ్ యూత్ రాష్ట్ర అధ్యక్షుడు నగునూరి రాజేందర్, జిల్లా అధ్యక్షుడు పడమటింటి సంతోష్‌కుమార్‌లు రెండేళ్లుగా ఐవీఎఫ్ బ్యానర్‌పై జిల్లాలో గణేశ్ మట్టి విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేస్తున్నారు. అంతకు ముందు ఆర్యవైశ్య యువజన విభాగం ఆధ్వర్యంలో మూడేళ్లపాటు వినాయక చవిత సందర్భంగా మట్టి వినాయకులను ఉచితంగా పంపిణీ చేశారు. ప్లాస్టర్ ఆఫ్ పారీస్‌తో తయారుచేసే రంగురంగుల విగ్రహాలతో పర్యావరణం కాలుష్యంగా మారుతుందని, మట్టి వినాయకులను పూజించాలంటూ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సంవత్సరం కూడా జిల్లాలో ఐవీఎఫ్ యూత్ విభాగం ఆధ్వర్యంలో 1000 మట్టి గణేశ్ విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేస్తామని రాజేందర్, సంతోష్‌కుమార్‌లు తెలిపారు.

అదుపు తప్పితే అంతే..

- బురదమయంగా ప్రధాన రహదారి
- ప్రమాదాలు జరిగినా పట్టించుకోని అధికారులు



నగర శివారులోని రైల్వే ట్రాక్ వద్ద బురదమయమైన ప్రధాన రహదారి

కొత్తపల్లి: ప్రమాదం పొంచి ఉన్నప్పటికీ సమస్యను పరిష్కరించడానికి ఎవరూ ముందుకు రారు.. ఏదైనా జరిగితే గాని అధికార యంత్రాంగం కదిలి రాదు.. ఫలితంగా ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. వర్షాలకు ప్రధాన రహదారే బురదమయంగా మారితే వాహనదారుల ఇక్కట్లు అంతా ఇంతా కాదు. జిల్లా కేంద్రంలోనే ఈ పరిస్థితి నెలకొన్నప్పటికీ అధికారులు చర్యలు తీసుకోవడం లేదు. నగర శివారులోని రైల్వే గేట్ వద్ద ఇదే పరిస్థితి నలకొంది. ఇక్కడి నుంచి రోజూ వేలాది వాహనాలు వెళ్తాయి. కరీంనగర్ నుంచి మంచిర్యాలకు, రైల్వే స్టేషన్‌కు వెళ్లే లారీలు, ఆటోలు, వాహనదారులు, వెళ్తాయి. చిన్నపాటి వర్షానికే ఈ గేట్ దగ్గర గుంతల్లో వరద నీరు నిలిచి పోతోంది. డబుల్ రోడ్డు ఉన్నా... సింగిల్ రోడ్డుగా దర్శనమిస్తోంది. ఇరువైపులా వాహనాదారులు రాకపోకలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఇక్కడ ఉన్న పెద్ద గుంత వల్ల ప్రమాదాలు జరిగిన సంఘటనలున్నాయి. అధికారులు వెంటనే స్పందించి రహదారి నిర్మించాలని, నీరు నిలవకుండా చర్యలు చేపట్టాలని, ట్రాఫిక్ ఇబ్బంది తలెత్తకుండా చూడాలని వాహనదారులు, స్థానికులు కోరుతున్నారు.

నాడీ భాషాభ్యాసనంతో మానసిక ఒత్తిళ్ల నుంచి ఉపశమనం



నాడీ భాషాభ్యాసనంపై అవగాహన కల్పిస్తున్న ఎన్‌ఎల్‌పీ నిపుణుడు సత్యత్రిమూర్తి

కరీంనగర్ టౌన్: మానవ శరీరంలో ముఖ్యభాగమైన మెదడును 10 శాతం మాత్రమే వాడుతున్నామని, నాడీభాషాభ్యాసనంతో 85 శాతం వరకు ఉపయోగించి ఆక్సిజన్ ఎక్కువ అందేలా చేస్తూ కోపాన్ని, రోగాలను, ఒత్తిడిని నివారించుకునే దిశగా పని చేయించవచ్చని కృషి రత్న అవార్డు గ్రహీత, అంతర్జాతీయ నాడీభాషాభ్యాసనం నిపుణుడు శ్రీసత్యత్రిమూర్తి తెలిపారు. స్థానిక పారమిత పాఠశాల యాజమాన్యం విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు పద్మనాయక కల్యాణమండపంలో ఆదివారం ఏర్పాటు చేసిన నాడీభాషాభ్యాసన అవగాహన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కార్యక్రమ అధ్యక్షుడు విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ ఇ ప్రసాద్‌రావు మాట్లాడుతూ మన భవిష్యత్తు తరాలైన విద్యార్థుల కోసం తన 30-35 సంవత్సరాల అనుభవంలో తెలుసుకున్నదంతా అందరికి పంచాలన్న ఆలోచనతోనే ఈ కార్యక్రమాన్ని గత 2 నెలలుగా నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో డైరెక్టర్స్ రశ్మిత, అనూకర్‌రావు, సీజీఎం వినోద్‌రావు, ప్రిన్సిపాల్స్ కో ఆర్డినేటర్స్ ఎన్ఎల్‌పి మాస్టర్ నవ్య, పూజ పాల్గొన్నారు.

ఓటు బ్యాంక్ రాజకీయాలతో ఓసీల అణచివేత

- ఓసీ సంక్షేమ సంఘాల ఉపాధ్యక్షుడు, రాష్ట్ర ఇన్‌చార్జి పోలాడి రామారావు

సుభాష్‌నగర్: ఓటు బ్యాంక్ రాజకీయాలతో ఓసీలను అన్ని పార్టీలు అణచివేతకు గురి చేస్తున్నాయని తెలుగు రాష్ట్రాల ఓసీ సంక్షేమ సంఘాల ఉపాధ్యక్షుడు, రాష్ట్ర ఇంచార్జి పోలాడి రామారావు అన్నారు. ఆదివారం ఉమ్మడి జిల్లా ఓసీ ఐకాస సంఘాల నాయకులతో సంఘ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు వుట్కూరి రాధాకృష్ణారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథిగా రామారావు హాజరై మాట్లాడారు. ఆర్థిక స్థితిగతుల ఆధారంగా రిజర్వేషన్లు అమలు చేయకపోవడంతో విద్య, వైద్య, ఉద్యోగ, ఉపాధి, సంక్షేమ రంగాల్లో ఓసీ పేదలకు తీవ్ర అన్యాయం జరుగుతోందన్నారు. రాజ్యాంగం ప్రకారం పదేళ్ల కాలపరిమితే ఉండాల్సిన 22 శాతం రిజర్వేషన్లను ఓటు బ్యాంకు రాజకీయాల తో 7 దశాబ్దాలుగా కొనసాగిస్తూ 49.5 శాతానికి పెంచడంతో ఓసీల్లోని ప్రతిభావంతులకు తీవ్ర నష్టం వాటిల్లుతోందన్నారు. ప్రతిభ, జ్ఞానసముపార్జన ఉన్న ఓసీలు రిజర్వేషన్ల మూలంగా ఉద్యోగ అవకాశాల్లేక గ్రామాల్లో ఉపాధి కూలీలుగా మారుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఓసీలకు సామాజిక న్యాయం జరిగే వరకు నిరంతరం సంఘటితంగా పోరాటం చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు వుట్కూరి రాధాకృష్ణారెడ్డి, రాష్ట్ర ప్రచార కార్యదర్శి గూడూరి స్వామిరెడ్డి, రాష్ట్ర బ్రాహ్మణ సంఘాల నాయకులు దీపక్‌బాబు, సతీష్ శర్మ, నాయకులు దేవ సతీష్‌రెడ్డి, జనగామ తిరుపతిరావు, గర్రెపల్లి శంకర్‌లింగం, పీతాంబర్‌రావు, వంశీధర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

గురుకుల పాఠశాలల సమస్యలను పరిష్కరించాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రజినీకాంత్

టవర్‌సర్కిల్: రాష్ట్రంలోని గురుకుల పాఠశాలల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రజినీకాంత్ డిమాండ్ చేశారు. ఆదివారం నగరం లోని మంకమ్మతోటలోని జిల్లా కార్యాలయంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో గురుకుల పాఠశాలల పరిస్థితి బాగా లేదని, అనేక సమస్యలు నెలకొన్నాయన్నారు. విద్యార్థులకు కనీసం తాగడానికి మంచినీరు, మూత్రశాలలు, మరుగుదొడ్లు, సరిపడా గదులు లేక ఇబ్బందులు పడుతున్నార న్నారు. అద్దె భవనాల్లో గురుకుల పాఠశాలలు కొనసాగటం సరైంది కాదన్నారు. ఇప్పటికైనా సమస్యలను పరిష్కరించాలని లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడుతామన్నారు. సమావేశంలో జిల్లా అధ్యక్షుడు సంధ గణేశ్, హరీష్, విజేత, ఆమణి, స్వర్ణలత, స్నేహ, శ్రావణి, కళ్యాణ్, నవీణ్ తదితరులు పాల్గొన్నారు.

పురస్కారానికి ఎంపికైనందుకు కేసీఆర్‌కు అభినందనలు

కరీంనగర్ టౌన్: భారతీయ ఆహార, వ్యవసాయ మండలి నాయకత్వ పురస్కారానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్‌ని ఎంపిక చేసినందుకు పీఆర్‌టీయూ అభినందనలు తెలిపింది. తెలంగాణ కరీంనగర్ జిల్లా శాఖ సంఘ భవనంలో జిల్లా అధ్యక్షుడు పల్లెపాటి వేణుగోపాల్‌రావు అధ్యక్షతన సమావేశమై ప్రఖ్యాత వ్యవసాయ శాస్త్రవేత్త స్వామినాథన్ నేతృత్వంలోని నిపుణుల కమిటీకి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చొల్లేటి శ్రీనివాస్, రాష్ట్ర బాధ్యులు వి వెంకటస్వామి, గోనె శ్రీనివాస్, జిల్లా మండల బాధ్యులు కేతిరి తిరుపతిరెడ్డి, గండి శ్రీనివాస్, జి సంజీవరెడ్డి, పి కిషన్, రాంరెడ్డి, పంపయ్య, పాల్గొన్నారు.

ఘనంగా రాజీవ్‌గాంధీ జయంతి





హుజూరాబాద్, ఇల్లందకుంట, సైదాపూర్‌లలో రాజీవ్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

హుజూరాబాద్: స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు హుజూరాబాద్ డివిజన్‌లో ఆదివారం ఘనంగా కాంగ్రెస్ నాయకులు నిర్వహించారు. పట్టణంలోని డిపో క్రాస్ రోడ్ వద్ద గల రాజీవ్ గాంధీ విగ్రహానికి కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన దేశానికి చేసిన సేవలను పలువురు కొనియాడారు. యువత రాజీవ్‌గాంధీని స్ఫూర్తిగా తీసుకొని ముందుకెళ్లాలన్నారు. కార్యక్రమంలో నాయకులు గూడూరి స్వామిరెడ్డి, నేరేళ్ల మహేందర్‌గౌడ్, కాజీపేట శ్రీనివాస్, కొలిపాక శంకర్, సలీం, వరదాములు, శ్యాంసుందర్, శ్యాంసుందర్‌రెడ్డి, గుడ్డెల్లుల రవి, సొల్లు బాబు, మహేందర్, సుశీల, నరేష్, సమ్మయ్య, సందమల్ల బాబు, తిరుపతి, కొన్ని సమ్మిరెడ్డి, నాగరాజు, తులసి, లక్ష్మణమూర్తి, కుర్ర శ్రీనివాస్, కుమారస్వామి, ప్రభాకర్, బాలరాజు, సదానందం, ఖాలీద్, శ్రీధర్, శ్రీకాంత్, నరేష్, దుబాసి బాబు, స్వామి, కుమారస్వామి, మొగిలి, రాము తదితరులు పాల్గొన్నారు.

● జమ్మికుంట రూరల్‌లో...

జమ్మికుంట రూరల్: పట్టణంలోని స్థానిక గాంధీ చౌరస్తాలో స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలను కాంగ్రెస్ పట్టణశాఖ అధ్యక్షుడు మొలుగూరి సదయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాగేంద్ర, శ్రీనివాస్, రవి, రమేష్, నరేష్ దిలీప్, సలీంలతో పాటు పాల్గొన్నారు.

● ఇల్లందకుంటలో...

ఇల్లందకుంట: స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలను మాజీ ఎంపీటీసీ పెద్ది కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ జయ రామారావు, నాయకులు రామక్రిష్ణా, కిరణ్, రవీందర్, లక్ష్మయ్య, మల్లయ్య, అంజి, మహేశ్‌లతో తదితరులు పాల్గొన్నారు.



వీణవంకలో నివాళులు అర్పిస్తున్న నాయకులు

● సైదాపూర్‌లో...

సైదాపూర్: మండల కేంద్రంలోని కొత్త బస్టాండ్ వద్ద స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ జయంతిని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పల్లేని రవీందర్ ఘనంగా నిర్వహించారు.

రాజీవ్ గాంధీ పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు పల్లేని రవీందర్‌రావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మిట్టపెల్లి కిష్టయ్య, సర్పంచ్ దొంత సుధాకర్, సింగిల్ విండో డైరెక్టర్ అనగోని శ్రీనివాస్, నాయకులు మండల కొంరయ్య, సంతోష్, విష్ణు, చల్లూరి రవి తదితరులు పాల్గొన్నారు.

● వీణవంకలో...

వీణవంక: మండల కేంద్రంలో స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ జయంతి ఘనంగా నిర్వహించారు. అనంతరం స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండలాధ్యక్షుడు నల్లా కొండల్‌రెడ్డి, సర్పంచ్‌లు జొన్నాజుల జనార్దన్‌రెడ్డి, భద్రచారి, యూత్ కాంగ్రెస్ మండలాధ్యక్షుడు అమృత ప్రభాకర్, నాయకులు అబీరా బేగం, సయాబ్ హుస్సేన్, మ్యాక సమ్మయ్య, గంగాడి రాజిరెడ్డి, ఒడ్డెపెల్లి కొంరయ్య, సామ మల్లయ్య, మహిపాల్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను విడుదల చేయాలి

హుజూరాబాద్ టౌన్: పేద విద్యార్థులకు చెల్లించాల్సిన స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలని తెలంగాణ విద్యార్థి యువజన సమితి రాష్ట్ర అధ్యక్షుడు ఎర్ర శ్రీధర్ రెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత అసెంబ్లీ సమావేశాలలోనే పెండింగ్‌లో ఉన్న రూ.4వేల కోట్ల బకాయిలను విడుదల చేస్తానన్న కేసీఆర్ బకాయిలను విడుదల చేయకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారన్నారు. స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ సకాలంలో చెల్లించకపోవడంతో యాజమాన్యం ఒత్తిళ్ల తెస్తున్నారన్నారు. అటూ చదువుకోక, ఇటూ యాజమాన్యాల ఒత్తిళ్ల తట్టుకోలేక విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితులు నెలకొన్నాయన్నారు.

ఏకగ్రీవంగా హుజూరాబాద్ పట్టణ, మండలాధ్యక్షుల ఎన్నిక



పట్టణ, మండలాధ్యక్షులకు నియామక పత్రాలు అందజేస్తున్న చైర్మన్

హుజూరాబాద్: ఎన్నో రోజులుగా ఎదురు చూస్తున్న హుజూరాబాద్ పట్టణ, మండల కమిటీలను ఆదివారం రాష్ట్ర ఆర్థిక, పౌర సరఫరాల శాఖ మంత్రి ఈటల రాజేందర్ ఆదేశాల మేరకు నియమించినట్లు హుజూరాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎడవెల్లి కొండాల్‌రెడ్డి, నగరపంచాయతీ చైర్మన్ వడ్లూరి విజయ్‌కుమార్ తెలిపారు. హుజూరాబాద్ పట్టణాధ్యక్షుడిగా కొలిపాక శ్రీనివాస్, మండలాధ్యక్షుడిగా గోపు కొమురారెడ్డిలను నియమించినట్లు వారు తెలిపారు. ఈ మేరకు అధ్యక్షులకు నియామక పత్రాలను వారు అందజేశారు. కాగా మొన్నటి వరకు పట్టణాధ్యక్షుడిగా తాళ్లపల్లి రమేష్‌గౌడ్, మండలాధ్యక్షుడిగా ఎడవెల్లి కొండాల్‌రెడ్డిలు కొన్ని సంవత్సరాలుగా టీఆర్ఎస్ పార్టీ కోసం కృషి చేశారు. మండలాధ్యక్షుడిగా ఉన్న కొండాల్‌రెడ్డికి మార్కెట్ చైర్మన్ పదవి దక్కింది. కొలిపాక శ్రీనివాస్, గోపు కొమురారెడ్డి ఎన్నిక పలువురు టీఆర్ఎస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

ఘనంగా డాక్టర్ నరేంద్ర దబోల్కర్ వర్ధంతి

హుజూరాబాద్ టౌన్: మానవ వికాస వేదిక ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా డాక్టర్ నరేంద్ర దబోల్కర్ వర్ధంతిని స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించారు. ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మానవ వికాస వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు రొంటాల బుచ్చయ్య, బీఎస్పీ ప్రధాన కార్యదర్శి కొత్తూరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ

హుజూరాబాద్ టౌన్: సెప్టెంబర్ 9,10 తేదీలలో సూర్యాపేట జిల్లాలోని కోదాడలో జరుగనున్న మానవ వికాస వేదిక రాష్ట్ర రెండో మహా సభ పోస్టర్ల కరపత్రాలను మానవ వికాస వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడు రొంటాల బుచ్చయ్య, బీఎస్పీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తూరి రమేష్‌లు ఆదివారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బుచ్చయ్య మాట్లాడుతూ మానవ వికాస వేదిక మూఢ నమ్మకాల నిర్మూలన కోసం పలు కార్యక్రమాలు చేపడుతుందన్నారు. బాణామతి, చేతబడిలకు వ్యతిరేకంగా పోరాడుతుందన్నారు. ఈ సభలను విజయవంతంచేయాలని కోరారు.

ఆవోపా మెరిట్ అవార్డులు ప్రధానం

జమ్మికుంట రూరల్: పట్టణంలోని సువర్ణ ఫంక్షన్ హాలులో 2016-17విద్యాసంవత్సరంలో 10వతరగతిలో ప్రథమ శ్రేణి ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు ఆవోపా ఆధ్వర్యంలో మెరిట్ అవార్డులను ప్రధానం చేశారు. మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలో ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించిన 50మంది విద్యార్థులకు ఆవోపా పమెరిట్ అవార్డులు అందించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి దామెర సుధాకర్, ఆవోపా నాయకులు ముక్క రాజేశ్వరయ్య, సురేందర్, రాజు, సుధాకర్‌లతో పాటు పాల్గొన్నారు.

వయోజనులకు అక్షరాస్యత పరీక్ష

సైదాపూర్: మండలంలోని వివిధ గ్రామాలలో నేషనల్ లీటరసీ మిషన్ ఆథారిటీ(ఎన్ఎల్ఎంఎ) వారు ఎన్ఐవోస్ ద్వారా గ్రామాలలోని వయోజనులకు అక్షరాస్యత పరీక్ష నిర్వహించారు. మండలంలో మొత్తం 202 మంది హాజరై పరీక్ష రాసినట్లు ఎమ్‌సీవో భిక్షపతి తెలిపారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ రాజేందర్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

పాపన్న గుట్టలను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలి

సైదాపూర్: మండలంలోని సర్వాయి పాపన్న గుట్టలను పర్యాటక కేంద్రంగా తీర్చి దిద్దాలని సైదాపూర్ మండల సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం అధ్యక్షుడు గోపగోని నవీన్‌గౌడ్, బొంగోని రాజుగౌడ్‌లు ఒక ప్రకటనలో కోరారు. ఈ ప్రాంతంలో సర్వాయి పాపన్న నివసించిన ఆనవాళ్లు ఉన్నాయని, అంతేగాక అత్యంత ఆకర్షనీయంగా ఉండే పాపన్న చెరువు, పాపన్న కట్టిన కోట, కన్నులకు కట్టిన పచ్చదనంతో అటవీ ప్రాంతం, ప్రక్కనే రాయికల్ గుట్టలో జలపాతం పర్యాటకుల మదిని దోచేలా ఉందన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

ఇల్లందకుంట: మండలంలోని టేకుర్తి మోడల్ స్కూల్‌లో 6,7,9వ తరగతులు, ఇంటర్మీడియేట్‌లో సబ్జెక్టులు బోధించేందుకు తాత్కాలికంగా ఖాళీలు భర్తీ చేసేందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ వేణుగోపాల్‌రెడ్డి తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు ఈ నెల 21వ తేదీన పాఠశాలకు ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరు కావాలని ఆయన సూచించారు.

పెద్దమ్మ తల్లి ఆలయంలో మంత్రి పూజలు

హుజూరాబాద్ రూరల్: మండలంలోని కనుకులగిద్దె గ్రామంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నిర్మించిన పెద్దమ్మ తల్లి ఆలయాన్ని రాష్ట్ర ఆర్థిక, పౌరసరఫరాల శాఖ మంత్రి ఈటల రాజేందర్ ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి ఈటల రాజేందర్ పెద్దమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ముదిరాజ్ సంఘం నాయకులు మంత్రి ఈటలను శాలువాతో ఘనంగా సత్కరించారు. మహిళలు పెద్దఎత్తున బోనాలతో తరలివచ్చి పెద్దమ్మ తల్లికి నైవేద్యాలు సమర్పించారు. ఈ సందర్భంగా మంత్రి ఈటల మాట్లాడుతూ తెలంగాణ సాంస్కృతి, సాంప్రదాయాలకు నిలువెత్తు నిదర్శనాలు బోనాల పండుగలేనన్నారు. సమృద్ధిగా వర్షాలు, పాడి పంటలు పండాలని పెద్దమ్మ తల్లిని వేడుకున్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వం అందరికి అండగా ఉంటుందని ఆయన తెలిపారు. గతంలో ఆరు గంటల కరెంట్ ఉండేదని, ఉదయం 3 గంటలకు, రాత్రి 3గంటలకు ఉంటే యువకులు ఇళ్లల్లో పడుకునే పరిస్థితి లేదన్నారు.

టీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 24గంటల కరెంట్ గృహాలకు, వ్యవసాయానికి అందిస్తుందన్నారు. విత్తనం వేసి ఆకాశం వైపు ఎదురు చూసే పరిస్థితి వచ్చే సంవత్సరం వర్షాకాలం నుంచి తలెత్తదని, దానికి కావాల్సిన మార్గదర్శకాలను కల్పిస్తున్నామన్నారు. పెద్దమ్మ తల్లి దీవెన లు అందరికి ఉండాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో సర్పంచ్ కురిమిండ్ల పద్మ-రాజు, ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు దండవేన శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి దండవేన సంపత్, గ్రామ శాఖ అధ్యక్షుడు గొట్టం శ్యాంసుందర్, నీలం శ్రీనివాస్, చైర్మన్లు వడ్లూరి విజయ్‌కుమార్, ఎడవెల్లి కొండాల్‌రెడ్డి, పింగిలి రమేష్, నాయకులు గోపు కొమురారెడ్డి, బండ శ్రీనివాస్, కొలిపాక శ్రీనివాస్, కన్నెబోయిన శ్రీనివాస్, మొలుగూరి ప్రభాకర్, ముదిరాజ్ సంఘం సభ్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



పెద్దమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న మంత్రి ఈటల

నేడు గ్రహణం లేదు : వైదిక పురోహితుడు

కరీంనగర్ కల్చరల్: మన రాష్ట్రంలో సోమవారం సూర్యగ్రహణంకానీ, చంద్రగ్రహణం కానీ లేదని, వదంతులు నమ్మవద్దని వైదిక పురోహితుడు మంగళంపల్లి శ్రీనివాసశర్మ ఒక ప్రకటనలో తెలిపారు. ఫేస్‌బుక్‌లు, వాట్సాప్‌ల ద్వారా ప్రచారం జరుగుతుందని వాటిని నమ్మవద్దని పేర్కొన్నారు. ఇటీవల వచ్చిన చంద్ర గ్రహణంతో పాటు సమ్మక్క పూర్ణిమకు మరో గ్రహణం ఉందని ఈ సంవత్సరంలో ఇదే గ్రహణాలని, అన్ని పంచాంగాలు స్పష్టం చేశాయని తెలిపారు. 25న వినాయక చవితి, సెప్టెంబర్ 3న నిమజ్జనం జరుపుకోవాలని సూచించారు.

క్యూసీ లేక పేరుకు పోతున్న ఫైళ్లు

- ఫైనల్ బిల్స్ కోసం కాంట్రాక్టర్ల ప్రదక్షిణ
- అభివృద్ధి పనులపై ప్రభావం
- పట్టనట్లు వ్యవహరిస్తున్న బల్దియా అధికారులు

కరీంనగర్ టౌన్: నగరపాలక సంస్థలో ఎక్కడి ఫైళ్లు అక్కడే పేరుకుపోతున్నాయి. అధికారుల నిర్లక్ష్యం, సిబ్బంది అలసత్వంతో నగర ప్రజలే కాకుండా నగర అభివృద్ధిలో భాగస్వాములవుతున్న కాంట్రాక్టర్లకు కూడా ఇబ్బందులు తప్పడం లేదు. నగరంలో వివిధ పథకాల ద్వారా మంజూరైన నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులకు సంబంధించిన క్వాలిటీ కంట్రోల్ సర్టిఫికెట్లను జారీ చేసే సంస్థ గడువు పూర్తయి దాదాపు 6 నెలలు గడిచింది. అయినా కొత్తగా టెండర్లు నిర్వహించకపోవడం, ప్రస్తుతం ఉన్న ఆ సంస్థకు గడువు ఒప్పందాన్ని పెంచకపోవడంతో క్వాలిటీ కంట్రోల్ సర్టిఫికెట్ల జారీ నిలిచిపోయింది. దీనితో 13వ, 14వ ఆర్థిక సంఘం, ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్, ఇతర కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రత్యేక నిధులు, మున్సిపల్ జనరల్ ఫండ్‌తో చేపట్టిన అభివృద్ధి పనుల ఫైనల్ బిల్లులు చెల్లించడం లేదు. ఫైనల్ బిల్లుల కోసం కాంట్రాక్టర్లు రోజూ అధికారుల చుట్టూ తిరుగుతున్నా సంబంధిత అధికారులు స్పందించడం లేదని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికే ఫైనల్ బిల్లుల కోసం పనిచేసిన కాంట్రాక్టర్లు కమిషనర్, మేయర్‌తోపాటు పాలకవర్గసభ్యుల వద్దకు వెళ్లి క్వాలిటీ కంట్రోల్ సంస్థ నుంచి సర్టిఫికెట్లు నిలిపివేయడంతో ఇబ్బందులు పడుతున్నామని వాపోయారు. అయినా తమకు న్యాయం జరుగడం లేదని కాంట్రాక్టర్లు వాపోతున్నారు. కాంట్రాక్టర్లకు పనిచేసిన బిల్లులను చెల్లించకపోవడంతో తిరిగి వారు కొత్తగా తీసుకున్న పనులను సకాలంలో చేయడం లేదని, బిల్లుల పెండింగ్ ప్రభావం కొత్తపనులపై పడుతుందని కార్పొరేటర్లు పేర్కొంటున్నారు. నిబంధనల మేరకు గడువు పూర్తి కాకముందే క్వాలిటీ కంట్రోల్ సంస్థ కోసం టెండర్లను నిర్వహించాలి. ఒకవేళ ఏదైనా కారణంతో టెండర్లను నిర్వహించని పక్షంలో పాత సంస్థ గడువును పొడగించాలి. అయితే ఇక్కడ ఆ రెండు చేయకపోవడంతో ఫైనల్ బిల్లుల ఫైళ్లు పేరుకుపోతున్నాయని, బిల్లులు రాక తాము అప్పులు చేయాల్సి వస్తోందని కాంట్రాక్టర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా మేయర్, కమిషనర్లు ఈ విషయంలో జోక్యం చేసుకొని సమస్యను పరిష్కరించాలని కాంట్రాక్టర్లు కోరుతున్నారు.

జంతర్ మంతర్ వద్ద ధర్నాకు సీపీఐ నాయకులు



ఢిల్లీ ధర్నాకు బయలు దేరుతున్న సీపీఐ నాయకులు

టవర్‌సర్కిల్: హైదరాబాద్ ధర్నా చౌక్ ఎత్తివేతను నిరసిస్తూ సోమవారం ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద ధర్నా చౌక్ పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించే ధర్నాకు ఆదివారం కరీంనగర్ నుంచి సీపీఐ జిల్లా కార్యదర్శి కోమటిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో దాదాపు 30 మంది కార్యకర్తలు వెళ్లారు. ఆదివారం ఉదయం కరీంనగర్ నుంచి రామగుండం రైల్వేస్టేషన్‌కు సీపీఐ కార్యకర్తలు వెళ్లి అక్కడి నుంచి రైల్‌లో ఢిల్లీకి బయలు దేరారు. ఢిల్లీకి వెళ్తున్న వారిలో జగిత్యాల జిల్లా కార్యదర్శి బోయిని అశోక్, కరీంనగర్ జిల్లా కార్యవర్గ సభ్యుడు అందె స్వామి, లక్ష్మీనారాయణ, ఏఐవైఎఫ్ నాయకులు కసిరెడ్డి మణికంఠరెడ్డి, బోనగిరి మహేందర్, కేదారి, కె జయపాల్‌రెడ్డి, అందె చిన్నస్వామి, బూడిద సదాశివ, సృజన్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

రామేశ్వరాలయంలో
విశేష పూజలు

కరీంనగర్ కల్చరల్: పవిత్ర శ్రావణ మాసంలో మాసశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని. ఆదివారం నగరంలోని శివాలయాల్లో ఉదయం నుంచి అఖండ భజనలు, అభిషేకాలు, అలంకరణలు జరిగాయి. రామేశ్వరాలయంలో ఉదయం నుంచి విశేష రుద్రాభిషేకాలు, అర్చనలు సాయంత్రం భక్తి గీతాలు ఆలపించారు. ఆలయ కమిటీ చైర్మన్ వెంకటేశ్వరశర్మ, ప్రధాన కార్యదర్శి చల్లా మోహన్‌రెడ్డి, ఆలయ నిర్వాహకులు సంగీత విభావరి బృందాన్ని ఘనంగా సత్కరించారు. పురోహితులు మంగళంపల్లి శ్రీనివాసశర్మ, ఆలయ అర్చకులు పురుమల్ల శ్రీనివాసశర్మ ప్రసాదాలు ఇచ్చి ఆశీర్వచనాలు చేశారు. కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఈ-లైబ్రరీల్లో ఉద్యోగావకాశాలు కల్పించాలని వినతి



ఎంపీకి వినతిపత్రం సమర్పిస్తున్న దృశ్యం

కరీంనగర్ కల్చరల్: గ్రంథాలయ సమాచార శాస్త్రం చదివిన నిరుద్యోగులకు త్వరలో కరీంనగర్‌లో ఏర్పాటు చేయబోయే ఈ-లైబ్రరీల్లో గ్రంథపాలకుల ఉద్యోగావకాశాలు కల్పించాలని ఆదివారం సదరు నిరుద్యోగులు ఎంపీ వినోద్‌కుమార్‌కు ఆయన నివాసంలో వినతిపత్రం సమర్పించారు. గ్రంథాలయాలు, పాఠశాలలు, కళాశాలల్లో గ్రంథపాలకుల పోస్టులు భర్తీ చేయాల్సి ఉందని తెలంగాణ రాష్ట్రం సిద్ధించాక ఉద్యోగాల కోసం ఎదురు చూస్తున్నామని పేర్కొన్నారు. ఎంపీ కలుగజేసుకొని ఉద్యోగాలు వచ్చేలా చూడాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఏనుగు రవీందర్ రెడ్డి, ముదుగంటి సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు.

డిప్యూటీ మేయర్ జన్మదిన వేడుకలు



డిప్యూటీ మేయర్ జన్మదిన వేడుకలు నిర్వహిస్తున్న నాయకులు

టవర్‌సర్కిల్: నగర డిప్యూటీ మేయర్ గుగ్గిళ్లపు రమేశ్ జన్మదినాన్ని పురస్కరించుకొని నగరంలోని టవర్ వద్ద గుగ్గిళ్లపు యువసేన ఆధ్వర్యంలో బర్త్ డే కేక్‌ను కట్ చేశారు. అనంతరం శివాలయంలో అభిషేకం, అర్చన పూజలు నిర్వహించారు. పలువురికి స్వీట్లు పంచారు. కార్యక్రమంలో యువసేన అధ్యక్షుడు గుర్రాల గణేశ్, కందుకూరి సాయికృష్ణ, బోయిని నాగరాజు, శ్రీరాముల కుమార్, పగడాల మహేందర్, ఎండీ అఖిల్, బి లక్ష్మణ్, అర్జున్, కాంట్రాక్టర్ మహేందర్, వంశీ, రంజిత్, జి మనీశ్వర్ పాల్గొన్నారు.

జిల్లా రెడ్డి సంక్షేమ సంఘం
ఎన్నికల షెడ్యూల్ ఖరారు

కొత్తపల్లి: రాజాబహదూర్ వెంకటరామారెడ్డి విజ్ఞాన పరిషత్ (జిల్లా రెడ్డి సంక్షేమ సంఘం) ఎన్నికల షెడ్యూల్‌ను ఆదివారం ఆసంఘ ఎన్నికల అధికారి నల్ల సుదర్శన్‌రెడ్డి సీతారాంపూర్‌లోని ఆర్‌బీవీఆర్‌ఆర్ బీఈడీ కళాశాలలో విడుదల చేశారు. ఈనెల 26వ తేదీన నామినేషన్ పత్రాలు అమ్మడం, 27న నామినేషన్ పత్రాల స్వీకరణ, 28న ఉప సంహరణ, వచ్చే నెల 3వ తేదీన ఉదయం 8గంటల నుంచి 4 గంటలలో పు ఓట్ల లెక్కింపు ఉంటుందని తెలిపారు. ఎన్నికైన కార్యవర్గ సభ్యులతో అదే రోజు సాయంత్రం ప్రమాణ స్వీకారం ఉంటుందని తెలిపారు. పోస్టులకు నామినేషన్ ఫీజులు అధ్యక్షుడు, కార్యదర్శులు, ట్రెజరర్‌కు 5వేలు, మిగతా పోస్టులకు 2వేల రూపాయలు నామినేషన్ ఫీజు చెల్లించాలని, తిరిగి ఇవ్వబడదని తెలిపారు.

లఘు చిత్ర షూటింగ్ ప్రారంభం

కరీంనగర్ కల్చరల్: ఎంఎస్ టాలెంట్ హబ్ మూవీమేకర్స్ నిర్మాణంలో వర్ష, చరణ్, రవళి నటిస్తున్న అమ్మాయి-చాలా బిజీ షార్ట్ ఫిల్మ్ షూటింగ్‌ను ఉజ్వల పార్కు, డ్యాం కట్టపై ట్రాఫిక్ ఎస్ఐ శేఖర్‌బాబు క్లాప్ కొట్టి ప్రారంభించారు. ఆత్మహత్యలు చేసుకోవద్దని కోరుతూ సందేశాత్మకంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నట్లు చిత్ర బాధ్యులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చిత్ర దర్శకుడు మల్లేశం, ఎం శ్రీనివాస్, రాజీవ్, మోహన్, రామ్, తదితరులు పాల్గొన్నారు.



క్లాప్ కొడుతున్న ఎస్ఐ శేఖర్‌బాబు

డిప్లొమాలో అనుప్రియకు గోల్డ్‌మెడల్



గోల్డ్‌మెడల్ అందుకుంటున్న అనుప్రియ

టవర్‌సర్కిల్: నగరంలోని అహ్మద్‌పురకు చెందిన కొండమీది తిరుపతి కుతూరు అనుప్రియ డిప్లమా(ఈసీఈ)లో వాగేశ్వరీ ఇంజనీరింగ్ కళాశాలలో 88.4 శాతం మార్కులు సాధించి గోల్డ్‌మెడల్ సాధించింది. కళాశాలలో జరిగిన వార్షికోత్సవ దినోత్సవంలో కళాశాల కార్యదర్శి డాక్టర్ జీవీఎస్ శ్రీనివాస్ చేతుల మీదుగా బంగారు పతకం అనుప్రియ తీసుకుంది. పేద కుటుంబానికి చెందిన అనుప్రియ డిప్లమాలో గోల్డ్‌మెడల్ సాధించడంపై నగర డిప్యూటీ మేయర్ గుగ్గిలపు రమేశ్, పలువురు అభినందించారు.

మండలంలో ఎన్ఐవోస్ పరీక్షలు

కొత్తపల్లి: కరీంనగర్ రూరల్, కొత్తపల్లి మండలంలోని 30 గ్రామాల్లో ఆదివారం సాక్షర భారత్ ఎన్ఐవోఎస్ పరీక్షలు నిర్వహించారు. 270 మంది అభ్యాసకులకు గాను 267 మంది పరీక్షకు హాజరైనట్లు సాక్షర భారత్ మండల కో-ఆర్డినేటర్ గుడిపాక మహేందర్ తెలిపారు. పరీక్ష కేంద్రాలను సూపర్‌వైజర్ ఆదిరెడ్డి, కో-ఆర్డినేటర్ మహేందర్ సందర్శించారు.



రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు వావిలాలపల్లిలోని రోడ్డుపై ఉన్న గుంతల్లో నీరు నిలిచి రాకపోకలకు ఇబ్బందిగా మారింది. చుట్టూ పాఠశాలలు, కళాశాలలు ఉన్నందున అధికారులు స్పందించి రోడ్డు మరమ్మతులపై చర్యలు తీసుకుంటే బాగుంటుందని స్థానికులు కోరుతున్నారు.

- గణేశ్‌నగర్

విలేకరుల ఫోన్ నంబర్లు

మానకొండూర్	91005 73922
తిమ్మాపూర్	88863 61515
శంకరపట్నం	98665 69102
గన్నేరువరం	94413 92974
చిగురుమామిడి	94402 84269

మార్కెట్ గోదాం ప్రారంభోత్సవమెప్పుడో?

● పట్టించుకోని అధికారులు

శంకరపట్నం: కోట్లాది రూపాయలు వెచ్చించి నిర్మించిన మార్కెట్ గోదాం ప్రారంభోత్సవానికి నోచుకోకపోవడంతో రైతులు విస్మయాన్ని వ్యక్తం చేస్తున్నారు. కేశవపట్నం ప్రధాన రహదారి సమీపంలోని ఉప మార్కెట్ యార్డులో అన్ని హంగులతో 5వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోదాంను నిర్మించి నెలలు గడుస్తున్నా ప్రారంభించడం లేదు. రూ. 3కోట్ల వ్యయంతో నిర్మంచిన గోదాంను ప్రారంభించేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు ముందుకు రావడంలేదని రైతులు ఆరోపిస్తున్నారు. స్థానిక ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ఆదేశాలతో సదరు కాంట్రాక్టర్ గోదాం నిర్మాణ పనులను సకాలంలో పూర్తి చేశారు. అధికారులు స్పందించి గోదాం ప్రారంభోత్సావానికి కృషి చేయాలని రైతులు కోరుతున్నారు.



ప్రారంభోత్సవానికి నోచుకొని గోదాం

● ప్రారంభోత్సావానికి కృషి చేస్తా..

\- కల్లూరి పోచయ్య, వ్యవసాయ కమిటీ వైస్ చైర్మన్, హుజూరాబాద్



గోదాం ప్రారంభిస్తే రైతులు తమ ధాన్యాన్ని నిల్వ చేసుకునే అవకాశం ఉంటుంది. లేకుంటే రైతులు తీవ్రమైన ఇబ్బందులుపడ తారు. మంత్రులు ఈటల రాజేందర్, హరీష్‌రావు, ఎమ్మెల్యే రసమయి బాలకిషన్‌ను కలిశా. త్యరలో ప్రారంభిస్తామని చెప్పారు. గోదాం ప్రారంభోత్సావానికి కృషి చేస్తా.

అభివృద్ధిపై శ్వేతపత్రం విడుదల చేయాలి

● తెలుగు యువత జిల్లా అధ్యక్షుడు గాదె మహేశ్



సమావేశంలో పాల్గొన్న తెలుగుదేశం నాయకులు

తిమ్మాపూర్: మూడేళ్లలో ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ నియోజకవర్గంలో చేసిన అభివృద్ధిపై శ్వేతపత్రం విడుదల చేయాలని తెలుగు యువత జిల్లా అధ్యక్షుడు గాదె మహేశ్ డిమాండ్ చేశారు. మండలంలోని అల్గునూర్‌లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే రసమయి అందుబాటులో ఉండటం లేదని ఆరోపించారు. రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో డబుల్ బెడ్‌రూం ఇళ్లు దాదాపు 50శాతం పూర్తి కావస్తున్న నియోజకవర్గంలో ఒక్కటి కూడ మొదలు పెట్టక పోయిన ఘనత ఎమ్మెల్యే రసమయికే దక్కిందన్నారు. రసమయి దత్తత తీసుకున్న రామకృష్ణకాలనీలో మట్టి రోడ్డు కనిపించకుండా చేస్తానని రెండున్నర సంవత్సరాలు గడుస్తున్నా హామీ నిలబెట్టుకోలేదని విమర్శించారు. కార్య క్రమంలో రాష్ట్ర నాయకుడు పుట్ట నరేందర్, మండల అధ్యక్షుడు గోపు మల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, గ్రామశాఖ అధ్యక్షుడు రాములు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రాజీవ్‌గాంధీ జయంతి

మానకొండూర్/చిగురుమామిడి/శంకరపట్నం: నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ జయంతిని కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు రాజీవ్‌గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ దేశానికి రాజీవ్ గాంధీ చేసిన సేవలను కొనియాడారు. ఆయా కార్యక్రమాల్లో పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు పరామర్శ

తిమ్మాపూర్: మండలంలోని అల్గునూర్‌లో ఇటీవల మృతి చెందిన పలువురు బాధిత కుటుంబాలను ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ఆదివారం పరామర్శించారు. అల్గునూర్‌కు చెందిన వడకాపురం సత్యనారాయణ, వడకాపురం వెంకటేశం అనారోగ్యంతో మరణించారు. వారి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే పరామర్శించి సానుభూతి తెలిపారు. ఆయన వెంట అల్గునూర్ సర్పంచ్ చిందం కిష్టయ్య, టీఆర్ఎస్ నాయకులు, తదితరులు ఉన్నారు.

జంతర్‌మంతర్‌కు తరలిన నాయకులు

చిగురుమామిడి: జంతర్ మంతర్ వద్ద సీపీఐ ధర్నాకు ఆ పార్టీ జిల్లా కార్యదర్శి కొమటిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో మండలం నుంచి పలువురు నాయకులు తరలివెళ్లినట్లు మండల కార్యదర్శి ఎలగందుల రాజయ్య తెలిపారు. తరలివెళ్లిన వారిలో రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు అందెస్వామి, సర్పంచ్ లు కొమటిరెడ్డి జైపాల్‌రెడ్డి, వేణు, శ్రీనివాస్, అందె చిన్నస్వామి, శ్రీనివాస్, సింగిల్ విండో డైరెక్టర్ లక్ష్మీనారాయణ, సంపత్, సారయ్య, శేఖర్, బూడిద సదాశివ్, గట్టు మధు తదితరులు ఉన్నారు.

ఎన్ఐఓఎస్ ఆధ్వర్యంలో అక్షరాస్యత పరీక్ష

తిమ్మాపూర్: మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలు, సాక్షర భారత్ కేంద్రాలలో అక్షరాస్యత పరీక్ష నిర్వహించారు. మండలంలో 180 మందికి గానూ 171 మంది పరీక్షకు హాజయ్యారని సాక్షరభారత్ మండల కోఆర్డినేటర్ సంతోష్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో రామకృ ష్ణకాలనీ సర్పంచ్ కిన్నెర సారయ్య, ఉపసర్పంచ్ ప్రణీత్‌రెడ్డి, జుగుండ్ల సర్పంచ్ సాయిల్ల రేణుక, పరీక్ష నిర్వహణ కో ఆర్డినేటర్లు వేల్పుల పద్మ, సతీష్, సాగర్, శేషాచారి, రమణ తదితరులు పాల్గొన్నారు.

మానకొండూర్: మండలంలోని వివిధ గ్రామాల్లో ఆదివారం నిర్వహించిన ఎన్ఐఓఎస్ పరీక్షకు 193 మంది అభ్యాసకులు హాజరయ్యారు. నేషనల్ ఇన్స్టూట్ ఆఫ్ ఓపెన్ స్కూల్ ఆధ్వర్యంలో ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు సాక్షరభారత్ కో-ఆర్డినేటర్ల సమక్షంలో పరీక్ష నిర్వహించారు. బడిమానేసిన, గతంలో సీగ్రేడ్ సాధించిన 240 మందికి గాను 193 మంది అభ్యాసకులు పరీక్ష రాసినట్లు మండల కో-ఆర్డినేటర్ పిట్టల సంపత్ తెలిపారు.

గన్నేరువరం: మండల వ్యాప్తంగా ఎన్ఐఓఎస్ పరీక్షలు సజావుగా జరిగాయని ఉమ్మడి మండల కో-ఆర్డినేటర్ ఉదయ్‌కుమార్ ఆదివారం తెలిపారు. మండలంలో వయోజనులు, డ్రాప్అవుట్ 140 మంది పరీక్షలు రాశారని తెలిపారు. ప్రతి గ్రామంలోనప్రభుత్వ పాఠశాలలు, గ్రామ పంచాయతీ కార్యాలయాల వద్ద ఎన్ఐఓఎస్ పరీక్షలు నిర్వహించారు.



ఎన్ఐఓఎస్ పరీక్ష రాస్తున్న అభ్యాసకులు

శంకరపట్నం: మండలంలోని అన్ని గ్రామాల్లో ఎన్ఓఎస్ పరీక్షలు నిర్వహించినట్లు ఎమ్‌సీవో శ్రీనివాస్ ఆదివారం తెలిపారు. 254 అభ్యాసకులకు గాను 224 మంది పరీక్షలకు హాజరయ్యారన్నారు.

కాంగ్రెస్ గ్రామ కమిటీల ఏర్పాటు

మానకొండూర్: మండలంలోని ముంజంపల్లి, ఈదులగట్టెపల్లి గ్రామాల్లో కాంగ్రెస్ నూతన కమిటీలు ఏర్పాటయినట్లు పార్టీ మండల అధ్యక్షుడు యాళ్ల వెంకట్‌రెడ్డి ఆదివారం తెలిపారు. ముంజంపల్లి అధ్యక్ష కార్యదర్శులుగా నందగిరి రవీంద్రాచారి, కాసం శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యక్షుడిగా ఏగొల్లపు శ్రీనివాస్‌గౌడ్, పాశం కనుకయ్య, కోశాధికారిగా మాడ సంపత్‌రెడ్డి, 10 మంది కార్యవర్గ సభ్యులను నియమించారు. ఈదులగట్టెపల్లి అధ్యక్షకార్యదర్శులుగా చెలికాని సదయ్య, ఠాకూరి సత్యనారాయణ, ఉపాధ్యక్షుడిగా బెడద సుధాకర్, సంయుక్త కార్యదర్శిగా ఆరెల్లి లక్ష్మయ్య, కోశాధికారిగా సంగ మల్లయ్య, కార్యవర్గ సభ్యులను నియమించినట్లు తెలిపారు.

మండపాల నిర్వాహకులకు అవగాహన

శంకరపట్నం: కేశవపట్నం పోలీస్‌స్టేషన్‌లో వినాయక చవితి ఉత్సవాల కమిటీ నిర్వాహకులకు ఎస్సై ఎల్ శ్రీను ఆదివారం అవగాహన క ల్పించారు. నిర్వాహకులు వినాయక మండపాల వ ద్ద ఏర్పాటు చేసేందేకు అనుమతులు పొందాలన్నారు. నిబంధనలను అతిక్రమిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ జయశం కర్, వినాయక మండపాల నిర్వాహకులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎస్సై ఎల్ శ్రీను

మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం

శంకరపట్నం: కేశవపట్నంలో మృతి చెందిన మ్యాకల మధునమ్మ కుటుంబసభ్యులకు ఆదివారం గ్రామ సర్పంచ్ మోత్కూరి రమాదేవి, ఉపసర్పంచ్ బొంగోని కుమార్, వార్డు సభ్యులు కలిసి రూ. 10వేల ఆర్థిక సాయం చేశారు. మధునమ్మ 30 సంవత్సరాలకు పైగా గ్రామ పంచాయతీ కార్మికులుగా పని చేసింది. కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు సమ్మయ్య, కొంరయ్య, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కనుకయ్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పోచమ్మ బోనాలు

చిగురుమామిడి: మండలంలోని ఉల్లంపల్లిలో బద్దిపోచమ్మ తల్లి బోనాలను ఆదివారం ఘనం గా నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ కొత్త వీరవ్వ-కైలాసం, ఎంపీటీసీ కానవేరి కరుణ-శ్రీనివాస్, ఉప సర్పంచ్ కోల వెంకటస్వామి గ్రామస్థులు పాల్గొన్నారు.



ఊరేగింపుగా వెళుతున్న గ్రామస్తులు

తిమ్మాపూర్: మండలంలోని అల్గునూర్‌లో గంగమ్మ మైసమ్మ బోనాలు ఆదివారం నిర్వహించారు. గంగమ్మ మైసమ్మల విగ్రహాలను ప్రతిష్టాపించారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ హాజరయ్యారు. కార్యక్రమంలో అల్గునూర్ సర్పంచ్ చిందం కిష్టయ్య, మండల టీఆర్ఎస్ అధ్యక్షుడు ఎడ్ల జోగిరెడ్డి, ఉపాధ్యక్షుడు మాతంగి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

రజకులు ఆత్మగౌరవ పోరాటానికి సిద్ధం కావాలి

● రజక ఎస్సీ సాధన సమితి రాష్ట్ర కన్వీనర్ శ్రీలక్ష్మి

తిమ్మాపూర్: ప్రభుత్వాలపై ఉద్యమించేందుకు రజకులు ఆత్మ గౌరవ పోరాటాలకు సిద్ధం కావాలని ఎస్సీ సాధన సమితి రాష్ట్ర కన్వీనర్ కొత్తకొండ శ్రీలక్ష్మి పిలుపునిచ్చారు. రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలని రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న పాదయాత్ర ఆదివారం అల్గునూర్‌కు చేరుకుంది. రజకులు, అన్ని పార్టీల నాయకులు ఆమెకు ఘన స్వాగతం పలికారు. అల్గునూర్ కూడలి వద్ద ఆమె అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశంలోని 18 రాష్ట్రాలు, 3 కేంద్ర పాలిత ప్రాంతాల్లో రజకులు ఎస్సీ జాబితాలో ఉన్నారని తెలిపారు. అన్ని రకాలుగా వెనుకబడిన రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రజకుల సంక్షేమం కోసం బడ్జెట్‌లో 250 కోట్ల నిధులు కేటాయించినట్లు ప్రకటించిన కేసీఆర్ ఇప్పటి వరకు ఆ దిశగా చర్యలు చేపట్టలేదని విమర్శించారు. కార్యక్రమంలో రజక సంఘం అధ్యక్షుడు తొర్తి సత్తయ్య, రజక యువజన సంఘం గౌరవ అధ్యక్షుడు కాల్వ మల్లేశం, అధ్యక్షుడు తొర్తి అరవింద్, టీడీపీ మండల అధ్యక్షుడు గోపు మల్లారెడ్డి, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు గూడ కనకయ్య, బీజేపీ గ్రామ అధ్యక్షుడు పున్నం అంజయ్య, వైఎస్ఆర్‌సీపీ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు కంది వెంకటరమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న శ్రీలక్ష్మి

మానకొండూర్: రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలని ఎస్సీ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షురాలు కొత్తకొండ శ్రీలక్ష్మి డిమాండ్ చేశారు. రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలని కోరుతూ ఖమ్మం జిల్లా భద్రాచలంలో ప్రారంభించిన పాదయాత్ర ఆదివారం మానకొండూర్‌కు చేరుకుంది. ఈ సందర్భంగా ఆమె విలేకరులతో మాట్లాడుతూ రజకులు విద్య, ఉద్యోగ, ఆర్థిక, రాజకీయ, సామాజిక రంగాల్లో వెనుకబడి పోయారన్నారు. ప్రభుత్వాలు మారినా రజకుల జీవితాలు మారడం లేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. రజకులు తరతరాలుగా వెట్టిచాకిరి చేస్తూ తీవ్రమైన అణిచివేతకు గురవుతున్నారని తెలిపారు. రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ఇప్పటికీ సాంఘీక బహిష్కరణలు జరుగుతూనే ఉన్నాయన్నారు. ఇటీవల రంగారెడ్డి జిల్లాలో ఇద్దరు రజక మహిళలు ప్రమాదవశాత్తు చెరువులో జారిపడి మృతి చెందినా పాలకులు పట్టించుకోలేదని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రజకుల సంక్షేమాన్ని విస్మరించాయని ఆరోపించారు. చెరువుకట్ట బస్టాండ్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి ఆమె పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో రజక సంఘం మండల అధ్యక్షుడు ముత్తునూరు కొమురయ్య, గ్రామ కార్యదర్శి కొత్తకొండ శంకర్, గౌరవాధ్యక్షుడు కొత్తకొండ నాగరాజు, రాయికంటి కుమార్, గుండేటి సతీష్, పూసాల మహేశ్, దండు విష్ణు, శ్రీనివాస్, భరత్, రాజేశ్, కుమార్, మనోజ్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధికి బాటలు..

● 1.33 కోట్లతో ఆయుష్ భవన నిర్మాణం
● 'ఆంధ్రజ్యోతి'తో ఎంపీ బి వినోద్ కుమార్

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి, కరీంనగర్)

కరీంనగర్ జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించేందుకు బాటలు వేస్తున్నామని, విద్యా, వైద్య, పరిశ్రమల రంగాల ద్వారా జిల్లా ప్రగతిని సాకారం చేస్తామని ఇందుకోసం ప్రణాళికను రూపొందించడమే కాకుండా దాని అమలు దిశగా చర్యలు తీసుకుంటున్నామని కరీంనగర్ ఎంపీ బి వినోద్ కుమార్ అన్నారు. ఆదివారం ఆయన 'ఆంధ్రజ్యోతి'తో ప్రత్యేకంగా మాట్లాడుతూ నాడు తెలంగాణ ఉద్యమ సాధన కోసం ఎలా పనిచేశామో నేడు అభివృద్ధి కోసం అలాగే కృషి చేస్తున్నామని చెప్పారు. కరీంనగర్ జిల్లాను సర్వతోముఖాభివృద్ధి సాధించే దిశగా నడిపిస్తామని అన్నారు. కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహిస్తున్న ఆయుష్ కేంద్రాన్ని రాంనగర్‌లో ఉన్న పాత దూరదర్శన్ ఆవరణలోకి తరలించనున్నామని చెప్పారు. ఇక్కడ ఆయుష్ భవన నిర్మాణం కోసం 1.33 కోట్ల రూపాయలు మంజూరు చేయాలని ప్రతిపాదనలు పంపించగా ప్రస్తుతం ఫైనాన్స్ శాఖ వద్ద ఫైలు ఉందని, త్వరలోనే ఈ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తామన్నారు. కరీంనగర్ జిల్లా కేంద్ర ఆసుపత్రిలో గైనకాలజీ విభాగంలో డీఎన్‌బీ(పీజీ) కోర్సులు చేపట్టనున్నారని అన్నారు. 12 నుంచి 18 సీట్లు ఈ ఆసుపత్రికి కేటాయించేలా ప్రతిపాదనలు పంపించామని అన్నారు.

● ఐటీ పార్క్‌లో పరిశ్రమల కోసం త్వరలో అమెరికాకు

మానేరు రివర్ ఫ్రంట్ వద్ద ఐటీ టవర్ నిర్మాణం చేసి ఇంకుబేషన్ సెంటర్‌ను నెలకొల్పనున్నామని ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వం 25 కోట్లతో ప్రతిపాదనలకు ఆమోదం తెలిపిందని ఎంపీ అన్నారు. త్వరలోనే తాను, రాష్ట్ర ఐటీశాఖ మంత్రి కె తారకరామారావు, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ అమెరికా వెళ్లి ఎంటర్‌ప్రెన్యూర్స్‌ను ఆహ్వానించనున్నామని అన్నారు.

● రుక్మాపూర్‌లో వ్యవసాయానుబంధ పరిశ్రమలు

రుక్మాపూర్‌లో ఉన్న ప్రభుత్వ స్థలంలో మొక్కజొన్న, వరి, పండ్ల ఆధారిత పరిశ్రమలు నెలకొల్పడానికి ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నామని, ఇక్కడ పలు వ్యవసాయాధారిత పరిశ్రమలు నెలకొల్పడానికి అవకాశాలున్నందున కేంద్రం నుంచి కూడా నిధుల మంజూరుకి ప్రయత్నం చేస్తున్నామని ఎంపీ వివరించారు. ఎల్‌ఎండీలోగల కేంద్రీయ విద్యాలయంలో ఈ సంవత్సరం నుంచే 11వ తరగతిలో విద్యాబోధన ప్రారంభించనున్నారని, పాఠశాలలోగల ఉపాధ్యాయుల ఖాళీలన్నింటిని త్వరలో భర్తీ చేస్తారని చెప్పారు.

● కరీంనగర్ డెయిరీ విస్తరణ

కరీంనగర్ డెయిరీని విస్తరిస్తూ నర్మాల వద్ద కొత్తగా దీని శాఖను ప్రారంభించనున్నామని అన్నారు. ఇందుకోసం 20 ఎకరాల స్థలాన్ని కూడా ఎంపిక చేస్తున్నామని, ఈ శాఖ ద్వారా కరీంనగర్ పాత జిల్లా పరిధిలోనే కాకుండా నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల్లో కూడా పాడి పరిశ్రమ అభివృద్ధి చెందుతుందన్నారు.

● సిరిసిల్ల అపెరల్ పార్కులో బ్రాండెడ్ కంపెనీలు

రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ చేతులమీదుగా సిరిసిల్ల జిల్లా కేంద్రంలో అపెరల్ పార్కుకు త్వరలో శంకుస్థాపన జరగనున్నదని వినోద్‌కుమార్ చెప్పారు. రెడీమేడ్ దుస్తుల తయారీని చేపట్టేందుకు బ్రాండెడ్ కంపెనీలను ఇక్కడికి రప్పించేందుకు ప్రయత్నం చేస్తున్నామని అందులో భాగంగానే తాను, ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ సెప్టెంబర్ మొదటి వారంలో ముంబాయి వెళ్తున్నామని, అక్కడ ఈ కంపెనీల వారితో సమావేశం ఏర్పాటు చేసి పెట్టుబడుల విషయమై చర్చించనున్నామన్నారు.



కరీంనగర్ ఎంపీ వినోద్‌కుమార్

ఇక్కడ పాలసేకరణ చేయడంతోపాటు విక్రయాలను కూడా విస్తరించే అవకాశం కలుగుతుందని ఎంపీ అన్నారు.

● నర్మాలలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్

నర్మాల ప్రాజెక్టు వద్దనే ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్‌ను కూడా త్వరలో ప్రారంభించేందుకు ఐటీశాఖ మంత్రి కేటీఆర్ కృషి చేస్తున్నారని, మామిడి, జామ, సీతాఫలాలతో ఇక్కడ జ్యూస్ తయారీ ఇతర ఉత్పత్తుల తయారీ కోసం పరిశ్రమలను నెలకొల్పనున్నారని అన్నారు. ఉత్తర తెలంగాణ జిల్లాలకు కేంద్రంగా ఉన్న కరీంనగర్ విద్యా, వైద్య, ఐటీ రంగాల్లో అభివృద్ధి చెందే దిశగా తెలంగాణ ప్రభుత్వం దృష్టి సారిస్తున్నదని, ఎంపీగా తన నియోజకవర్గ పరిధిలో ఈ అభివృద్ధిని సాధించడంతోపాటు పాత కరీంనగర్ జిల్లా అంతటా అభివృద్ధి కార్యక్రమాలు విస్తరించేలా తాను తోడ్పాటునందిస్తానన్నారు. ఏ జిల్లాకు వెళ్లినా 15, 20 కిలో మీటర్ల దూరంలోనే మరో జిల్లా ప్రారంభమవుతుందని దీంతో జిల్లాలు వేరనే భావనే లేకుండా ప్రజలందరు ఎక్కడ అభివృద్ధి జరిగినా వాటి ఫలితాలను అనుభవించడానికి ఆయా కార్యక్రమాలను ఆహ్వానిస్తారని వివరించారు.

బాల భీముడు..



ప్రభుత్వాసుపత్రిలో జన్మించిన 4.5కిలో బాలభీముడు

కళ్యాణ్‌నగర్: గోదావరిఖని ప్రభుత్వాసుపత్రిలో ఆదివారం ఓ ఛోటాభీమ్ జన్మించాడు. తుమ్మ మహేశ్వరి ప్రసవం కోసం గోదావరిఖని ప్రభుత్వాసుపత్రికి రాగా వైద్యులు సాధారణ ప్రసూతి నిర్వహించారు. ఆమె 4.5కిలోల బరువున్న బాబుకు జన్మనిచ్చింది. మంచిర్యాల జిల్లా చెన్నూరు మండలం బడ్డిగూడెంకు చెందిన మహేశ్వరి, సతీష్ దంపతులు చెన్నూర్‌లో కూలీ పని చేసుకుంటూ జీవిస్తున్నారు. గతంలో వీరికి ఇద్దరు ఆడ పిల్లలున్నారు.

మూడవ కాన్పు కోసం గోదావరిఖని ప్రభుత్వాసుపత్రికి రాగా ఆసుపత్రి సూపరింటెండెంట్ సూర్యశ్రీ ఆధ్వర్యంలో డాక్టర్ చంద్రశేఖర్, పద్మ, నర్సు సరోజ మహేశ్వరికి సాధారణ ప్రసవం చేశారు. తల్లి, బిడ్డ క్షేమంగా ఉన్నట్టు వైద్యులు తెలిపారు.

'ప్రజాస్వామిక తెలంగాణ ప్రజల ఆకాంక్ష'



ప్రసంగిస్తున్న ప్రొఫెసర్ ఖాసీం

పెద్దపల్లి కల్చరల్: ప్రత్యేక తెలంగాణ ఏర్పాటుతోపాటు ప్రజాస్వామిక తెలంగాణ ఏర్పాటు ప్రజల ఆకాంక్ష అని విప్లవ రచయితల సంఘం రాష్ట్ర కార్యవర్గసభ్యుడు, నడుస్తున్న తెలంగాణ ఎడిటర్ ప్రొఫెసర్ కాశీం అన్నారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ఆర్‌కె గార్డెన్‌లో ఆదివారం మొదలైన తెలంగాణ అసంఘటిత కార్మిక సంఘాల సమాఖ్య రాష్ట్ర స్థాయి రెండు రోజుల శి క్షణ తరగతుల్లో భాగంగా మొదటి రోజు తరగతుల్లో ప్రధాన వక్తగా హాజరై ప్రజాస్వామిక తెలంగాణ అనే అంశంపై మాట్లాడారు. భారత దేశంలో 40 కోట్ల మంది అసంఘటిత కార్మికులు ఉన్నారని వీరంతా వ్య వసాయ రంగంలో ఏర్పడిన సంక్షోభంతో వల సబతుకులు మొదలయి అసంఘటిత కార్మికులుగా మారారని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా తొలి దశలో జరిగిన విప్లవోద్యమాలన్ని భూస్వాములకు వ్యాపారస్థులకు మధ్య జరిగినవేనని చైనా, అమెరికా, ఇంగ్లాండ్, యూరప్‌లలను జరిగిన పోరాటాలు కూడా అంతేనని కాలక్రమంలో కార్మికరంగ ఉద్యమాలు మొదలయ్యాయని పేర్కొన్నారు. విప్లవాలకు కార్మికులు నాయకత్వం వహించినప్పుడు మనం కోరుకున్న ప్రజాస్వామిక తెలంగాణ సిద్ధిస్తుందన్నారు. 1969లోని తెలంగాణ ఉద్యమం 1972లో జై ఆంధ్ర ఉద్యమం, తెలంగాణ ప్రజాచైతన్యయాత్ర, నేటి తెలంగాణ ఏర్పాటుకు కారణం అన్నారు. తెలంగాణ జనసభ ఈ విషయంలో గొప్ప కృషి చేసి ఆకుల భూమయ్య లాంటి ఉద్యమకారున్ని, బెల్లి లలిత లాంటి ప్రజా గాయకుల్ని కోల్పోయిందన్నారు.

● మతోన్మాదులను ఎండకట్టాల్సిన అవసరం ఉంది కేయూ ప్రొఫెసర్ కాత్యాయిని విద్మహే

కార్మికులు పెట్టుబడిదారి వర్గాలపై పాలకులపై ఐక్యపోరాటాలు చేసినప్పుడే మతోన్మాద రాజకీయాలను ఎండగట్టవచ్చని కేయూ ప్రొఫెసర్ కాత్యాయిని విద్మహే అన్నారు. టాక్స్ రెండు రోజుల శిక్షణ తరగతుల్లో ప్రారంభోపన్యాసం చేస్తూ పలు అంశాపై సుదీర్ఘ ప్రసంగాన్ని అందించారు. భారత దేశంలో కార్మికవర్గంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉక్కుపాదం మోపుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మొదట టీఏకెఎస్ రాష్ట్ర అధ్యక్షుడు బంటు శ్రీను ఎర్రజెండాను ఆవిష్కరించగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్సగౌడ్ సంధానకర్తగా వ్యవహరించారు. ఈ తరగతుల్లో నాయకులు సామ్రాజ్యం తదితరులు పాల్గొన్నారు.

కార్గిల్ లేక్‌లో పడి బాలుడి మృతి

సిరిసిల్ల రూరల్ : సిరిసిల్ల పట్టణంలో కార్గిల్ లేక్‌లో పడి కుర్ర సందీప్(8) అనే బాలుడు ఆదివారం మృతి చెందాడు. కరీంనగర్ పట్టణానికి చెందిన శ్రీనివాస్ లలిత దంపతులకు కుమారుడు, కూతురు ఉన్నారు. పట్టణంలోని సాయినగర్‌లో ఉన్న శ్రీనివాస్ సోదరి కుమారుడి వివాహం కోసం ఈ నెల 16న శ్రీనివాస్ తన భార్య పిల్లలతో కలిసి సిరిసిల్లకు వచ్చాడు. అందరూ పెళ్లి వేడుకల్లో నిమగ్నమై ఉండగా శనివారం ఉదయం సందీప్ ఆడుకుంటూ వెళ్లిపోయాడు. సాయంత్రం వరకు సందీప్ కనిపించకపోవడంతో కుటుంబీకులు ఆందోళనకు గురయ్యారు. తెలిసిన చోటల్లా గాలించినా సందీప్ అచూకీ లభించలేదు. ఈ క్రమంలో ఇంటి వెనకనే ఉన్న కార్గిల్ లేక్‌లో ఆదివారం సాయంత్రం సందీప్ మృతదేహం పైకి తేలడంతో



సందీప్ మృతదేహం

చూసిన ప్రజలు పోలీసులతో పాటు వెతుకుతున్న వారికి సమాచారం అందించారు. శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 2, 3

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): విద్యా విషయాల్లో ఆటంకాలు ఎదురవుతాయి. ప్రేమ బెడిసికొట్టే అవకాశం ఉంది. సృజనాత్మకంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. పొదుపు పథకాలు, పెట్టుబడుల విషయంలో ఆచితూచి ముందడుగు వేయండి.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): కుటుంబ వ్యవహారాలు మనస్తాపం కలిగిస్తాయి. బదిలీ ప్రయత్నాలు ఫలించకపోవచ్చు. కార్యాలయంలో కొంత అసౌకర్యానికి గురవుతారు. వాయిదా పడుతున్న పనులు పట్టుదలతో పూర్తి చేస్తారు.

మిథునరాశి: (మే21-జూన్21): విద్యార్థులు లక్ష్య సాధనకు పట్టుదలతో కృషి చేయాల్సి ఉంటుంది. వాహనాల కారణంగా అసౌకర్యానికి గురవుతాయి. రిప్రజెంటేటివ్‌లు, ఏజెంట్లకు శ్రమాధిక్యం. సమావేశాల్లో మాటపడాల్సి వస్తుంది.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): బ్యాంకులు, ఆర్థిక సంస్థలతో పనులకు అటంకాలు కలిగే అవకాశం ఉంది. డిపాజిట్లపై మంచి ప్రతిఫలం అందుకుంటారు. రుణప్రయత్నాలు ఫలించకపోవచ్చు. ఖర్చులు అదుపులో పెట్టుకోవాలి.

సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): మనసును ఏదో వెలితి బాధిస్తుంది. చేపట్టిన పనులకు ఆటంకాలు ఎదురవుతాయి. కొత్తగా చేపట్టే పనుల ప్రారంభాన్ని వాయిదా వేయండి. అన్ని విషయాల్లో శ్రమాధిక్యం తప్పకపోవచ్చు.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాల్లో అవాంతరాలు ఎదురవుతాయి. దీర్ఘకాలంగా వాయిదా పడుతున్న పనులు పట్టుదలతో పూర్తి చేస్తారు. రహస్య సమాచారం అందుకుంటారు.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): మ్యూచువల్ ఫండ్స్, బ్యాంక్ డిపాజిట్లు, పొదుపు పథకాల వ్యవహారాలకు అనుకూల సమయం కాదు. సన్నిహితుల సహకారంతో ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు. స్నేహానుబంధాలు బలపడతాయి.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ఉద్యోగ, వ్యాపారాల్లో అనుకోని చికాకులు ఎదురవుతాయి. పెద్దల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపించాలి. గౌరవ, ప్రతిష్ఠలకు భంగం కలిగే అవకాశం ఉంది. సంకల్ప సాధనకు పట్టుదలతో కృషి చేస్తారు.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): ప్రణాళిక లోపించడం వల్ల లక్ష్యాలు సాధించలేకపోతారు. న్యాయపరమైన వివాదాలకు ఆస్కారం ఉంది. సమావేశాలు, చర్చలు, వ్యూహరచనలకు అనుకూలం. విద్యార్థులకు శుభప్రదం.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): ఆస్పత్రులు, బ్యాంకులు, చిట్‌ఫండ్‌లు, మ్యూచ్యువల్ ఫండ్ రంగాల వారికి ఆర్థికంగా నిరుత్సాహకరం. గ్రాట్యుటీ, బీమా, పింఛన్ వ్యవహారాలు కొలిక్కి వస్తాయి. బాధాకరమైన సమాచారం అందుకుంటారు.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): ఆర్థిక విషయాల్లో భాగస్వామి వైఖరి మనస్తాపం కలిగిస్తుంది. వేడుకల్లో ఖర్చులు అంచనాలు మించుతాయి. స్పెక్యులేషన్లు, పెట్టుబడుల్లో నష్టాలు తప్పకపోవచ్చు. సమావేశాల్లో కీలకపాత్ర పోషిస్తారు.

మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): వ్యవసాయం, పరిశ్రమలు, హోటల్ రంగాల వారు లక్ష్య సాధనకు అధికంగా శ్రమించాలి. విందుల్లో పరిమితి పాటించాలి. ఇంటర్వ్యూలలో నిరాశ తప్పకపోవచ్చు. ఆస్పత్రులు సందర్శించాల్సి రావచ్చు.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

జిల్లాలో రెండు రోజులుగా

విస్తారంగా వర్షాలు

● 32.5 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదు

ఆంధ్రజ్యోతి ప్రతినిధి, కరీంనగర్: కరీంనగర్ జిల్లాలో రెండు రోజులుగా విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. జిల్లా వ్యాప్తంగా శనివారం నుంచి ఆదివారం వరకు 32.5 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదుకాగా ఇంకా అక్కడక్కడ వర్షాలు కురుస్తూనే ఉన్నాయి.దాదాపు నెలరోజులుగా వర్షాలు కురియకపోవడంతో ఆందోళన చెందుతున్న రైతన్నలు వర్షాలతో ఊరట చెందారు. జిల్లాలో అత్యధికంగా చిగురుమామిడి మండలంలో 50.6 మిల్లీ మీటర్ల వర్షం కురియగా, అత్యల్పంగా మానకొండూర్ మండలంలో 20.5 మిల్లీమీటర్ల వర్షం కురిసింది. అలాగే సైదాపూర్‌లో 42, గంగాధరలో 36.2, చొప్పదండిలో 35.5, శంకరపట్నంలో 35.2, చిగురుమామిడిలో 32.6,కరీంనగర్‌లో 30.2, రామడుగులో 28.4, తిమ్మాపూర్‌లో 27.2, జమ్మికుంటలో 27, వీణవంకలో 25, మానకొండూర్‌లో 20.4 మిల్లీమీటర్ల వర్షం కురిసింది.ఎండ వేడిమి, ఉక్కపోతతో ఉక్కిరిబిక్కిరైన జనం వర్షంతో వాతావరణం ఒక్కసారిగా చల్లబడడంతో ఊపిరి పీల్చుకున్నారు.

ప్రసాదరావు కేసును

ఫాస్ట్ కోర్టు ద్వారా వేగవంతం చేయాలి

సుభాష్‌నగర్: కెన్‌క్రెస్ట్ విద్యాసంస్థల చైర్మన్ ప్రసాదరావు ఆత్మహత్య కేసును ఫాస్ట్‌కోర్టు ద్వారా వేగవంతం చేయాలని ఏఎస్ఐ మోహన్‌రెడ్డి బాధితుల సంఘం జిల్లా అధ్యక్షుడు ముస్కు మహేందర్ రెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక గణేశ్‌నగర్‌లో నిర్వహించిన బాధితుల సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రసాదరావు ఆత్మహత్య జరిగి 600 రోజులు గడిచినప్పటికి కేసులో ఎలాంటి పోలీసులు పురోగతి సాధించలేదని ఆరోపించారు. కేసును పక్కదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. సీఐడీ కార్యాలయాన్ని మోహన్‌రెడ్డి నివాసంలో కొనసాగించడం ఆశ్చర్యానికి గురిచేస్తుందన్నారు. సబ్ రిజిస్ట్రార్ సాక్షిగా 600 బినామీ డాక్యుమెంట్లు పోలీసులకు చిక్కినప్పటికి పోలీసులు వారిపై చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు. జైలు నుంచే మోహన్ రెడ్డి కేసులను విరమింప జేసుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ఆయనపై పీడీయాక్టు నమోదు చేసి జైలుకు తరలించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలోసాయన్న, విద్యాసాగర్ రెడ్డి, కొమురయ్య, బోగ లక్ష్మి, అరిగెల నర్సయ్య, యాదగిరి, సరోజన, స్వామిరెడ్డి, అంజిరెడ్డి, జి కుమార్, రాజయ్య, రాధాబాయి, సరళ, పాల్గొన్నారు.

‘రైతులను గందరగోళానికి గురిచేస్తున్న ప్రభుత్వం’



మాట్లాడుతున్న గుజ్జుల రామకృష్ణారెడ్డి

జూలపల్లి : రైతుల భూసమస్యలను సాదాబైనామాల ప్రక్రియను పూర్తి చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం కాలయాపన చేస్తూ రైతులను గందరగోళానికి గురి చేస్తుందని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుజ్జుల రామకృష్ణారెడ్డి ఆరోపించారు. మండల కేంద్రంలో ఆదివారం బీజేపీ మండల కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల రెవెన్యూలో జవాబుదారితనం కొరవడిందన్నారు. సాదాబైనామాలు మొదలై సంవత్సరకాలం అవుతున్నా రైతుల భూసమస్యలు అలాగే ఉన్నాయని విమర్శించారు. నాయకులు మీస అర్జున్‌రావు, కన్నం అంజయ్య, కంకణాల జ్యోతిబసు, ఎర్రోల్ల రాములు, అమరగాని ప్రదీప్‌కుమార్‌గౌడ్, వేముల రాజమొగిలి, సంకెండ్ల నర్సయ్య, మల్లారపు హన్మంతు, మెండె రాజన్న తదితరులు పాల్గొన్నారు. మండల కేంద్రానికి చెందిన జాతీయ వాలీబాల్ క్రీడాకారుడు అమరగాని గంగాధర్ కూతురు భవిత అనారోగ్యంతో ఇటీవల మృతి చెందింది. అలాగే పెద్దాపూర్ గ్రామానికి చెందిన బీజేపీ కార్యకర్త దాడి నాగరాజు తండ్రి కనుకయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు కాగా మృతుల కుటుంబాల సభ్యులను గుజ్జుల రామకృష్ణారెడ్డి పరామర్శించారు.

ఘనంగా మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ జయంతి



డీసీసీ కార్యాలయంలో రాజీవ్‌గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న అధ్యక్షుడు కటకం మృత్యుంజయం

కరీంనగర్ అర్బన్: స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలను ఆదివారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో, నగరంలోని రాజీవ్‌గాంధీ విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు. జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో డీసీసీ అధ్యక్షుడు కటకం మృత్యుంజయంరాజీవ్‌గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వర్గీయ రాజీవ్‌గాంధీ యువతకు 18 సంవత్సరాలకే ఓటు హక్కు కల్పించి రాజకీయాల్లో యువతను ఎక్కువగా ప్రోత్సహించే వారని, ముఖ్యంగా ఇన్ఫర్మేషన్ టెక్నాలజి అభివృద్ధి చెందడానికి ఎంతగానో కృషి చేశాడన్నారు.రాజీవ్‌గాంధీ ఆశయ సాధనకు యువత కృషి చేయాలన్నారు. నగరంలోని రాజీవ్‌చౌక్‌లోని రాజీవ్ గాంధీ విగ్రహనికి నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కర్ర రాజశేఖర్‌తో పాటు పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో దిండిగాల మధు, ఉప్పరి రవి, ఒంటెల రత్నాకర్, రహమత్ హుస్సేన్, మూల వెంకట రవీందర్‌రెడ్డి, చెర్ల పద్మ, ఎలగందుల మల్లేశం, మాదాసు శ్రీనివాస్, జైపాల్, జొన్నల రమేశ్, పిట్టల చంద్రశేఖర్, ప్రశాంత్ దీపక్, మూల జై పాల్, ఎండి తాజ్, చింతల కిషన్, కందుల చంద్రయ్య గౌడ్, రాధారపు శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

మాజీ ఎంపీ పొన్నం ఘన నివాళి

ఆంధ్రజ్యోతి ప్రతినిధి, కరీంనగర్: మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్‌గాంధీ జయంతి సందర్భంగా ఢిల్లీలోని వీరభూమిలో రాజీవ్‌గాంధీ సమాధి వద్ద మా జీ ఎంపీ పొన్నం ప్రభాకర్ పుష్పగుచ్ఛాలు సమర్పించి ఘనంగా నివాళులర్పించారు.కాంగ్రెస్ మాజీ ఎంపీ సురేష్ షెట్కార్, బలరాం నాయక్, సిరిసిల్ల రాజయ్య, టీపీసీసీ మాజీ అధ్యక్షుడు పొన్నాల లక్ష్మయ్య, శాసనమండలి కాంగ్రెస్ పక్ష ఉపనేత పొంగులేటి సుధాకర్‌రెడ్డి రాజీవ్ గాంధీ స్మారక వద్ద పుష్పగుచ్ఛం ఉంచి నివాళులర్పించారు.



రాజీవ్‌గాంధీకి నివాళులర్పిస్తున్న మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్

సౌదీ నుంచి స్వగ్రామానికి చేరిన మృతదేహం

● గుండెపోటుతో ఖాసీంపేట వాసి మృతి

గన్నేరువరం:మండలంలోని ఖాసీంపేట గ్రామానికి చెందిన నేత సుధాకర్ (50) గత నెల జులై 3న సౌదీ అరేబియాలో గుండెపోటుతో మృతి చెందాడు. మృతుడు బతుకు దెరువు కోసం 20 సంవత్సరాలుగా సౌదీలో తాపిమేస్త్రి పనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. రెండు సంవత్సరాల క్రితం స్వగ్రామానికి వచ్చి చివరిసారి వెళ్లి వస్తానని సౌదీ వెళ్లాడు. అక్కడ గుండెపోటుతో సుధాకర్ మృతి చెందాడు. మృతదేహం కోసం కుటుంబ సభ్యులు ఎదురు చూశారు. స్థానిక నాయకుల చొరవ ప్రభుత్వ సహకారంతో మృతదేహం స్వగ్రామానికి చేరింది. ఆదివారం సాయంత్రం అంత్యక్రియలు నిర్వహించారు.

● కేంద్రమంత్రి సుష్మాస్వరాజ్ చొరవతో మృతదేహం రాక...



సుధాకర్ (ఫైల్)

స్థానిక బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు సాయిని మల్లేశం, జిల్లా కిసాన్‌మోర్చా అధ్యక్షుడు ఏలేటి చంద్రారెడ్డిలు మృతదేహం స్వదేశానికి రావడం కోసం జిల్లా బీజేపీ జిల్లా అధ్యక్షుడు కొత్తశ్రీనివాస్‌రెడ్డి, ఎమ్మెల్సీ రాంచందర్‌రావు దృష్టికి తీసుకెళ్లారు. వీరు విదేశాంగశాఖ మంత్రి సుష్మాస్వరాజ్ దృష్టికి తీసుకెళ్లగా ప్రత్యేక చొరవ తీసుకుని భారత రాయబార కార్యాలయంతో సంప్రదించి మృతదేహంను స్వగ్రామానికి తరలించారన్నారు.

మెట్‌పల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ రాజీనామా చేయాలి

● ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావుకు వినతిపత్రం అందజేత ● ఎంపీ కవితను కలువనున్న కౌన్సిలర్లు

మెట్‌పల్లి: మెట్‌పల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ మర్రి ఉమారాణి రాజీనామా డిమాండ్ చేస్తూ ఆదివారం పలువురు మున్సిపల్ కౌన్సిలర్లు కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావుకు వినతిపత్రం అందించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసుకున్న వాహనాల్లో వైస్ చైర్మన్ మార్గం గంగాధర్, టీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు బర్ల సాయన్నతో పాటు పలువురు మున్సిపల్ కౌన్సిలర్లు, టీఆర్ఎస్ నాయకులు రాష్ట్ర రాజధానికి తరలివెళ్లారు. రాజధానిలో ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావును కలిసి వినతిప త్రం అందించారు. గత మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ ఆదేశాల మేరకు చైర్‌పర్సన్‌గా ఉమారా ణిని ఎన్నుకున్నామని, అవినీతి అక్రమాలకు పాల్పడుతు న్నందున చైర్‌పర్సన్ ఉమారాణిని రాజీనామా చేయించి పదవి నుంచి తప్పించాలని కోరారు. నిజా మాబాద్ ఎంపీ కల్వకుంట్ల కవితను కలువడానికి రాష్ట్ర రాజధానిలో మెట్‌పల్లి బల్దియా కౌన్సిలర్లు ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం. చైర్‌పర్సన్ ఉమా రాణి రాజీనామా డిమాండ్ చేస్తూ పదకొండు మంది మున్సిపల్ కౌన్సిలర్లు, ఇరువురు మున్సిపల్ కోఆప్షన్ సభ్యుల సంతకాలతో కూడిన వినతిపత్రం ఎమ్మెల్యే విద్యాసాగర్ రావుకు అందించినట్లు ప్రచారం జరుగుతోంది. ఇందులో టీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు చెందిన కౌన్సిలర్లు ఉండడం విశేషం. మున్సిప ల్ చైర్‌పర్సన్ రాజీనామా డిమాండ్‌తో మెట్‌ప ల్లిలో బల్దియా రాజకీయం ఒక్కసారిగా వేడె క్కింది. ఈ వివాదాన్ని నిజామాబాద్ ఎంపీ కల్వకుంట్ల కవిత, ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావులు ఎలా పరిష్కరిస్తారోనన్న ఆసక్తి నెల కొంది.



ఎమ్మెల్యేకు వినతిపత్రం అందిస్తున్న మున్సిపల్ కౌన్సిలర్లు

మున్సిపల్ వైస్ చైర్మన్ మార్గం గంగాధర్, కౌన్సిలర్‌లు బర్ల భాగిర్త, జక్కని బాబు, గైని లావణ్య, తుంగూరి అనూష, గజం లక్ష్మీ, ఎనగందుల వనజ, టీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు బర్ల సాయన్న, నాయకులు గైని శ్రీనివాస్, గజం రవికాంత్, తుంగూరి మహేందర్, ఎనగందుల శ్రీనివాస్, ముంజ సత్యనారాయణ, చెర్లపల్లి ఆనంద్ గౌడ్ తదితరులున్నారు.

‘బిగ్‌బాస్’ నిర్వాహకులపై చర్యలు తీసుకోండి

పోలీస్‌స్టేషన్‌లో బీజేపీ నేతల ఫిర్యాదు

ధర్మపురి: ఓ ఛానెల్‌లో ప్రసారం అవు తున్న బిగ్ బాస్‌షో నటీనటులు, నిర్వాహ కులు, ఛానెల్ యాజమానులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ధర్మపురి పోలీ స్ స్టేషన్‌లో ఆదివారం బీజేవైఎం జగిత్యాల ప్రధాన కార్యదర్శి ఓరుగంటి చంద్రశేఖర్ ఫిర్యాదు చేశారు.ఈమేరకు ఫిర్యాదు వివరాలను విలేకరులకు తెలిపారు. మాటీవీలో ప్రసారం అవుతున్న బిగ్‌బాస్ షోలో అసభ్యకరమైన దృశ్యాలు ఉన్నట్లుఆయన పేర్కొన్నారు. బిగ్‌బాస్ షో నిర్వాహ కులు, నటీ నటులు, ఛానెల్ యజమానుపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో బీజేవైఎం మండల అధ్యక్షులు రంగు అశోక్, బీజేపీ మండల అధ్యక్షులు బండారి లక్ష్మణ్, జిల్లా కార్యదర్శి పిల్లి శ్రీనివాస్, మణిదీప్, జైనా ఉపసర్పంచ్ సంగెపు గంగారాం ఉన్నారు.

26న కలెక్టరేట్ ఎదుట ధర్నా

సిరిసిల్ల టౌన్: కేజీబీవీ ఉపాధ్యాయులు, ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డి మాండ్ చేస్తూ ఈనెల 26న కలెక్టరేట్ ఎదుట నిర్వ హించే ధర్నాను విజయవంతం చేయాలని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్య క్షుడు పాకాల శంకర్‌గౌడ్ అన్నారు. ఆదివారం సిరిసిల్లలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2016 అక్టోబర్ 4న హైదరాబాద్‌లో నిర్వహించిన మహాధర్నా తర్వాతనే కేజీబీవీల జీతాలను పెంచాలన్న డిమాండ్‌ను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించినా సమస్యలు పరిష్కారం కాలేదన్నారు. సమస్యలను పరి ష్కరించాలని తిరిగి ఈనెల 26న రాష్ట్ర వ్యాప్తంగా జిల్లాలలోని కలెక్టరేట్ల ఎదుట ధర్నా చేయాలని యూనియన్ రాష్ట్ర కమిటి పిలుపునిచ్చిందన్నారు. ఉపాధ్యాయులు ధర్నాలో అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కని నవీన్ తదితరులు పాల్గొన్నారు.

మెడికల్ కళాశాల తెమ్మంటే..

నర్సింగ్ కళాశాల తెస్తావా..

● పీసీసీ అధికార ప్రతినిధి ఉమేశ్‌రావు

ముస్తాబాద్: మెడికల్ కళాశాలను తెమ్మంటే సిరిసిల్లకు నర్సింగ్ కళాశాల మంజూరు చేస్తావా.. అని పీసీసీ అధికార ప్రతినిధి చీటి ఉమేశ్‌రావు పేర్కొన్నారు. ఎంబీబీఎస్ చదివి, కంపౌండర్ పనిచేసినట్లుగా మంత్రి కేటీఆర్ పరిస్థితి ఉందని విమర్శించారు. ఉమ్మడి జిల్లాకు ఇచ్చిన హామీ మేరకు ఇతర జిల్లాకు తరలిపోకుండా రాజకీయ జన్మనిచ్చిన సిరిసిల్లాకు మెడికల్ కళాశాల ను తీసుకురావాలని డిమాండ్ చేశారు. మెడికల్ కళాశాల ఇతర జిల్లాలకు తరలిపోతే ఆందోళన తప్పదని పేర్కొన్నారు.

జంబ్లింగ్ వర్డ్స్

1. WLKA ▸ ....
2. NGKI ▸ ....
3. DMBU ▸ ....
4. MEUT ▸ ....

జంతర్‌మంతర్

1. ద్భుఅతం ▸ ....
2. తణంక్ష ▸ ....
3. త్తిడిఒ ▸ ....
4. సంవికా ▸ ....

చెప్పగలరా?

పాలులో ఉన్నా కానీ వేలులో లేను
యతిలో ఉన్నా కానీ గతిలో లేను
సందులో ఉన్నా కానీ విందులో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?

సూక్తి

మనం ఉన్నతంగా ఎదగడానికీ, నష్టపోవడానికీ కారణం మన ఆలోచనలే.



రోబోల రికార్డ్ బ్రేక్ డ్యాన్స్

రోబో స్టెప్పు వేస్తే.. అదిరి పోతుంది కదూ! మరి ఒకేసారి వెయ్యికి పైగా రోబోలు కదం తొక్కితే.. డ్యాన్సులు చేసి అదరగొడితే అద్భుతం కదా! ఒకే సైజులోని రోబోలన్నీ కాలంలో ఒకే రీతిలో డ్యాన్స్ చేసి 'గిన్నిస్ పుటల్లో' స్థానం పొందాయి.

సాంకేతిక పరిజ్ఞానంతో అభివృద్ధి పరిచిన 1069 రోబోలు విభిన్నంగా డ్యాన్స్ చేసి చూపరులను ఆకట్టుకున్నాయి. ప్రపంచ రికార్డును సాధించి గిన్నిస్ పుటలకెక్కాయి. డబ్ల్యు.ఎల్ ఇంటిలెజెంట్ టెక్నాలజీ కంపెనీ లిమిటెడ్ వీటిని రూపొందించింది. 'వన్ గ్రూప్ కంట్రోల్ సిస్టమ్' ప్రోగ్రామ్ ఆధారంగా ఇవి ఏకకాలంలో డ్యాన్స్ చేశాయి. చిందులతో కదం తొక్కిన ఆ రోబోల పేరు 'దోబి'. చైనాలో గతంలో జరిగిన బీర్ ఫెస్టివల్ సందర్భంగా నిర్వహించిన వేడుకల్లో 1007 రోబోలు బ్రేక్ డ్యాన్స్ చేసి గిన్నిస్ రికార్డు సృష్టించాయి. ఆ రికార్డును 'దోబి' రోబోలు ప్రస్తుతం బద్దలుకొట్టాయి. ఈ దోబి రోబోల ఎత్తు - 47.3 సెంటిమీటర్లు. ఇవి పాటలు పాడటంతో పాటు, ఫుట్‌బాల్ కూడా ఆడతాయి. కుంగ్‌ఫూ కూడా చేయడం విశేషం. వీటి డ్యాన్సింగ్ వీడియోను యూట్యూబ్‌లో గంట వ్యవధిలోనే లక్షల మంది చూశారు.



మీకు తెలుసా?

షాంగై ఎక్స్‌పో పార్క్‌లో గత సంవత్సరం జరిగిన 'ఫ్రాన్స్ నేషనల్ పెవిలియన్ డే'లో సందర్శకులను అలరించేందుకు నిర్వాహకులు 20 రోబోలతో డ్యాన్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు. అంతేకాదు వాటితో సాకర్ కూడా ఆడించారు.



'రోబో' స్టెప్పుల రికార్డు

ప్రభుదేవా డ్యాన్స్ మెరుపులు, చిరంజీవి స్టెప్పులు అందరికీ తెలుసు. మరి చిందులేసే రోబోలు తెలుసా? చైనా కొత్త సంవత్సర వేడుకల్లో భాగంగా 540 రోబోలు ఒకే వేదికపై డ్యాన్సులు చేసి అలరించాయి. అంతేకాదు ప్రపంచంలోనే అత్యధిక మంది వీక్షించిన టీవీ ప్రోగ్రామ్‌గా అది రికార్డులకెక్కింది. రోబోలు చిందేస్తుంటే 26 డ్రోన్లు ఆ నృత్యాన్ని వీడియో తీశాయి. చైనా సెంట్రల్ టెలివిజన్(సీసీటీవీ) ఈ కార్యక్రమాన్ని ప్రసారం చేయగా 70 కోట్ల మంది వీక్షించటం విశేషం. ప్రపంచంలోనే అత్యధిక ప్రజలు చూసిన కార్యక్రమంగా రోబో డ్యాన్స్ నిలిచింది. సాహిత్యాన్ని, సంగీతాన్ని అనుసరించి కొరియోగ్రాఫర్లు డ్యాన్స్ కంపోజ్ చేస్తారు. అదే విధంగా రోబోలు సంగీతానికనుగుణంగా నృత్యం చేసేలా వీటిని రూపొందించారు. 'ప్రతి రోబోలో 16 స్టీరింగ్ ఇంజిన్లు ఉన్నాయి. మానవుడి తల, కాళ్లు, చేతులు ఏ విధంగా అయితే కదుపుతారో అదే విధంగా రోబోలు కదలడానికి వీలుగా ఈ స్టీరింగ్ ఇంజిన్స్ ఉపయోగపడతాయి.

రోబోట్ డ్యాన్స్

రోబోలను ఇమిటేట్ చేస్తూ చేసే డ్యాన్సే 'రోబోట్ డ్యాన్స్'. మైఖేల్ జాక్సన్‌తో ఈ డ్యాన్స్ బాగా ప్రాచుర్యంలోకి వచ్చింది. 'డ్యాన్సింగ్ మెషిన్' పాటలో - మైఖేల్, తన సోదరులతో కలిసి 'రోబోట్ డ్యాన్స్' చేశారు. 'బిల్లి జీన్' అనే పాటలో కూడా 'రోబోట్ డ్యాన్స్' చేసి అలరించాడు.


మెల్‌బోర్న్ యూనివర్సిటీలో 'రోబోగాల్స్' అనే బృందం, 318 మంది 'రోబోట్ డ్యాన్స్' చేసి వరల్డ్ రికార్డ్స్‌లో స్థానం పొందారు.

ఔనా!



వాసన పసిగట్టే శక్తి శునకాల కన్నా, చీమలకే ఎక్కువ.

బొమ్మ గీయండి



దారి కనుక్కోండి





నవ్వుల్ నవ్వుల్

అప్పారావు : ఏరా! వెళ్లినప్పుడు నాలుగు గంటల్లో విజయవాడ వెళ్లావు కదా! వచ్చేటప్పుడు ఎనిమిది గంటలు పట్టిందేం?

సుబ్బారావు : కారు తయారు చేసిన వెధవ ఎవడో గానీ, ముందుకు వెళ్లడానికి నాలుగు గేర్లు ఇచ్చాడు. వెనక్కి రావడానికి రెండు గేర్లు మాత్రమే ఇచ్చాడు రా!

అప్పారావు : !!!!!!!!!

టంగ్ ట్విస్టర్స్

1. Upper roller lower roller Upper roller lower roller. ..
2. Swan swam over the sea,
   Swim, swan, swim!
   Swan swam back again
   Well swum, swan!
3. I saw a saw that could out saw any other saw I ever saw.

చుక్కలు కలపండి



మీకు తెలుసా?



ప్రపంచంలో రెండు శాతం మందికి మాత్రమే ఆకుపచ్చ రంగు కళ్లు ఉంటాయి.

జవాబులు

చెప్పగలరా? : పాయసం
జంతర్‌మంతర్ : 1. అద్భుతం 2. తక్షణం 3. ఒత్తిడి 4. వికాసం
జంబ్లింగ్ వర్డ్స్ : 1. WALK 2. KING 3. DUMB 4. MUTE

వరప్రదాయినికి...
అంకురార్పణ



ఉత్తర తెలంగాణలోని కరువు పరిస్థితులు, సముద్రం పాలవుతున్న గోదావరి జలాలను సద్వినియోగం చేసుకోవాలని 1963 జూలై 26న ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ నిర్మాణానికి పునాది రాయి వేశారు. 1970లో ప్రాజెక్ట్ పూర్తయింది. 1978 వరకు ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు సాగునీరు అందింది. అనేక ఒడిదుడుకుల మధ్య ఇప్పుడు శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ తన ఉనికి కోల్పోయే పరిస్థితి వచ్చింది. రెండు పంటలకు సాగునీరు అందించేందుకు ఏర్పాటు చేసిన ఈ ప్రాజెక్ట్ ఒక్కోమారు ఒక్క పంటకు కూడా నీరందించలేని దుస్థితికి చేరుకుంది. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 'పునర్జీవనం'తో ప్రాజెక్టు పూర్వ వైభవం సంతరించుకోనుంది.

- ఆంధ్రజ్యోతి, జగిత్యాల


- పునాది రాయి వేసిన ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ
- 18 లక్షల ఎకరాలకు సాగునీటి లక్ష్యం
- ఏడేళ్లకు పూర్తయిన ప్రాజెక్ట్ నిర్మాణం
- 1978లో శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్‌గా నామకరణం చేసిన సీఎం చెన్నారెడ్డి


ప్రాజెక్ట్ మ్యాప్‌ను పరిశీలిస్తున్న ఎన్టీఆర్ (ఫైల్)

జవహర్‌లాల్ నెహ్రూ మాటలను నిజం చేస్తూ ఎంతో మంది కుటుంబాల్లో వెలుగులు నింపింది. నిజాం సర్కార్ చివరి దశలో శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ నిర్మాణం చేపట్టాలని ప్రతిపాదనలు తయారు చేసినప్పటికీ అడుగు ముందుకు పడలేదు. 1951లో అప్పటి ముఖ్యమంత్రి బూర్గుల రామకృష్ణారావు ప్రాజెక్ట్ నిర్మాణం కోసం కేంద్రం అనుమతి కోరినప్పటికీ ఫలించలేదు. కరువు కోరల్లో ఉన్న ఉత్తర తెలంగాణకు సాగునీటి వనరులు మెరుగుపరచాలన్న రాష్ట్ర ప్రభుత్వ విన్నపంతో కేంద్రం సర్వే చేపట్టింది. పోచంపాడ్ ప్రాజెక్ట్ నిర్మాణానికి ఆమోదం తెలిపింది. 1963, జూలై 26న అప్పటి భారత ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ ప్రాజెక్ట్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. మహారాష్ట్ర మీదుగా వచ్చే గోదావరి నదిపై బాల్కొండ మండలం పోచంపాడ్ సమీపంలో ఆనకట్ట నిర్మించారు. కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, వరంగల్ జిల్లాలోని 18 లక్షల ఎకరాలకు సాగునీరు అందించాలని లక్ష్యంగా నిర్ణయించారు. 36 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి, చేపల పెంపకానికి ఉపయోగపడే విధంగా శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ నిర్మాణానికి డిజైన్ చేశారు. ఏడు సంవత్సరాలకు 1970 జూన్‌లో ప్రాజెక్ట్ నిర్మాణం పూర్తయింది.

112 టీఎంసీలకు ప్రాజెక్ట్ డిజైన్

ప్రాజెక్ట్‌ను 112 టీఎంసీల సామర్థ్యం(1091 అడుగుల నీటిమట్టం)తో 175 చదరపు మైళ్ల విస్తీర్ణంతో నిర్మించారు. గోదావరి జన్మించిన నాసిక్ త్రయంబకేశ్వర్ నుంచి 365 మైళ్ల దూరంలో సముద్ర మట్టానికి 980 అడుగుల ఎత్తులో ప్రాజెక్ట్ నిర్మాణం చేపట్టారు. వరద తాకిడిని తట్టుకునే విధంగా పెద్ద బండరాతి ప్రాంతంలో నిర్మాణం చేపట్టారు. ప్రారంభంలో రూ.40.10 కోట్ల అంచనాతో పనులు ప్రారంభం కాగా, ప్రాజెక్ట్ పూర్తయ్యేనాటికి రూ.1600 కోట్లు ఖర్చు అయింది. 1970జూన్ చివరి వారంలో ప్రాజెక్ట్ నిర్మాణం పూర్తి అయింది. 1978, నవంబర్ 5న అప్పటి ముఖ్యమంత్రి మర్రి చెన్నారెడ్డి ప్రాజెక్ట్ సందర్శనకు వచ్చి శ్రీ కోదండ రామాలయం పక్కనే ఉండటంతో ప్రాజెక్ట్‌కు శ్రీరాంసాగర్‌గా నామకరణం చేశారు. దక్షిణం వైపు కాలువ ద్వారా కరీంనగర్, వరంగల్‌కు నీటి విడుదల జరుగుతుండటంతో కాకతీయ కాలువ అని పేరు పెట్టారు. ఆదిలాబాద్ జిల్లాలో సరస్వతి ఆలయం ఉండటంతో ఆ జిల్లాకు నీరందించే కాలువకు సరస్వతి కాలువ అని నామకరణం చేశారు. నిజామాబాద్ జిల్లాలో పంటలు అధికంగా పండుతుండటంతో ఆ కాలువకు నీరందించే కాలువకు లక్ష్మి కాలువ అని నామకరణం చేశారు.


సాగుతున్న ప్రాజెక్టు పనులు (ఫైల్)

1970 నుంచి నీటి విడుదల

శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ నుంచి మొదటిసారిగా 1970లో నీరు విడుదల చేశారు. ఉమ్మడి కరీంనగర్, వరంగల్ జిల్లాలకు సాగు, తాగునీరు అందించేందుకు కాకతీయ కాలువ నిర్మాణం చేపట్టారు. మొదట డి-29 వరకు కాకతీయ కాలువ నిర్మాణం పూర్తయింది. దీంతో జగిత్యాల జిల్లాలోని మెట్‌పల్లి, మల్లాపూర్ వరకు సాగునీరు అందింది. ఆ తర్వాత 1972లో జగిత్యాల, ధర్మపురి, వెల్గటూర్ తదితర ప్రాంతాలకు నీరందగా, 1974లో గొల్లపల్లి, ధర్మారం ప్రాంతాలకు సాగు నీటిని సరఫరా చేశారు. డి-5 నుంచి డి-83 ఎ వరకు పూర్తి కావడంతో జగిత్యాల జిల్లాలో లక్షా 18 వేల ఎకరాలకు నీరందించాలని నిర్ణయించి విడతలవారిగా నీటిని విడుదల చేశారు. డి-83 కాలువ కూడా 1977లో పూర్తి కాగా పెద్దపల్లి జిల్లా పరిధిలోకి వచ్చే సుల్తానాబాద్‌కు నీటిని విడుదల చేశారు. డి-88, డి-89, డి-91, డి-92, డి-93 కాలువలు కూడా పూర్తి కావడంతో పెద్దపల్లి, మంథని ప్రాంతాలకు సాగునీటిని అందించారు. 1981లో దిగువ మానేరు కింద హుజురాబాద్ ప్రాంతానికి డీడబ్ల్యూఎం కాలువ ద్వారా నీరు అందగా, 1986లో వరంగల్ జిల్లాకు నీరందించారు.

54 ఏళ్ల క్రితం పునాది..

ఉత్తర తెలంగాణ రైతులకు వరప్రదాయిని శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్‌కు పునాది పడి 54 ఏళ్లు అవుతోంది. ప్రాజెక్టులు ఆధునిక దేవాలయాలు అన్న ప్రధాని

రూపాయి కూలీకి పొద్దంతా పని చేశాం

● తాటికొండ నర్సయ్య, జగిత్యాల



నేను 2వ తరగతి చదువుతున్నప్పుడే శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ నిర్మాణం జరిగింది. మా నాన్న చిన్నయ్య బంగారం పని చేస్తుండేవాడు. మేము ఐదుగురం అన్నదమ్ములం. ఇద్దరు అక్కాచెల్లెళ్లం. అమ్మ, నాన్నతో కలిపితే 9 మందిమి. పూట గడవడమే కష్టంగా ఉండేది. అమ్మ కాలువ నిర్మాణ పనులకు వెళ్తుండేది. నాకు 15 ఏళ్ల వయస్సు అప్పుడు. నేను కూడా కాలువ పనులకు వెళ్లేవాడిని. పొద్దున 8 గంటలకు పోతే సాయంత్రం 5 గంటల వరకు పని చేసేటోళ్లం. రోజుకు రూపాయి చొప్పున కూలీ ఇచ్చేవాళ్లు. అప్పుడు ఇంత సౌకర్యం లేదు. కంక బొంగులతో పరాంచె కడితే కూలీపని చేసేటోళ్లం. సిమెంట్ ఎత్తుకుని పైదాకా ఎక్కేవాళ్లం. అప్పుడు తిండి కూడా సక్రమంగా దొరికేది కాదు. మక్క గట్కా తినేటోళ్లం. ఐదేళ్లకు పైగానే అందులో పని చేసినా. పైసలు సక్రమంగా వచ్చేటివి కాదు. మేము పని చేసినప్పుడు 30 పైసలకు సబ్బు దొరికేది. రూ.50 పెడితే తులం బంగారం వచ్చేది. నాకు ఇప్పటికీ గుర్తు మా అన్న పెళ్లి కోసం నిర్మల్‌కు పోయి బంగారం తెచ్చినం. అప్పుడు భూములకు నీళ్లెక్కడివి. అన్నీ బీళ్లుగానే ఉండేవి.


ప్రాజెక్ట్ నిర్మాణ పనులు చేస్తున్న కూలీలు (ఫైల్)


ప్రాజెక్ట్ నిర్మాణ పనులు (ఫైల్)


మట్టి విగ్రహాలను విద్యార్థులతో కలిసి తయారు చేస్తున్న అనురాధ

మట్టి గణపతి...మహాగణపతి...

● పీవోపీ విగ్రహాలతో పర్యావరణానికి హాని

హుజూరాబాద్ టౌన్: మట్టి గణపతి మహాగణపతి.. మట్టితో చేసిన విగ్రహాలే పర్యావరణానికి మేలు చేస్తాయి. ఈ నెల 25న రాబోయే వినాయక చవితి కోసం ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారు చేసిన వినాయక విగ్రహాలను కాకుండా మట్టితో చేసిన వినాయక విగ్రహాలనే పూజించాలంటూ ఇప్పటికే పలు ప్రభుత్వం, పలు స్వచ్ఛంద సంస్థలు అవగాహన కల్పిస్తున్నాయి. ప్లాస్టర్ ఆఫ్ పారిస్, రసాయన రంగుల విగ్రహాలను నీటి కాలువలు, చెరువుల్లో వందల, వేల సంఖ్యల్లో నిమజ్జనం చేస్తున్నారు. ఈ విగ్రహాల తయారీలో వాడే మాలిబ్డినం, కర్బనం, సల్ఫర్, జిప్సం, పాస్పరస్, మెగ్నీషియం సల్ఫేట్ వంటి రసాయనాలు నీటిలో చేరడంతో నీటిలో ఆమ్లత్వం, భార లోహాల సాంద్రత పెరిగి జలచరాల ప్రాణాలు హరిస్తున్నాయి. భూగర్భ జలాల రీచార్జీని అడ్డుకుంటున్నాయి. నీటి కాలుష్యం భూగర్భ జలాలను కూడా కలుషితం చేస్తున్నాయి.

పీవోపీ వినాయకులతో కలిగే అనర్థాలు:

- పర్యావరణానికి హాని చేస్తాయి.
- నీటిలో కరగవు
- రసాయన రంగులు మాత్రం కరిగి నీటిని కలుషితం చేస్తున్నాయి.
- భూమిలోనికి నీటిని చెరనివ్వవు
- చెరువులు, కాలువల్లో ప్రవాహానికి అడ్డుపడి మేట వేస్తాయి
- జలచరాల మరణానికి కారణం అవుతాయి
- అనారోగ్య సమస్యలు కలుగుతాయి

మట్టి వినాయకులతో లాభాలు:

- పర్యావరణానికి మేలు చేస్తాయి
- నీటిలో సులభంగా కరిగిపోతాయి. సహజమైన రంగులు నీటిలో కరిగి ఎలాంటి హానీ చేయవు... ఎరువుగా పని చేస్తాయి.
- భూగర్భ జలాలు కలుషితం కావు. భూమిలోనికి నీరు చేరనిస్తాయి

మట్టి విగ్రహాలనే పూజించాలి

● అనురాధ, గ్రీన్ కోర్ టీచర్



వినాయకచవితి పండుగకు ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌తో తయారు చేసి రసాయన రంగులు అద్దిన పెద్దపెద్ద వినాయకులను మనం కొని తెచ్చి కాలువలు, చెరువుల్లో నిమజ్జనం చేయడంతో జల కాలుష్యం పెరిగి తీవ్ర నష్టం జరుగుతుంది. బంక మట్టితో తయారు చేసిన వినాయకులను పూజించి నిమజ్జనం చేసి జలకాలుష్యాన్ని, పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలి. నేను పది సంవత్సరాలుగా మట్టి వినాయక విగ్రహాలను తయారు చేసి ఉచితంగా పంపిణీ చేస్తున్నాను.

పోతారం చెరువును ఎల్లంపల్లి నీటితో నింపాలి

అఖిలపక్షం ఆధ్వర్యంలో మహాపాదయాత్ర ప్రారంభం

కొడిమ్యాల: ఎల్లంపెల్లి నీటితో మండలంలోని పోతారం చెరువును నింపాలని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, చొప్పదండి నియోజక వర్గ ఇన్‌చార్జ్ మేడిపెల్లి సత్యం అన్నారు. ఆదివారం కొడిమ్యాల మండలంలో అఖిల పక్షం ఆధ్వర్యంలో మహాపాదయాత్ర ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ చొప్పదండి నియోజకవర్గంలోని అన్ని మండలాల్లోని చెరువులను ఎల్లంపెల్లి నీటితో నింపాలని కోరారు. ఏడాది కాలంగా తాము ఎన్ని ధర్నాలు, రాస్తారోకోలు చేసిన ప్రభుత్వం స్పందించడం లేదన్నారు. కొడిమ్యాల మల్యాల మండలాల ప్రజల తాగు,సాగునీటి ఇబ్బందులను తీర్చ కుంటే వచ్చే వర్షాకాల సమావేశాల్లో అసెంబ్లీని ముట్టడి చేస్తామని హెచ్చరించారు. అంతక ముందు జిల్లా టీడీపీ అధ్యక్షుడు అయిల్నేని సాగర్‌రావు మాట్లాడుతూ ఎల్లంపెల్లి నీటితో ముందుగా కొడిమ్యాల మండలంలోని పోతారం చెరువును నింపాలని ఉన్నా అధికారులు, నాయకులు పట్టించుకోవటం లేదన్నారు. పోతారం చెరువును నింపి సూరంపేట చెరువులోకి నీటిని తరలించాలన్నారు. చొప్పదండి నియోజకవర్గ బీజేపీ ఇన్‌చార్జ్ లింగంపెల్లి శంకర్ మాట్లాడుతూ ఎల్లంపెల్లి నీటితో చొప్పదండి నియోజక వర్గంలోని 46 చెరువులు నింపటమే లక్ష్యం కాగా ఈ నీటిని సిద్దిపేటకు తీసుక పోవటమెందుకు అని ప్రశ్నిం చారు. నియోజకవర్గానికి లక్ష ఎకరాల భూమికి సాగు నీటిని అందిస్తామని ఇచ్చి న హామీని నెరవేర్చలేదన్నారు. పోతారం చెరువును ఎల్లంపెల్లి నీటితో నింపటానికి కోనాపూర్ గ్రామస్తులు కోర్టుకు వెళ్లారని కుంటి సాకులు చెప్పుతున్నారని కొడిమ్యాల గ్రామ సర్పంచ్ ప్రభాకర్‌రెడ్డి అన్నారు. కోనాపూర్ గ్రామస్తులు చెరువులో నీటిని నింపటానికి వ్యతిరేకం కాదన్నారు. అంతక ముందు అఖిల పక్షం నాయకులు వివిధ గ్రామాల రైతులు పోతారం చెరువును పరిశీలించారు. రెండు రోజుల పాటు కొనసాగనున్న మహా పాదయాత్రకు కొడిమ్యాల మల్యాల మండలాల రైతులు, నాయకులు హాజరై విజయవంతం చేయాలన్నారు. ఈ మహాపాదయాత్రలో అఖిల పక్షం నాయకులు మాజీ ఎమ్మెల్యే సుద్దాల దేవయ్య, అనుమండ్ల రఘు, మల్లిఖార్జున్‌రెడ్డి, మహిపాల్‌రెడ్డి, కొత్తూరి స్వామి, గుర్రం నర్సాగౌడ్, గజ్జెల కర్ణాచారి, బూస గంగాధర్, సామల లక్ష్మన్, రాజేశం, రేకులపెల్లి రవీందర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, దెవెందర్, గడ్డం జీవన్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, మ్యాకల మల్లేశం, మల్లారెడ్డి, పోలు శ్రీనివాస్, మహేష్, చంద్రశేఖర్, నారాయణ, దిలీప్, పాలకుర్తి శ్రీనివా స్, గంగాధర్, మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.



పాదయాత్ర చేస్తున్న అఖిల పక్షం నాయకులు రైతులు

గ్యాస్ సమాచారం

భారత్ గ్యాస్ : ఉదయం 8 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు
ఇండేన్, హెచ్‌పీ : ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు. తిరిగి 3 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు

ఏజెన్సీ పేరు	ఫోన్ నంబర్లు	ఆన్‌లైన్ బుకింగ్ నెంబర్లు
గంగా(హెచ్‌పీ)	2228274	9666023456
భార్గవి (హెచ్‌పీ)	2240751	9666023456
ప్రశాంత్(ఇండేన్)	2240764	9848824365
నిర్మల(భారత్)	2229144	9440156789
ఓం శ్రీ సాయిరాం(భారత్)	2225222	9440156789

వసుంధర(భారత్)
ఫోన్ : 2259599
బు.నె : 9440156781
ఆన్‌లైన్‌లో బుకింగ్ చేసుకునేందుకు అన్ని ఏజెన్సీలలో 24 గంటల సౌకర్యం
-కరీంనగర్, క్రైం

వినాయకుడి ఉత్సవాలకు నిధులు మంజూరు చేయాలి


కార్యక్రమంలో మాట్లాడుతున్న టీడీపీ నాయకుడు జాడి బాల్‌రెడ్డి

కొత్తపల్లి: వినాయక ఉత్సవాల ఏర్పాట్లతో పాటు ఉత్సవాలకు సంబంధించిన నిధులను కూడా మంజూరు చేయాలని టీడీపీ దర్మపురి నియోజకవర్గ ఇన్‌చార్జి జాడి బాల్‌రెడ్డి కోరారు. ఆదివారం మండలంలోని రేకుర్తి గ్రామంలో కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వినాయక చవితి సందర్భంగా ఉమ్మడి మండలాల్లో గణేశ్ ఉత్సవాలను ఏర్పాట్లు ప్రభుత్వం చేయాలన్నారు. వినాయకుడి విగ్రహాలను నిమజ్జనానికి తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. దసరా, రంజాన్ పండుగలకు నిధులు ఏర్పాటు చేసి ఘనంగా నిర్వహిస్తారని, అదే విధంగా వినాయకుడి ఉత్సవాలకు కూడా నిధులు కేటాయించి ఘనంగా నిర్వహించాలన్నారు. రేకుర్తి గ్రామంలో అంతంత మాత్రంగానే రోడ్లు ఉన్నాయని పూర్తి స్థాయిలో రోడ్లు నిర్మాణం చేపట్టాలని కోరారు. గ్రామంలో కొత్తగా నిర్మించుకుంటున్న కాలనీలు, పాత కాలనీలు చిన్న వర్షానికే బురదమయంగా అయ్యాయన్నారు. గ్రామాలలో రోడ్లు అస్తవ్యస్తంగా ఉన్నాయన్నారు. కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు కుంబాల కిష్టయ్య, మండల ప్రధాన కార్యదర్శి కత్తుల లక్ష్మన్, జిల్లా యువత ప్రచార కార్యదర్శి అస్తపురం శ్రీధర్, జిల్లా కార్యవర్గ సభ్యులు రావుల భాస్కరాచారి, మండల యువత ఎస్సీ అధ్యక్షుడు ధీకొండ కిష్టయ్య, ఎదుల్ల లింగయ్య, మీసాల కొండగట్టు, తదితరులు పాల్గొన్నారు.

మండపాల నిర్వాహకులకు అవగాహన


మాట్లాడుతున్న ఎస్సై ఎల్ శ్రీను

శంకరపట్నం: కేశవపట్నం పోలీస్‌స్టేషన్‌లో వినాయక చవితి ఉత్సవాల కమిటీ నిర్వాహకులకు ఎస్సై ఎల్ శ్రీను ఆదివారం అవగాహన కల్పించారు. నిర్వాహకులు వినాయక మండపాల వద్ద ఏర్పాటు చేసేందేకు అనుమతులు పొందాలన్నారు. నిబంధనలను అతిక్రమిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ జయశంకర్, వినాయక మండపాల నిర్వాహకులు పాల్గొన్నారు.

ఘనంగా పోచమ్మ బోనాలు

చిగురుమామిడి: మండలంలోని ఉల్లంపల్లిలో బద్దిపోచమ్మ తల్లి బోనాలను ఆదివారం ఘనం గా నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ కొత్త వీరవ్వ-కైలాసం, ఎంపీటీసీ కానవేరి కరుణ-శ్రీనివాస్, ఉప సర్పంచ్ కోల వెంకటస్వామి గ్రామస్థులు పాల్గొన్నారు.

తిమ్మాపూర్: మండలంలోని అల్గునూర్‌లో గంగమ్మ మైసమ్మ బోనాలు ఆదివారం నిర్వహించారు. గంగమ్మ మైసమ్మల విగ్రహాలను ప్రతిష్టాపించారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ హాజరయ్యారు. కార్యక్రమంలో అల్గునూర్ సర్పంచ్ చిందం కిష్టయ్య, మండల టీఆర్‌ఎస్ అధ్యక్షుడు ఎడ్ల జోగిరెడ్డి, ఉపాధ్యక్షుడు మాతంగి లక్ష్మణ్ పాల్గొన్నారు.


ఊరేగింపుగా వెళుతున్న గ్రామస్థులు

పోలీసు శాఖ ఫోన్ నంబర్లు



పోలీస్ కమిషనర్	వీబీ కమలాసన్‌రెడ్డి	9440795100
అదనపు సీపీ		9440795101
ఏసీపీ	జె రామారావు	9440795111
ట్రాఫిక్ ఏసీపీ	ఎ అశోక్‌కుమార్	9440795103
రూరల్ ఏసీపీ	వి తిరుపతి	9440795106
ఒకటవ ఠాణా సీఐ	తుల శ్రీనివాసరావు	9440795121
రెండో ఠాణా సీఐ	టి మహేశ్‌గౌడ్	9440795107
మూడవ ఠాణా సీఐ	జి విజయ్‌కుమార్	9440904818
మహిళా ఠాణా సీఐ	బి శ్రీనివాస్‌రెడ్డి	9440900986
ట్రాఫిక్ సీఐ	ఎస్ సదానందం	9440795108
ట్రాఫిక్ సీఐ-2	జి సీతారెడ్డి	9440900985
రూరల్ సీఐ	కె శశిధర్‌రెడ్డి	9440795109
సీసీఎస్ సీఐ	టి లక్ష్మిబాబు	9440795153
కంట్రోల్ రూం	టోల్ ఫ్రీ నెంబర్	100
అగ్నిమాపక కేంద్రం	కరీంనగర్	2243399
క్రైం స్టాఫర్	కరీంనగర్	1090
ఉమెన్ ప్రొటెక్షన్‌సెల్	కరీంనగర్	1091
డయల్ యువర్ సీపీ	కరీంనగర్	0878-2262303
ఏసీబీ కార్యాలయం	కరీంనగర్	2243639
ఏసీబీ ట్రోల్ ఫ్రీ	కరీంనగర్	155361
ఏసీబీ డీఎస్పీ	టి సుదర్శన్	9440446150

-(కరీంనగర్, క్రైం)

ఎన్‌ఐఓఎస్ ఆధ్వర్యంలో అక్షరాస్యత పరీక్ష

తిమ్మాపూర్: మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలు, సాక్షర భారత్ కేంద్రాలలో అక్షరాస్యత పరీక్ష నిర్వహిం చారు. మండలంలో 180 మందికి గానూ 171 మంది పరీక్షకు హాజయ్యారని సాక్షరభారత్ మండల కో ఆర్డినేటర్ సంతోష్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో రామకృష్ణకాలనీ సర్పంచ్ కిన్నెర సారయ్య, ఉపసర్పంచ్ ప్రణీత్‌రెడ్డి, జుగుండ్ల సర్పంచ్ సాయిల్ల రేణుక, పరీక్ష నిర్వహణ కో ఆర్డినేటర్లు వేల్పుల పద్మ, సతీష్, సాగర్, శేషాచారి, రమణ తదితరులు పాల్గొన్నారు.

మానకొండూర్: మండలంలోని వివిధ గ్రామాల్లో ఆదివారం నిర్వ హించిన ఎన్‌ఐఓఎస్ పరీక్షకు 193 మంది అభ్యాసకులు హాజరయ్యారు. నేషనల్ ఇన్స్టూట్ ఆఫ్ ఓపెన్ స్కూల్ ఆధ్వర్యంలో ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు సాక్షరభారత్ కో-ఆర్డినేటర్ల సమక్షంలో పరీక్ష నిర్వహించారు. బడిమానేసిన, గతంలో సీగ్రేడ్ సాధించిన 240 మందికి గాను 193 మంది అభ్యాసకులు పరీక్ష రాసినట్లు మండల కో-ఆర్డినేటర్ పిట్టల సంపత్ తెలిపారు. ఈ పరీక్షల్లో ఉత్తీర్ణులైన వారికి సర్టిఫికెట్లు పంపిణీ చేస్తామని తెలిపారు.

గన్నేరువరం: మండల వ్యాప్తంగా ఎన్‌ఐఓఎస్ పరీక్షలు సజావుగా జరిగాయని ఉమ్మడి మండల కో-ఆర్డినేటర్ ఉదయ్ కుమార్ ఆదివారం తెలిపారు. మండలంలో వయోజనులు, డ్రాప్‌అవుట్ 140 మంది పరీక్షలు రాశారని తెలిపారు. ప్రతి గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలు, గ్రామ పంచాయతీ కార్యాలయాల వద్ద పరీక్షలు నిర్వహించారు. ఇన్విజిలేటర్లుగా అంగన్‌వాడీ టీచర్లు చేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గువ్వ వీరయ్య, వీఆర్‌ఏ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.


ఎన్‌ఐఓఎస్ పరీక్ష రాస్తున్న అభ్యాసకులు

శంకరపట్నం: మండలంలోని అన్ని గ్రామాల్లో ఎన్‌ఓఎస్ పరీక్షలు నిర్వహించినట్లు ఎమ్‌సీవో శ్రీనివాస్ ఆదివారం తెలిపారు. 254 అభ్యాసకులకు గాను 224 మంది పరీక్షలకు హాజరయ్యారన్నారు.

సినిమాగైడ్



శివ	: జయ జానకి నాయక
వెంకటేశ్వర	: నేనే రాజు నేనే మంత్రి
రాజాడీలక్స్	:ప్రతిక్షణం
సాయికృష్ణ	: ఆనందోబ్రహ్మ
తీరందాజ్	: ఫిదా
శ్రీ తిరుమల	: నేనే రాజు నేనే మంత్రి
మమత	: లై

ప్రతిమ మల్టీప్లెక్స్

స్క్రీన్-1: నేనే రాజు నేనే మంత్రి (తె): 11ఉ, 7.35రా,ఫిదా (తె): 1.55మ, 4.45సా, ఆనందోబ్రహ్మ (తె): 10.30రా

స్క్రీన్-2:
జయ జానకి నాయక (తె): 11.15ఉ, 5సా, లై (తె): 2.10మ, 10.20రా, ఆనందోబ్రహ్మ (తె): 7.50రా,

అత్యవసరం

ఎమర్జెన్సీ	108
సివిల్ ఆసుపత్రి	2243580
ప్రతిమ అంబులెన్స్	2235465
అంతిమ సంస్కార్ అంబులెన్స్	2241208
బ్లడ్ బ్యాంకులు..	
సివిల్ ఆసుపత్రి	2240337
ప్రతిమ మెడికల్ కాలేజి	2216500/2216555
చల్మెడ మెడికల్ కాలేజి	2285565/2285130
సంజీవిని బ్లడ్ బ్యాంక్	2232343
లైఫ్ లైన్ బ్లడ్ బ్యాంక్	2265843
రెడ్‌క్రాస్ బ్లడ్ బ్యాంక్	08786451199
	2233077

బ్రాయిలర్ ధరలు



	వెన్‌కాబ్	సుగుణ
ఫారం ధర	105.00	108.00
విత్‌స్కిన్	146.00	146.00
స్కిన్‌లెస్	170.00	176.00
బోన్‌లెస్	350.00	360.00

కోడిగుడ్ల ధరలు

రైతు ధర	(100)340.00
రిటేల్	(100) 360.00

బులియన్



బంగారం
(24క్యారెట్లు): 30,300
(22క్యారెట్లు): 27,760
వెండి(కిలో) : 41,200

రైతు బజార్ ధరలు



పేరు	కిలో ధర. రూ.
టమాటలు	50.00
బెండకాయలు	40.00
పచ్చి మిర్చి	40.00
బీరకాయలు	40.00
కాకరకాయలు	40.00
ఉల్లి(తెల్లధి)	15.00
క్యాబేజీ	30.00
వంకాయలు	30.00
బీన్స్	50.00
దొండకాయలు	40.00
గోరుచిక్కుడు	60.00
కూరఅలసంద	30.00
చిక్కుడు కాయ	60.00
కాలిఫ్లవర్	60.00
క్యారెట్	80.00
సొరకాయ(ఒకటి)	20.00
ఆలుగడ్డ	20.00
గంగవాయిలికూర	20.00
చుక్కకూర	50.00
చామగడ్డ	40.00
పాలకూర	40.00
తోటకూర	30.00
కొత్తిమీర	160.00
కీరదోసకాయ	40.00
మటన్(పొట్టేలు)	500.00

పప్పులు

శనగపప్పు	120.00
కంది పప్పు	100.00
పెసర పప్పు	80.00
మినప పప్పు	110.00
గోధుమ పిండి	32.00
గోధుమ రవ్వ	35.00
మైసూర్‌పప్పు	75.00
శనగ పిండి	130.00
చింతపండు	100.00
ఎల్లిగడ్డలు	160.00
అల్లం	60.00
చక్కెర	42.00

బియ్యం ధరలు (క్వింటాలుకు..)

రకాలు	పాతవి	కొత్తవి
బీపీటీ	4200	3800
హెచ్‌ఎంటీ	4400	3900
ఎర్రమల్లెలు	3000	2800
స్వర్ణమసూరి	3400	2500
జై శ్రీరాం	5000	4200



సాక్షరభారత్ ఆధ్వర్యంలో పరీక్షలు



పరీక్ష రాస్తున్న వయోజనులు

చొప్పదండి: మండలంలోని 16 గ్రామాల్లో వయోజనులకు సాక్షరభారత్ ఆధ్వర్యంలో పరీక్షలు నిర్వహించారు. సాక్షరభారత్ ఆధ్వర్యంలో విద్యను అభ్యసించిన మహిళలు, పురుషులకు పరీక్షలు నిర్వహించారు. మొత్తం 189 మందికిగాను 163 మంది పరీక్షలకు హాజరైనట్లు మండల సాక్షరభారత్ కో-ఆర్డినేటర్ మంచాల మోహన్ తెలిపారు.

టాలెంట్ టెస్టుకు భారీ స్పందన

చొప్పదండి: చొప్పదండిలో ఆదివారం నిర్వహించిన టాలెంట్ టెస్టుకు భారీ స్పందన లభించింది. చిన్న ఎల్లారెడ్డి ట్రస్టు ఆధ్వర్యంలో విద్యార్థులకు ఈ టాలెంట్ టెస్టును చొప్పదండిలోని జడ్పీ బాలుర, లిటిల్ ఐలాండ్స్, కృష్ణవేణి టాలెంట్ స్కూల్, గీత విద్యాలయంలో నిర్వహించగా విద్యార్థులు భారీ ఎత్తున పరీక్షకు హాజరయ్యారు. 8 మంది విద్యార్థులను ఎంపిక చేసి ప్రతి నెలకు వెయ్యి రూపాయల చొప్పున ఉపకార వేతనాన్ని అందజేస్తామని నిర్వాహకులు తెలిపారు.

నవోదయలో క్లస్టర్ లెవల్ క్రీడలు

చొప్పదండి: నవోదయ విద్యాలయాల క్లస్టర్ లెవల్(రాష్ట్ర) క్రీడల పోటీలు సోమవారం ప్రారంభమవుతున్నట్లు ప్రిన్సిపాల్ మంగతాయారు తెలిపారు. ఖో-ఖో, కబడ్డీ, యోగా, చెస్ విభాగాల్లో పోటీలను ఇక్కడ నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. పది విద్యాలయాల నుంచి క్రీడాకారులు పాల్గొంటారని ఆమె తెలిపారు.

మట్టి గణపతులనే పూజించాలి



రుక్మాపూర్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

చొప్పదండి: మట్టి గణపతులను పూజించాలని మండలంలోని రుక్మాపూర్‌లో శ్రీ వెంకటేశ్వర సేవా సమితి ఆధ్వర్యంలో విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. పాడి పంటలు ఆరోగ్యంగా ఉండా లంటే మట్టి గణపతులను ప్రతిష్టించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సేవా సమితి సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షుడి నియామకం

గంగాధర : గంగాధర మండలం కురిక్యాల గ్రామానికి చెందిన నేరెళ్ల పర్శరాములు ఆదివారం తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షుడిగా నియామకం చేస్తూ ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు రమేశ్ పేర్కొన్నారు. టీడీపీలో గత ఆరు సంవత్సరాలు పని చేస్తున్న పర్శరాములును గుర్తించిన ఆ పార్టీ అధిష్టానం తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షుడిగా నియామకం చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. తన నియామకానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి పర్శరాములు కృతజ్ఞతలు తెలిపారు.

గణేశ్ ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలి

● కరీంనగర్ రూరర్ ఏసీపీ తిరుపతి పిలుపు

గంగాధర : గణేశ్ నవరాత్రోత్సవాలను గ్రామ గ్రామాన ప్రజలు ప్రశాంతంగా జరుపుకోవాలని కరీంనగర్ రూరల్ ఏసీపీ వి తిరుపతి పిలుపు నిచ్చారు. గంగాధర పోలీస్ స్టేషన్‌ను ఆదివారం ఏసీపీ తిరుపతి తనిఖీ చేసి ఠాణాలోని కేసుల నమోదు, పలు ఫైల్స్‌ను పరిశీలించారు.

అనంతరం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ అల్లర్లకు, గొడవలకు తావులేకుండా గణేశ్ ప్రతిమలను పెట్టుకుని నవరాత్రోత్సవాను ఘనంగా, శాంతియుతంగా జరుపుకోవాలని సూచించారు. గ్రామ గ్రామాన పెట్టుకునే వినాయక ప్రతిమలకు సంబంధించి ఆయా ప్రాంతాల యువకులు, ప్రజలు విధిగా అనుమతి తీసుకోవాలని, పోలీసులు అందించే సూచనలు, సలహాలను పాటించాలన్నారు. ఈ సమావేశంలో చొప్పదండి సీఐ రమేశ్, ఎస్సై స్వరూప్ రాజ్ పాల్గొన్నారు.



ఫైల్స్ పరిశీలిస్తున్న ఏసీపీ తిరుపతి

ఐక్యతకు గణేశ్ ఉత్సవాలు దోహదపడతాయి

చొప్పదండి: ఐక్యతకు గణేశ్ నవరాత్రి ఉత్సవాలు ఎంతో దోహదపడ తాయని ధర్మ జాగరణ్ జిల్లా సంపర్క్ ప్రముఖ్ కాచడి గోపాల్‌రెడ్డి అన్నారు. ఆదివారం చొప్పదండిలో గణేశ్ మంటపాల నిర్వాహకులతో జరిగిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. భారతదేశంలో ఐక్యతను పెంపొందించేందుకు నాడు బాలగంగాధర్ తిలక్ గణేశ్ నవరాత్రి ఉత్సవాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో హిందుఉత్సవ సమితి అధ్యక్షుడు మల్లారపు రాము, వీహెచ్‌పి మండల అధ్యక్షుడు పడకంటి కృష్ణ, నాయకులు గుర్రం ఆనంద్ రెడ్డి, నలమాచు రామకృష్ణ, చేపూరి సత్యనారాయణ, దండె మహేశ్, బత్తిని ప్రశాంత్, గాజుల రాజు, లోక రాజేశ్వర్, కొత్తపల్లి శ్రీనివాస్, గర్షకుర్తి సాయి, సిరిపురం లక్ష్మణ్, గొల్లపల్లి శ్రీరణ్, చెట్‌పల్లి రవి, తాటపల్లి అంజయ్య, ప్రణీత, సుధాకర్, సాయి గణేశ్, సాయి, అనిత, కుమార్‌లు పాల్గొన్నారు.

పాఠశాలలో తాగు నీటి సమస్య తీర్చిన సుంకె



నీటి సమస్యను అడిగి తెలుసుకుంటున్న రవిశంకర్

గంగాధర : గంగాధర మండలం న్యాలకొండన్నపల్లి గ్రామ కస్తూర్బా గాంధీ ఆశ్రమ పాఠశాలలో నెలకొన్న తాగునీటి ఎద్దడి నివారణకు ఆదివారం టీఆర్ఎస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు సుంకె రవిశంకర్ పరిష్కార మార్గాన్ని చూపారు. కస్తూర్బా గాంధీ ఆశ్రమ పాఠశాలలో ఉన్న బోర్లలో వర్షాకాలంలోనూ నీరు అడుగంటిపోయి తాగునీటికి, కాలకృత్యాలు తీర్చుకోవడానికి నీటి ఎద్దడి నెలకొంది. దీంతో కస్తూర్బాలో విద్యాభ్యాసం చేసే విద్యార్థినులు స్నానాలు చేయడానికి, కాలకృత్యాలు తీర్చుకోవడానికి, తాగునీటికి అష్టకష్టాలు పడుతున్న విషయాన్ని తెలుసుకున్న రవిశంకర్ నీటి ఎద్దడి సమస్యకు మార్గం సుగమం చేశారు. కస్తూర్బా గాంధీ ఆశ్రమ పాఠశాల సమీపంలో పుష్కలంగా నీరున్న తన స్నేహితుడు, జగిత్యాల తహసీల్దార్ మధుసూధన్‌కు చెందిన బోరు నుండి పైపులు వేసుకుని నీటి సమస్యను తీర్చుకునేలా చేసి విద్యార్థుల ఇబ్బందులు తీర్చారు. వర్షాకాలంలోనూ తాగునీటికి, నిత్యవసరాలకు నీరు లేక అల్లాడిన విద్యార్థులకు రవిశంకర్ అండగా నిలిచి సమస్యను తీర్చడం పట్ల విద్యార్థినులు కృతజ్ఞతలు తెలిపారు. రవిశంకర్ వెంట టీఆర్ఎస్ నాయకులు తూం మల్లారెడ్డి, లింగాల దుర్గయ్య తదితరులు ఉన్నారు.

కాచిరెడ్డిపల్లిలో ఎన్ఐఓఎస్ పరీక్షలు

గంగాధర : గంగాధర మండలం కాచిరెడ్డిపల్లి గ్రామంలో వయోజనులు ఆదివారం నేషనల్ ఇన్‌స్టూట్ ఆఫ్ ఓపెన్ స్కూల్ (ఎన్ఐఓఎస్) పరీక్షలను రాశారు. గంగాధర ఎంసీవో రమేశ్ ఆధ్వర్యంలో సాక్షర భారత్ కేంద్రాల్లో అక్షరభ్యాసం చేసిన మండలంలోని గ్రామాలకు చెందిన వయోజనులు 210 మంది ఈ పరీక్షలు రాశారు. ఈ పరీక్షలను ఎస్ఆర్‌సీ కో ఆర్డినేటర్ శ్రీదేవి, వయోజన విద్యా జిల్లా ఉపసంచాలకులు జయశంకర్, సర్పంచ్ వంగల పరంధాములు పరిశీలించారు.

ఆర్టీసీ సేవలను వినియోగించుకోవాలి



వికలాంగులకు కార్డులు పంపిణీ చేస్తున్న డీఎం

రామడుగు: ఆర్టీసీ సేవలను అందరు వినియోగించుకోవాలని కరీంనగర్ 2 డిపో మేనేజర్ లక్ష్మీధర్మ పిలుపునిచ్చారు. రామడుగు మండలం తిర్మలాపూర్‌లో వికలాంగుల రాయితీ, వనిత కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ తడగొండ సత్యరాజ్‌వర్మ, ఉప సర్పంచ్ బక్కసెట్టి సుజాత, నాయకులు బక్కసెట్టి శ్రీనివాస్, వైద్యసిబ్బంది స్వామి, ఆర్టీసీ సిబ్బంది రాజు, లక్ష్మన్ తదితరులు పాల్గొన్నారు.

వైశ్య ఫెడరేషన్‌కు వెయ్యికోట్లు కేటాయించాలి

చొప్పదండి: ఆర్యవైశ్య ఫెడరేషన్‌కు రాష్ట్ర ప్రభుత్వం వెయ్యి కోట్ల రూపాయలను కేటా యించాలని ఆర్యవైశ్య యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నగునూరి రాజేందర్ అన్నారు. ఆదివారం మండల ఆర్య వైశ్య సంఘం సమావేశానికి ఆయన ముఖ్య అతి థిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫెడరేషన్‌కు నిధులు మంజూరు చేయాలని కోరుతూ సీఎం కేసీఆర్‌కు పోస్టుకార్డులు పంపిస్తున్నట్లు ఆయన తెలిపారు.

ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు రేపాల మునీందర్, కొల్లూరి జితేందర్, వినాయకరాజు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి



గంగాధర చౌరస్తాలో కేక్ కట్ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

చొప్పదండి: మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ జయంతిని చొప్పదండిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు జరుపుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు కేక్ కట్ చేశారు. అనంతరం పేదలకు పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ పద్మాకర్ రెడ్డి, నాయకులు పురం రాజేశం, ఆరెల్లి చంద్రశేఖర్, ముద్దసాని రంగన్న, రాజేశం, డేవిడ్, రమేశ్‌గంగయ్య, మల్లేశం, అశోక్, కుమారస్వామి, కార్యకర్తలు పాల్గొన్నారు.

కాగా ఎస్‌సీ సెల్ మండల అధ్యక్షుడు నెరుమట్ల మోహన్ ఆధ్వర్యంలో రుక్మాపూర్‌లో రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలను నిర్వహించారు.

గంగాధరలో

గంగాధర : గంగాధర చౌరస్తాలో ఆదివారం స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు.

పార్టీ మండలశాఖ అధ్య క్షుడు రామిడి రాజిరెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కేక్ కట్ చేసి స్వీట్స్, పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పడిదపల్లి కిషన్, మాజీ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుమికి పవన్‌కుమార్, ఎస్సీ సెల్ మండలశాఖ అధ్యక్షుడు కొలెపాక స్వామి, బీసీ సెల్ మండలశాఖ అధ్యక్షుడు సంకటి శ్రీనివాస్, నాయకులు చిప్ప చక్రపాణి, పురుమల్ల మనోహర్, గుండెల్లి మల్లేశం, బట్టు లక్ష్మీనారాయణ, గడ్డి బాలు, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

రామడుగులో

రామడుగు:రామడుగు మండలం కొక్కెరకుంటలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా నాయకులు రాజీవ్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షుడు వెన్న రాజమల్లయ్య ,బ్లాక్ కాం గ్రెస్ అధ్యక్షుడు కోల రమేష్, మండల అధ్య క్షుడు పులి అంజనేయులు గౌడ్, ఎంపీటీసీ కర్ర సత్య ప్రసన్న, గ్రామశాఖ అధ్యక్షుడు రాజేశం, బొమ్మ రవేణి తిరుపతి,రసూల్, రామగోపాల్ పాల్గొన్నారు.

విజయవంతమైన 2వ వారం



ASIAN LAXMIKALA CINEPRIDE	- మూసాపేట్ 11.15,2.30,6.15,9.30
ASIAN SPR MULTIPLEX KUKATPALLY	- కూకట్‌పల్లి 10.40,1.30,7.30,10.30
ASIAN	అత్తాపూర్ 10.40,1.40,4.20,7.40,10.30
ASIAN RADHIKA	కాప్రా 10.30,1.25,7.25,10.30
ASIAN SHIVA GANGA	దిల్‌సుఖ్‌నగర్ 11.15,6.00,9.00
ASIAN CINE SQUARE UPPAL	- ఉప్పల్ 10.30,1.30,4.40,7.20,10.20
ASIAN SHAH SHAHENSHAH	ఎ/సి - చింతల్ 11.15,6.15
PRASADS	10.45,2.30,5.00,7.30,10.30
PVR INORBIT MALL	10.20,1.30,4.40,7.50,11.00
PVR RK COMPLEX	బంజారాహిల్స్ - 10.30,7.30,11.00
PVR CENTRAL MALL	ఎ/సి - 10.20,1.30,7.50,11.00
PVR FORUM MALL	10.20,11.15,1.30,4.40,7.50,10.20,11.00
INOX GVK	11.15,1.00,4.10,7.25,10.40
INOX	10.50,12.55,4.00,7.05,10.10
BIG Cinemas AMEERPET	10.10,4.00,7.10,10.20
BIG Cinemas SHAMEERPET	ఎ/సి - 10.50,4.30,7.10,10.30
Cinépolis KUKATPALLY	11.10,1.50,4.30,7.15,10.25
Cinépolis CCPL MALKAJGIRI	10.10,1.15,4.20,7.25,10.30
Cinépolis ATTAPUR	10.40,1.40,4.20,7.40,10.30
TIVOLI SECUNDERABAD	ఎ/సి - 1.20,7.00,10.15
Cine Planet	కొంపల్లి 10.30,1.30,4.30,7.30,10.20
MIRAJ CINEMAS	11.30,2.30,8.00,11.00
T	ఇసిఐఎల్ క్రాస్ రోడ్స్ 2.00,6.15,9.00
MULTIPLEX SVK LB NAGAR	11.00,4.30,7.30,10.00
ASIAN	- హన్మకొండ 10.40,1.40,4.40,7.30,10.25
GEETHA ASIAN	- నిజామాబాద్ 10.30,1.30,4.20,7.20,10.30
S2 CINEMAS	- వరంగల్ 12.45,3.55,7.05,10.15
SVC	ప్రతిమ - కరీంనగర్ 11.00,7.35

శాంతి 70 - నారాయణగూడ 11.15,2.15,6.00,9.00

అర్జున్ - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30

రాజధాని కాంప్లెక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00

ప్రశాంత్ - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00

SVC **మహాలక్ష్మి** కాంప్లెక్స్ - కొత్తపేట 11.15,2.15 PM	**సాయిరంగ** - మియాపూర్ 11.00,2.00,6.00,9.00
రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15	**సెన్సేషన్** ఇస్నోమ్నియ - ఖైరతాబాద్ 11.00,2.00,6.00,9.00
సంపూర్ణ - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15	**నర్తకి** 70 ఎ/సి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
శ్రీదేవి - రామచంద్రాపురం 11.15,2.15,6.15,9.15	**ఆరాధన** ఎ/సి - తార్నాక 11.00,2.00,6.00,9.00
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట 11.00,2.00,6.00,9.00	**BR హైటెక్** - మాదాపూర్ 11.00,2.00,6.00,9.00
నాగేంద్ర - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00	**విజేత** 70 ఎ/సి - బోరబండ 11.00,2.00,6.00,9.00
రాజ్యలక్ష్మి ఎ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00	**సూపర్** ఎ/సి - బాలాపూర్ 11.00,2.00,6.00,9.00
రంగ 70 ఎ/సి - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00	**రుక్మిణి** ఎ/సి - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00
శారద 70 ఎ/సి - కాప్రా 11.00,2.00,6.00,9.00	**సంతోష్** - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00
స్వప్న 70 ఎ/సి - కాటేదాన్ 11.15,6.00,9.00	**శ్రీప్రేమ** ఎ/సి - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00
అలంకార్ - లంగర్‌హౌజ్ 11.00,2.00,6.00,9.00	

ఈ నెల 25న బ్రహ్మాండమైన విడుదల



PRASADS మల్టీప్లెక్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్	MIRAJ మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
PVR ఇన్ ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	ASIAN సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్
PVR ఆర్.కె. కాంప్లెక్స్ - బంజారాహిల్స్	CINEPRIDE లక్ష్మీకళ ఎ/సి - మూసాపేట్
PVR సెంట్రల్ మాల్ - పంజాగుట్ట	ASIAN జిపిఆర్ ఎ/సి - కూకట్‌పల్లి
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి	ASIAN ఎంక్యూబ్ ఎ/సి - అత్తాపూర్
INOX జి.వి.కె. మాల్ - బంజారాహిల్స్	ASIAN RADHIKA రాధిక ఎ/సి - కాప్రా
INOX ఎం.పి మాల్ - కాచిగూడ	ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
BIG Cinemas AMEERPET బిగ్‌సినిమాస్ - అమీర్‌పేట్	Cinetown సినీటౌన్ ఎ/సి - మియాపూర్
BIG Cinemas SHAMEERPET లియోనియో - శామీర్‌పేట్	MULTIPLEX SVK LB NAGAR విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
Cinépolis KUKATPALLY మంజీరా మాల్ - కూకట్‌పల్లి	ASIAN SHAH SHAHENSHAH షా షహెన్‌షా ఎ/సి చింతల్
Cinépolis CCPL ఎ/సి - మల్కాజ్‌గిరి	ASIAN శ్రీదేవిమాల్ - హన్మకొండ
Cinépolis ATTAPUR మంత్రామాల్ - అత్తాపూర్	GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్
TIVOLI కాంప్లెక్స్ ఎ/సి - సికింద్రాబాద్	INIARA CINEMAS స్వప్నమాల్ ఎ/సి - బీదర్
Cine Planet మల్టీప్లెక్స్ ఎ/సి - కొంపల్లి	మరియు మీ అభిమాన థియేటర్లలో

నేడే చూడండి



తెలుగు వెర్షన్

సప్తగిరి 70 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్ 11.00,2.00,6.00,9.00

శ్రీకృష్ణ - మహబూబ్‌నగర్ | **తిరుమల** - కరీంనగర్ | **ఆదిత్య** 70 ఎంఎం - ఖమ్మం

ఇంగ్లీష్ వెర్షన్

తారకరామ 70 ఎంఎం ఎ/సి - కాచిగూడ 11.00,2.00,6.00,9.00

ప్రసాద్ మల్టీప్లెక్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్ 10.45,1.00,3.15,5.30,11.00	**సినీపోలీస్** మంజీరామాల్ - కూకట్‌పల్లి 11.30,2.10,4.55,7.40,10.20	**సినీటౌన్** ఎ/సి - మియాపూర్ 11.30AM & 6.30PM
పివిఆర్ ఫోరంమాల్ - కూకట్‌పల్లి 11.00,1.35,2.55,4.50,7.45,10.40	**సినీపోలీస్** మంత్రమాల్ - అంత్తాపూర్ 11.40,2.00,4.55,7.25,9.45	**టివోలీ** సినిమాస్ - సికింద్రాబాద్ 11.00AM & 4.30PM
పివిఆర్ సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 11.10,1.40,5.00,10.20	**సినీపోలీస్** సిసిపిఎల్ - మల్కాజ్‌గిరి 12.00,2.20,4.55,7.50,9.50	**ఏషియన్** ఎంక్యూబ్ - అత్తాపూర్ 11.00AM & 7.45PM
పివిఆర్ ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 10.30,2.25,7.40,10.30	**బిగ్‌సినిమాస్** - అమీర్‌పేట 11.30,5.00,10.50PM	**ఏషియన్** సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్ 1.50 & 10.40PM
పివిఆర్ ఆర్.కె కాంప్లెక్స్ - బంజారాహిల్స్ 1.35 & 8.00PM	**బిగ్‌సినిమాస్** లియోనియో - శామీర్‌పేట్ 12.00,5.20,10.40PM	**ఏషియన్** లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట 2.30 & 9.20PM
ఐనాక్స్ జివికె మాల్ - బంజారాహిల్స్ 10.35,2.10,5.30,7.45,11.00	**మీరజ్** శాలినీశివాని - దిల్‌సుఖ్‌నగర్ 5.10,7.50,10.30PM	**ఏషియన్** శ్రీదేవి మాల్ - హన్మకొండ
ఐనాక్స్ ఎంపి మాల్ - కాచిగూడ 10.20,3.05,8.00,10.20	**సినీప్లానెట్** ఎ/సి - కొంపల్లి 11.00AM & 10.25PM	**ఏషియన్** గీతా ఉషాప్రసాద్ - నిజామాబాద్
		ఎస్2 సినిమాస్ మల్టీప్లెక్స్ - వరంగల్

హిందీ వెర్షన్:

సంతోష్ 70 ఎంఎం - అబిడ్స్ 11.30,2.30,6.15,9.15 | **శ్రీరామా** ఎ/సి - బహదూర్‌పుర 11.30,2.30,6.00,9.00

ఇంద్ర స్వప్న మాల్ - బీదర్ | ముక్తా ఎ2 సినిమాస్ - గుల్బర్గా | శెట్టి మల్టీప్లెక్స్ - గుల్బర్గా | మీరా సినిమా - గుల్బర్గా

A WARNER BROS. PICTURES RELEASE

ఈనెల 24న
బ్రహ్మాండమైన విడుదల



సంధ్య
70 ఎంఎం ఎ/సి
ఆర్.టి.సి క్రాస్ రోడ్స్

PRASADS మల్టీప్లెక్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్
PVR ఇన్ ఆర్బిట్‌మాల్ - మాదాపూర్
PVR ఆర్.కె. కాంప్లెక్స్ - బంజారాహిల్స్
PVR సెంట్రల్ మాల్ - పంజాగుట్ట
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి
INOX జి.వి.కె. మాల్ - బంజారాహిల్స్
INOX ఎం.పి మాల్ - కాచిగూడ
Big Cinemas AMEERPET బిగ్‌సినిమాస్ - అమీర్‌పేట్
Big Cinemas SHAMEERPET లియోనియో - శామీర్‌పేట్
Cinépolis మంజీరా మాల్ - కూకట్‌పల్లి
Cinépolis CCPL ఎ/సి - మల్కాజ్‌గిరి
Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్
TIVOLI కాంప్లెక్స్ ఎ/సి - సికింద్రాబాద్
Cine Planet మల్టీప్లెక్స్ ఎ/సి - కొంపల్లి
MIRAJ మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
T ఎ/సి - ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్
ASIAN సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్
లక్ష్మీకళ ఎ/సి - మూసాపేట్
ASIAN జిపిఆర్ ఎ/సి - కూకట్‌పల్లి
ASIAN ఎంక్యూబ్ ఎ/సి - అత్తాపూర్
ASIAN RADHIKA రాధిక ఎ/సి - కాప్రా
ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
Cinetown సినీటౌన్ ఎ/సి - మియాపూర్
MULTIPLEX RVK విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
ASIAN షా షహెన్‌షా ఎ/సి చింతల్
ASIAN శ్రీదేవిమాల్ - హన్మకొండ
GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్
SVC ప్రతిమ ఎ/సి - కరీంనగర్
S2 ఎస్2 సినిమాస్ - వరంగల్

మరియు మీ అభిమాన థియేటర్లలో

విజయవంతమైన 2వ వారం



సంధ్య
35 ఎంఎం -ఆర్.టి.సి క్రాస్ రోడ్స్
11.00,2.00,6.00,9.00
Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

మల్లిఖార్జున 70 - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30

SVC మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 6.00,9.00
SVC సంగీత - ఆర్.సి.పురం 11.30,2.30,6.30,9.30
SVC ఈశ్వర్ - అత్తాపూర్ 11.00,2.00,6.00,9.00
కోణార్క్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00

PRASADS 11.00,2.00,7.45,10.45
PVR మాదాపూర్ - 1.40,10.40
PVR బంజారాహిల్స్ - 10.50,4.10
PVR పంజాగుట్ట ఎ/సి - 1.45,10.30
PVR FROUM MALL 11.05,4.20,7.30,10.45
INOX GVK ఎ/సి - 1.35,4.25,10.15
INOX కాచిగూడ ఎ/సి - 4.30,10.30
Big Cinemas AMEERPET అమీర్‌పేట్ - 4.20,10.20
Big Cinemas SHAMEERPET శామీర్‌పేట్ - 10.20PM
Cinépolis KUKATPALLY ఎ/సి - కూకట్‌పల్లి 2.15,7.40
Cinépolis CCPL - MALKAJGIRI ఎ/సి - మల్కాజ్‌గిరి 1.35,7.40
Cinépolis ATTAPUR అత్తాపూర్ 10.20,4.20,7.15
ASIAN GPR MULTIPLEX ఎ/సి - 10.50,4.30,10.20
ASIAN 10.50,4.30,7.30
ASIAN RADHIKA కాప్రా - 10.50,4.25,10.20
ASIAN CINE SQUARE UPPAL 10.40,1.40,7.40,10.30
Cine Planet 10.35,4.25,7.10
MIRAJ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 10.30,7.40
T ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 11.00,6.00
MULTIPLEX RVK 11.00,2.00,10.20
ASIAN హన్మకొండ - 10.40,4.30,10.25
GEETHA ASIAN నిజామాబాద్ - 1.40,4.30,7.40
SVC ఎ/సి - కరీంనగర్ 4.30,10.25
S2 - వరంగల్ 12.10,3.15,6.25,9.40

శ్రీరాములు - మూసాపేట
11.30,2.30,6.30,9.30
సినీటౌన్ - మియాపూర్
11.15,6.15 PM
శివ - దిల్‌సుఖ్‌నగర్
11.15,6.15 PM
షా - హెచ్ఎంటి చింతల్
2.15,9.15 PM
రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి
11.15,2.15,6.15,9.15
మంజు - సికింద్రాబాద్
11.00,2.00,6.00,9.00
SVR శివశక్తి - కాప్రా
11.00,2.00,6.00,9.00
భుజంగ ఎ/సి - జీడిమెట్ల
11.00,2.00,6.00,9.00
ఇంద్ర ఎ/సి - కర్మన్‌ఘాట్
12.00,3.00,7.00,10.00
శ్రీకృష్ణ ఎ/సి - ఉప్పల్
11.00,2.00,6.00,9.00
విష్ణు ఎ/సి - వనస్థలిపురం
11.15,2.15,6.15,9.15

గెలాక్సీ ఎ/సి - టోలిచౌకి
11.00,2.00,6.00,9.00
SVసినీస్క్వేర్ - పటాన్‌చెరు
11.00,2.00,6.00,9.00
స్వప్న 70 - కాటేదాన్
11.15,6.00,9.00
వెంకటేశ్వర - మేడ్చల్
11.00,2.00,6.00,9.00
సత్యం ఎ/సి - అమీర్‌పేట్
11.45,2.45,6.45,9.45
శివరంజిని డీలక్స్ - ఇస్నాపూర్
11.00,2.00,6.00,9.00
కళ్యాణి - బోయిన్‌పల్లి
11.00,2.00,6.00,9.00
వైజయంతి - నాచారం
11.00,2.00,6.00,9.00
లక్ష్మి ఎ/సి - శంషాబాద్
11.30,2.15,6.30,9.15
వెంకటసాయి - కీసర
11.00,2.00,6.00,9.00

www.andhrajyothy.com

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY

16 కరీంనగర్

సోమవారం ○ 21- 8 -2017

నేడు పొలాల అమావాస్య


ఎద్దులకు పూజ చేస్తున్న రైతు

కరీంనగర్: శ్రావణమాసం చివరి భాద్రపదమాసం తొలి రోజున వచ్చే అమావాస్య ను పొలాల అమావాస్యగా జరుపుకుంటారు. సోమవా రం పొలాల పండుగ జరుపు కునేందుకు రైతులు సన్నద్ధమవుతున్నారు. అందుకే నేల తల్లిని భూ మాతగా, వర్షాన్ని వరుణదేవుడిగా కొలుస్తాడు. పంచభూతాలతోపాటు పంటల సాగులో నిరం తరం తోడుగా నిలిచిన కాడెద్దులను నందీశ్వరులుగా భావించి పూజలు చేయడం రైతన్నల ప్రత్యేకత. ఆరుగాలం శ్రమించే రైతన్నకు బాసటగా నిలిచే ఎద్దుల జతలకు ప్రత్యేక పూజలు చేస్తారు. పూజలో పుల్లగంద(కంద)ను వినియోగిస్తారు. పు ల్లగంద మా దిరిగా తమ వ్యవసాయం, సం తతి వృద్ధి చెందాలని ప్రత్యేక పూజల్లో వేడు కుం టా రు. అమావాస్యకు ముందురోజున ఎడ్ల జతలను పసుపు, కుంకుమలతో అలం కరించి మంగళహా రతులతో పూజలు చేయడం, మరుసటి రోజున మట్టితో ఎద్దులను తయా రుచేసి పూజలు చేస్తారు. అలంకరించిన ఎద్దులను గ్రామాల్లోని హనుమాన్ దేవాల యం వద్ద తీసుకెళ్ళి ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చే యించడం, వెంట తెచ్చిన పిండి వంటలు, నైవేద్యాన్ని ఎద్దులకు పెడుతారు. ఎద్దులను అలంకరించి ప్రత్యేక పూజలు చేస్తారు. పండుగ రోజున ఎద్దులకు పూజలు చేస్తే పాడి పంటలు సమృద్ధిగా ఉం టాయని రైతుల నమ్మకం.

వ్రత విధానం

పొలాల అమావాస్య వ్రతం ప్రత్యేకంగా సం తాన సంరక్షణ కోసం చేస్తారు. పూజ చేసే చోట గోమయంతో అలికి వరి పిండితో ముగ్గువేసి కందమొక్కను, పసుపు కొమ్ము కట్టిన నాలుగు తోరణాలను తయారు చేస్తారు. ముందుగా వినాయకుని పూజించి ఆ తర్వాత ఆ కంద మొక్కలోకి మంగళ గౌరీదేవిని గాని, సంతాన లక్ష్మిని గాని ఆవాహనం చేస్తారు. తొమ్మిది బూరెలు, గారెలు తొమ్మిది రకాల కూరగాయలతో చేసిన పులుసు నైవైద్యంగా సమర్పిస్తారు. ముత్తయిదువును పూజించి, కొత్త చీర పెట్టి దీవెనలు అందు కొంటారు. తోరణాన్ని కంద మొక్కకు కట్టి మరొకటి తన మెడలో కట్టుకొని మిగిలిన తోరణాన్ని ఆఖరి సంతానం మొలలో కడుతారు. వ్యవసాయదారులు ఎద్దులకు పూజలు చేస్తే, వ్యవసాయం లేని వారు ఎద్దుల బొమ్మలకు పూజ చేస్తారు.

విద్యార్థులు సామాజిక శాస్త్రవేత్తలుగా ఎదగాలి

- 'పది'లో జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలి
- సివిల్ సర్వీసెస్ వైపు అడుగులు వేయాలి
- మంత్రి ఈటల రాజేందర్


జ్యోతిప్రజ్వలన చేస్తున్న మంత్రి ఈటల రాజేందర్

కరీంనగర్ టౌన్: దేశం శరవేగంగా అభి వృద్ధి సాధించాలంటే విద్యార్థులు భవిష్యత్తులో మంచి సామాజిక శాస్త్రవేత్తలుగా ఎదగాలని రాష్ట్ర ఆర్థిక పౌర రఫరాల శాఖ మంత్రి ఈట ల రాజేందర్ పిలుపునిచ్చారు. ఆదివారం కలె క్టరేట్ ఆడిటోరియంలో జిల్లాలో 2016-17 వి ద్యా సంవత్సరంలో 10వ తరగతిలో 10జీపీఎ, 9.8 జీపీఏ మార్కులు సాధించిన విద్యార్థుల ను, వందశాతం ఉత్తీర్ణత సాధించిన పాఠశాల ల ప్రధానోపాధ్యాయులను మంత్రి ఈటల రా జేందర్, జిల్లా కలెక్టర్ సర్పరాజ్ అహ్మద్ , ఎం పీ వినోద్‌కుమార్, జిల్లా పరిషత్ ఛైర్ పర్సన్ తుల ఉమ, ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్‌రావు, ఎమ్మెల్యే గంగుల కమలాకర్, మేయర్ సర్దార్ రవీందర్‌సింగ్‌ల చేతుల మీదుగా సన్మానించా రు.ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత సంవత్సరం పదో తరగతి ఫలితాల్లో జిల్లా రా ష్ట్రంలో రెండోస్థానంలో నిలువడం జిల్లాకే గర్వ కారణమని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం విద్య, వై ద్య రంగాలకు అధిక ప్రాధాన్యత నిస్తుందని మంత్రి చెప్పారు. జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను మౌళిక వసతుల కల్పన, మరమ్మ త్తులు, పరికరాల కొనుగోలుకు ఒకేరోజు 10 కోట్ల రూపాయలు మంజూరు చేశామని తెలి పారు.ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని అన్ని ప్ర భుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాల కోసం ఒక్కొక్క నియోజకవర్గానికి 4 నుంచి 5 కోట్ల రూపాయలను మంజూరు చేశామని అ న్నారు. రాష్ట్ర ప్రభుత్వం మూడు సంవత్సరాల లో 560 గురుకుల పాఠశాలలను ఏర్పాటు చే సిందని తెలిపారు. రేపటి మెరుగైన సమాజా భివృద్ధికి గత 10వ తరగతి పరీక్షలే నిదర్శన మన్నారు.ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యా ర్థుల్లో అధికంగా పేద కుటుంబాలకు చెందిన వారేనని, వారందరికీ తల్లిదండ్రుల కష్టసుఖా లు తెలిసి ఉంటాయని అందుకే ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకొని ఇప్పటి నుంచే ప్రతి ఒక్కరు సి విల్ సర్వీసెస్ వైపు అడుగులు వేయాలని వి ద్యార్థులకు మంత్రి ఈటల ఉద్బోధించారు. జిల్లా అధికారులు, ఉపాధ్యాయులు సమన్వ యంతో కృషిచేసి జిల్లాను వచ్చే పది ఫలితా ల్లో నెంబర్‌వన్ స్థానంలో నిలపాలని కోరారు. అనంతరం విద్యార్థులనుఉపాధ్యాయులను ఘ నంగా సన్మానించారు. రాష్ట్ర సాంస్కృ తిక సార ధి ఛైర్మన్ రసమయి బాల కిషన్ మాట్లాడుతూ నేటి విద్యార్థులు సమాజంలో సంస్కరణలు తెచ్చే భా విభారత పౌరులు కావాలన్నారు. ఎం పీ బీ వినోద్‌కుమార్ మాట్లాడుతూ కాలానుగుణంగావిద్యావ్యవస్థలో మా ర్పులు తీసుకు వచ్చేందుకు కృషిచే స్తామన్నారు.ఎల్కతుర్తి మండలం లో ఎస్సీ ఆర్టీ విద్యా సంస్థను నెలకొల్పు టకు కృషి చేస్తున్నామని ఎంపీ ప్రక టించారు. జిల్లా కలెక్టర్ సర్ఫరాజ్ అ హ్మద్ మాట్లాడు తూ ప్రతిపాఠశాల కు దత్తత అధికారిని నియమించి వారి పర్యవేక్షణలో ప్రత్యేక తరగతు లు స్లిప్ టెస్టులు పిల్లలతో మాట్లా డించటం రోజు రాయించే అల వాటు చేయించటంవల్ల 10వ తరగతి పరీక్షలో జిల్లా 2వ స్థానంలో నిలిచిందని తెలిపా రు. గత పరీక్షలో జిల్లా లో 10 జీపీఏ 16మంది 9.8 జీపీఏ 35 మంది సాధించారని కలెక్టర్ తె లిపారు. వారందరిని ఈ రోజు మంత్రిచే సన్మానిస్తున్నామని తె లిపారు. జిల్లాలో గంగాధర మోడల్ స్కూల్, తిమ్మాపూర్ మండలం కొత్తపల్లి ప్రాథమిక పాఠశాల జాతీయ స్వచ్ఛ భా రత్ పురస్కారానికి ఎంపికైందని తెలిపారు. గత పరీక్షల్లో 10 జీపీఏ సాధించిన విద్యార్థు లకు బాసర ట్రిపుల్ ఐటీలో సీట్లు సాధించా రని తెలిపారు. ఈకార్యక్రమంలో జడ్పీ ఛైర్‌ప ర్సన్ తులఉమ, ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ రా వు, ఎమ్మెల్యే గంగుల కమలాకర్, నగర మే యర్ సర్దార్‌రవీందర్‌సింగ్, గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ ఏనుగు రవీందర్‌రెడ్డి, ఎంపీపీ వాసాల రమేశ్, జిల్లా విద్యాధికారిరాజీవ్, పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి ఈటల


విద్యార్థులకు ప్రశంసాపత్రాలను అందజేస్తున్న మంత్రి ఈటల


గంగాధర మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ గోల్డీబల్‌బీర్‌కౌర్‌కు జ్ఞాపికను అందజేస్తున్న మంత్రి ఈటల

వేములవాడలో భక్తుల రద్దీ


భక్తులతో రద్దీగా ఉన్న ఆలయ ప్రాంగణం

వేములవాడ: శ్రీరాజరాజేశ్వర స్వామి క్షేత్రం ఆది వా రం భక్తులతో సందడిగా మారింది. శ్రావణమాసం మాస శివరాత్రి కలిసి రావడంతో వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు ఆదివారం వేములవాడకు తరలివచ్చా రు. ఈ సందర్భంగా వారు ఆలయ కళ్యాణకట్టలో తలనీ లాలు సమర్పించి ధర్మగుండంలో పవిత్ర స్నానాలు ఆచ రించిరాజన్నను దర్శించుకు న్నా రు. భక్తుల రద్దీ అధికంగా ఉం డడంతో లఘు దర్శనం అమలు చేశారు. కాగా, అభిషేక పూజను నాగిరెడ్డి మండపంలోని శ్రీసో మేశ్వరాయంలో నిర్వహించారు. ఆలయ ఈవో దూస రాజేశ్వర్ నేతృత్వంలో ఏఈవోలు దేవేంద ర్, ఉమారాణి, హరికిషన్, సూ పరింటెండెంట్లు కె.నటరాజ్, వరి నర్సయ్య, హరిహరనాథ్, పరిశీ లకులు నర్సింహమూర్తి, విద్యా సాగర్, పీఆర్‌వో చంద్రశేఖర్ ఏర్పాట్లు పర్యవేక్షించారు.

నేడు లఘు దర్శనం

శ్రీరాజరాజేశ్వర క్షేత్రంలో సోమవారం లఘు దర్శనం అమలు చేయనున్నారు. శ్రావణమాసం చివరి సోమవా రం సందర్భంగా భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని లఘు దర్శనం అమలు చేయాలని నిర్ణయించినట్లు ఆలయ ఈ వో దూస రాజేశ్వర్ వెల్లడించారు.